ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 159 పేజీలు : 10+4 వెల : 8.00

కేదార్‌నాథ్‌లో ఇక మొబైల్స్ బంద్ 5లో

అలసిపోను.. వెనుకడుగు వేయను: శరద్‌పవార్

# కెసిఆర్ అవినీతిపై 'నిఘా' గురి



శనివారం హన్మకొండలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ. సభకు హాజరైన ప్రజలు

## నియంత పాలనలో మగ్గుతున్న తెలంగాణ

- బిఆర్ఎస్, కాంగ్రెస్ జూటా పార్టీలు
- ప్రజల ఆకాంక్షలపై నీళ్లు చల్లారు
- దళితులకు మూడెకరాల భూమి ఏదీ?
- రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, డబుల్‌బెడ్ ఇళ్లు.. అన్నీ హుళక్కి
- అమృత్‌సర్‌లా ఓరుగల్లును స్మార్ట్ సిటీ చేశాం.. రాష్ట్ర అభివృద్ధి కోసం బిజెపికి పట్టం కట్టండి
- వరంగల్లు విజయోత్సవ సంకల్ప సభలో ప్రధాని మోడీ
- తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేస్తాం: కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త- హన్మకొండ:** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయని ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. చేసిన స్కాంల నుండి బయటపడేందుకే కేసీఆర్ కొత్త నాటకాలను తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పర్యటనలో భాగంగా శనివారం ≫2



శనివారం హన్మకొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి గడ్కరీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

## రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శ్రీకారం

- కాజీపేటలో రూ. 500 కోట్ల రైల్వే వ్యాగన్ తయారీ కేంద్రానికి భూమిపూజ
- రాష్ట్రంలో 5 వేల కి.మీకి పెరిగిన జాతీయ రహదారులు
- దేశంలో రూ.16 వేల కోట్లు దాటిన రక్షణరంగ ఉత్పత్తులు: ప్రధాని

**ప్రభాతవార్త- హన్మకొండ:** అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలతో పాటు భారతదేశం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని తెలంగాణ సమగ్రాభివృద్ధికి కేంద్రం అన్నిరకాలుగా సహకరిస్తుందని భారత ప్రధాని నరేంద్రమోడి అన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో భాగంగా శనివారం పీఎం మోడి ఓరుగల్లు పర్యటన సందర్భంగా సుమారు రూ.6100కోట్ల విలువ గల మౌలిక వసతుల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సుమారు రూ.5500 కోట్ల విలువ చేసే 176 కిలో మీటర్ల జాతీయ రహదారితో పాటు కాజీపేటలో రూ.500 కోట్ల విలువ చేసే రైల్వే వ్యాగన్ తయారీ యూనిట్‌కు భూమి పూజ ≫7

## బెంగాల్ ఎన్నికల్లో హింస

### 12 మంది మృతి, పలువురికి గాయాలు



శనివారం పశ్చిమబెంగాల్ పంచాయతి ఎన్నికల్లో పిర్గచ్ఛ ప్రాంతంలో ఆందోళన కారుల హింసాకాండ దృశ్యం

బెంగాల్ పంచాయతి ఎన్నికల సందర్భంగా అల్లర్లు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకూ జరిగిన హింసలో 12 మంది చనిపోయినట్లు తేలింది. భారీగా బలగాలను మొహరించారు. కేంద్ర పారామిలిటరీ, స్థానిక పోలీసులతోపాటు మరింత అదనపు బలగాలు మొహరించినా అల్లర్లు, హింస ఎక్కడా తగ్గలేదు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ముగ్గురు మృతిచెందారు. ఇతర పార్టీలకు చెందిన వారు, స్వతంత్ర అభ్యర్థికూడా ఒకరు మృతిచెందారు.

5లో



# బిజెపిని తన్ని.. తరుముతాం

## అవాకులు, చవాకులే ప్రధాని విధానమా?

- ఆయనలా అబద్ధాలు చెప్పాలంటే చాలా ధైర్యం కావాలి
- బిల్లులు అడ్డుకుంటున్న గవర్నర్‌కు ఓ మాట చెప్పలేరా?
- వరంగల్లు ప్రధాని ప్రసంగంపై నిప్పులు చెరిగిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై8:** ప్రధాని నరేంద్రమోడీ పర్యటన మొత్తం ఆత్మవంచన,పరనింద అన్న తీరుగా కొనసాగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ప్రధానమంత్రి ప్రస్తావించిన అభివృద్ధి కార్యక్రమాల నుంచి మొదలుకొని తన ప్రసంగం మొత్తం అసత్యాలతో కొనసాగిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన ప్రతిసారి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కేవలం ఇక్కడి ప్రభుత్వంపైన అవాకులు చవాకులు పేలడం,అసత్యాలు మాట్లాడటం అలవాటుగా మారిందన్నారు. ప్రధాన మంత్రి మోడీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేయగలరో చెప్పకుండా, ఉపన్యాసం ఇచ్చి ఉత్త చేతులతో వెళ్లిపోవడం పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణ ప్రజలకు,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా బిజెపి చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని అయినా చెబితే బాగుండేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో అడుగడుగునా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని బిజెపి అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని గుర్తుంచుకొని,రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఆ పార్టీని తెలంగాణ నుంచి ప్రజలు తన్ని తరమేస్తారని కెటిఆర్ స్పష్టం చేశారు. 45 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష, డిమాండ్ అయిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ స్థానంలో రైల్వే రిపేర్ షాప్ పేరుతో ప్రధాన మంత్రి తెలంగాణ ప్రాంతానికి ఏదో గొప్ప మేలు చేసినట్లు చెప్పడం తెలంగాణ ప్రజలను అవమానించడమే అని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ ప్రజలు అడుగుతున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని పట్టించుకోకుండా తన సొంత రాష్ట్రానికి 20వేల కోట్ల రూపాయల లోకోమోటీవ్ ఫ్యాక్టరీని మోసపూరితంగా తరలించుకుపోయిన ప్రధానమంత్రి మోడీ సబ్ కా సాత్,సబ్‌కా వికాస్ అనే నినాదం. గుజరాత్‌కా సాత్, గుజరాత్ కా వికాస్‌గా మారిపోయిందని మండిపడ్డారు. తెలంగాణరాష్ట్రం గతతొమ్మిదిసంవత్సరాలలో అడిగిన బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పునఃప్రారంభం, తెలంగాణలోని జాతీయ రహదారి ప్రాజెక్టుల నుంచి మొదలుకొని,నూతన రైల్వే లైన్ల ఏర్పాటు,రైల్వే లైన్ల బలోపేతం వంటి అన్ని రకాల ≫2



## హైకోర్టు జడ్జిగా జస్టిస్ శ్యామ్ కోశీ

### ఛత్తీస్‌గఢ్ నుంచి బదలీ చేస్తూ కొలీజియం సిఫార్సు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై8:** చత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్యామ్ కోశీని తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేస్తూ సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తనను చత్తీస్‌గఢ్ హైకోర్టు నుంచి బదిలీ చేయాలని జస్టిస్ పి.శ్యామ్ కోశీ చేసిన విజ్ఞప్తి మేరకు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం ఆయనను మధ్యప్రదేశ్ హైకోర్టు బదిలీ చేయాలని జూలై 5న తొలుత సిఫార్సు చేసింది. అయితే తనను మధ్యప్రదేశ్ హైకోర్టు మినహా మరేదైనా హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన కొలీజియాన్ని అభ్యర్థించారు. ఈవిజ్ఞప్తిని పునఃపరిశీలించిన కొలీజియం తాజాగా ≫2

## ఘోర ప్రమాదం

### ఆటోను ఢీకొని నలుగురు మృతి

### చర్చిలో ప్రార్థనలు ముగించి వస్తుండగా ఘటన



రోడ్డు ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన ఆటో

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** గుర్తుతెలియని వాహనం శనివారం రోజు తెల్లవారుజామున ఆటోను ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గుడిహత్నూర్ మండలంలోని మేకల గండి వద్ద 44వ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి అర్ధరాత్రి అతివేగమే ముఖ్య కారణమని పోలీసులు తెలిపారు. ఇచ్చోడలోని ఓ చర్చిలో ప్రార్థనలు ముగించుకుని తిరిగి ఆటోలో ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు రవీంద్రనగర్ కాలనీకి ≫2



హర్యానాలోని సోనిపట్‌లో శనివారం పొలంలో వరినాట్లు వేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

## ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. వరినాట్లు వేసిన రాహుల్ 2లో

## బిజెపి జాతీయ కార్యవర్గంలోకి బండి సంజయ్, సోము

### మరో 8 మందికి కూడా చోటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై8:** బిజెపి అధిష్ఠానం నూతనంగా బిజెపి జాతీయ కార్యవర్గంలో 10 మంది నేతలకు చోటు కల్పించింది. ఎంపీ, తెలంగాణ బిజెపి మాజీ రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజులను జాతీయ కార్యవర్గంలోకి తీసుకుంది.వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ అధ్యక్షుడు సురేశ్ కశ్యప్, బిహార్ మాజీ అధ్యక్షుడు సంజయ్ జైశ్వాల్, చత్తీస్‌గఢ్ సీనియర్ నేత విష్ణుదేవ్ సాయి, పంజాబ్ మాజీ అధ్యక్షుడు అశ్విని శర్మ, జార్కండ్ మాజీ అధ్యక్షుడు దీపక్





ప్రకాశ్, రాజస్తాన్ సీనియర్ నాయకుడు కిరోడీ లాల్ మీనా, రాజస్థాన్ మాజీ అధ్యక్షుడు సతీష్ పూనియాలకు కూడా బిజెపి జాతీయ కార్యవర్గంలో చోటు లభించింది.

## కృష్ణా ట్రిబ్యునల్ గడువు పొడిగింపు: కేంద్రం 7లో

## ఏసి క్లాస్‌లలో 25% డిస్కౌంట్

### రైల్వే బోర్డు నిర్ణయం

7లో



## ఇంకా తడిపొడి వానలే..

**హైదరాబాద్, జూలై 8, ప్రభాతవార్త:** తెలంగాణలో కురుస్తున్న అడపాదడపా వర్షాలకు పంటలకు, రైతులకు ఊపిరిపోసినట్లయింది. వానలు పడుతుండటంతో సాగుపై అన్నదాతల్లో ఒకింత సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి. వర్షాలు పడుతున్నా ఇప్పటికి ఇంకా రాష్ట్రం మొత్తం మీద సగటున 28 శాతం లోటులో వర్షపాతం నెలకొంది. గత నెలాఖరు వరకూ 50 శాతానికి పైగా లోటు ఉండగా, గత కొన్ని రోజులుగా వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వర్షపాతం మెరుగుపడింది. దీంతో 10 జిల్లాల్లో సాధారణ వర్షపాతం రికార్డయింది. మిగిలిన జిల్లాల్లో గత నెల మొదటి నుండి ఇప్పటి వరకూ లోటు వర్షపాతం నమోదైనా తాజా వర్షాలతో మిగిలిన జిల్లాల్లో కూడా సాగు పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా వానాకాలం సాగు పనులు ఊపందుకున్నాయి. నాలుగు రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తుండటంతో మళ్లీ సాగు పనులు జోరందుకున్నాయి. దీనికితోడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద గోదావరి నుండి నీటిని ఎత్తిపోసే పనులు జరుగుతున్న వానాకాలం ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో ప్రస్తుతం సాగు పనులు మరింత వేగవంతం అయ్యాయి. నేల ≫2

పరిస్థితి మెరుగుపడినా తీరని 'లోటు'
సాగుపై అన్నదాతల ఆశలు
ఇప్పటి దాకా 36 లక్షల ఎకరాల్లో సాగు

# కెసిఆర్‌పై 'నిఘా' గురి



వరంగల్లులోని భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని



గోశాలలో ఆవులకు గడ్డివేస్తున్న మోడీ

>> హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ వేదికగా రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో కేసీఆర్ టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మోడీని తిట్టడం.. కుటుంబ పార్టీని పోషించడం.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడం.. రాష్ట్రాన్ని అవినీతిలో కూరుకుపోయేలా చేయడమే నాలుగు ప్రధాన పనులని విమర్శించారు. దేశంలో అందరికంటే అతిపెద్ద అవినీతి సర్కార్ కేసీఆర్‌దేనని దుయ్యబట్టారు. తెలంగాణలో ఆరంభమైన బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి ఢిల్లీ వరకు చేరిందన్న ఆయన అందుకే కేంద్ర నిఘా సంస్థలు తెలంగాణపై గురిపెట్టాయని అన్నారు.

చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన వీరవనితలు సమ్మక్క, సారక్కలు ఏలిన, కాకతీయ వంశీయులైన రాణిరుద్రమదేవి పరిపాలించిన ప్రాంతాన్ని సందర్శించడం గొప్పవరంగా ఆ అవకాశాన్ని కల్పించిన ఓరుగల్లు ప్రజానీకానికి మొదటగా అభినందనలు తెలుపుతున్నానని ప్రధాని మోడీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ విస్మరించిందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని నీళ్లు, నిధులు, నియామకాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించకుండా మోసం చేసిందన్నారు. కేసీఆర్ తన కుటుంబానికి మాత్రం ఉపాధి కల్పించుకున్నారని ఎద్దేవా చేశారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఉన్న గిరిజనులకు, దళితులను, బడుగు బలహీన వర్గాలను దగా చేశారన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన మాట విస్మరించారని తెలిపారు. గిరిజనుల మైనార్టీల రిజర్వేషన్లతో పాటు తెలంగాణలో ఉన్న రైతులకు లక్ష రూపాయల రుణమాఫీని చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోక పోగా బ్యాంకులో అప్పులు పెరిగాయన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టిస్తానన్న మాటలు నీటి మూటలయ్యాయని తెలిపారు. నిరుద్యోగులకు భృతి నెలకు మూడు వేల రూపాయలు ఇస్తానని నిరుద్యోగులను సైతం మోసం చేశారని కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణలోని రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తానని మోసం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు జుటా పార్టీలని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ సుదీర్ఘ పరిపాలనలో దేశం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉండేదని గత పది సంవత్సరాలుగా కేంద్రంలో తమ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అవినీతి లేని పరిపాలనను అందిస్తున్నామని తెలంగాణలో సైతం అవినీతి లేని పాలన కావాలంటే రాబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ప్రాజెక్టుల నిర్మాణాలు కమీషన్లు, పర్సంటేజీల పేర వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటుందని ధ్వజమెత్తారు. గత కాంగ్రెస్ పరిపాలనలో అవినీతి అక్రమాలు జరిగాయని నేడు బిజెపిపై రెండు పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను పక్కదోవ పట్టించడానికి బిజెపిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరిస్తూ నిధులు మంజూరి చేస్తుంటే అట్టి నిధులు తామే ఇస్తున్నట్లు కేసిఆర్ ప్రభుత్వం మభ్య పెడుతున్నదన్నారు. గ్రామ పంచాయతీల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను మంజూరి చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలో పట్టణాల అభివృద్ధికి స్మార్ట్ సిటి అమృత్‌సర్‌లాంటి పథకాలను ప్రవేశపెట్టి సమగ్ర పట్టణాలాభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయిస్తుందని ప్రధాని మోడీ గుర్తు చేశారు. అందులో భాగంగానే ఓరుగల్లు పట్టణణానికి సైతం అమృత్‌సర్ స్మార్ట్ సిటిగా గుర్తించి చారిత్రాత్మకమైన పర్యాటక కేంద్రాలు అయిన రామప్పలాంటి ప్రాంతాలకు అధిక నిధులు కేటాయిస్తున్నామన్నారు. అందులో భాగంగానే హన్మకొండ నగరంలో ఉన్న వెయ్యి స్థంబాల ఆలయానికి నిధులు కేటాయించామని, చారిత్రాత్మకమైన రామప్ప యునెస్కో గుర్తించడం అందులోనే భాగమేనని తెలిపారు.

కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో అనుసంధానం చేస్తూ అనేక జాతీయ రహదారులను వేల కోట్ల రూపాయలతో నిర్మించామన్నారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు సౌకర్యవంతమైన నాలుగు లైన్ల రోడ్డలను నిర్మించడంతో ఇతర రాష్ట్రాలకు రవాణా ఎగుమతులు, దిగుమతులకు రహదారులు కేంద్రబిందువుగా నిలిచాయన్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర అధ్యక్ష స్థానాన్ని ఇచ్చినందుకు మొదటగా ప్రధాని మోడి, కేంద్రపార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడానికి రాష్ట్ర నాయకుల సమన్వయం చేసుకొని తన శక్తివంచనలు లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కలుస్తాయని తాము ఏ పార్టీతో కలువబోమని స్పష్టం చేశారు. ప్రధాని మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో తెలంగాణ గడ్డపై కాషాయపు జెండా ఎగురవేస్తామన్నారు. అందుకు బిజెపి శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మాట్లాడుతూ తాను సామాన్య కార్యకర్తగా బిజెపి పార్టీలో ఎదిగానని తనను కరీంనగర్ ప్రజలు ఎంపిగా గెలిపించారన్నారు. ప్రధాని నరేంద్రమోడి, అమిత్‌షా ఆశిస్సులతో తనవంతు కృషి చేస్తానన్నారు. తనకు ఎంపిగా తెలంగాణ, రాష్ట్ర బిజెపి అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన పార్టీకి తన జన్మంత రుణపడి ఉంటానని బండి సంజయ్ భావోద్వేగంగా మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఓరుగల్లు పర్యటనకు ప్రధాని ఏ మొకం పెట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాజీపేటలో నేడు రైల్ వ్యాగన్ తయారి పరిశ్రమను శంకు స్థాపన చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి వచ్చారన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల భూమి పూజ చేయడానికి వచ్చారని తెలంగాణకు ప్రధాని మోడీ వచ్చినప్పుడల్లా తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసిఆర్ మొకం చాటేస్తున్నారన్నారు. మోడీ అంటేనే సీఎం కేసిఆర్‌కు జ్వరం వస్తుందని బండి సంజయ్ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో ఎంపి.బి.అరవింద్, ఎమ్మెల్యేలు రఘునందన్, ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు లక్ష్మణ్, డికే.అరుణ, తెలంగాణ రాష్ట్ర బిజెపి ఇంచార్జి తరుణ్‌చుగ్, రాష్ట్ర నేతలు గరికపాటి మోహన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్, వివిధ జిల్లాల నుంచి వచ్చిన రాష్ట్ర, వివిధ జిల్లాల బిజెపి నేతలు పాల్గొన్నారు. ఈ విజయ సంకల్ప సభకు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# బిజెపిని తన్ని తరుముతాం

>> డిమాండ్లను పక్కన పెట్టిన ప్రధానమంత్రి తెలంగాణ పట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని,వివక్షను రాష్ట్ర ప్రజలను గమనిస్తున్నారని,సరైన సమయంలో బిజెపికి గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అనర్గళంగా అబద్దాలు చెప్పాలంటే చాలా ధైర్యం కావాలని కెటిఆర్ ఎద్దేవా చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధానమంత్రి మాటలు ఏమయ్యాయో చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చి 700 రైతుల మరణాలకు కారణమైన ప్రధానమంత్రి ఈ రోజు వ్యవసాయం రంగం గురించి మాట్లాడటం దుర్మార్గం అన్నారు. తెలంగాణ వ్యవసాయ రంగం అన్ని సూచీల్లోనూ ముఖ్యంగా,ఆహార ధాన్యాల ఉత్పత్తి నుంచి మొదలుకొని పెరిగిన విస్తీర్ణం,సాగునీటి విప్లవం,రైతు సంక్షేమ పథకాల వరకు ప్రతి అంశంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న విషయం ప్రధాని మోడీ తెలుసుకుంటే మంచిది అని హితవు పలికారు. కార్పొరేట్ మిత్రులకు పన్నెండున్నర లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసిన ప్రధానమంత్రి దేశంలోని రైతుల రుణాలన్నింటినీ మాఫీ చేసే అవకాశం ఉన్నా ,ఎందుకు ఇప్పటిదాకా ఆ దిశగా నిర్ణయం తీసుకోలేదో చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి మోడీ కుటుంబ పాలన గురించి, అవినీతి గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించిన దానికంటే దారుణంగా ఉందన్నారు. బిజెపిలో అనేక రాష్ట్రాల్లోని నాయకుల కుటుంబ సభ్యులు,స్వయంగా తన కేబినెట్‌లోని మంత్రుల వరకు వారసత్వ రాజకీయాల నుంచి వచ్చిన వారే అనే విషయాన్ని ప్రధానమంత్రి గుర్తుంచుకుంటే మంచిదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబంగా ,తెలంగాణ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి,వారి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్న తెలంగాణ కుటుంబ పార్టీ మాది అని కెటిఆర్ తెలిపారు.

దేశానికి గోల్డెన్ పీరియడ్ వచ్చిందని, యువత ఈ బంగారు కాలాన్ని వినియోగించుకోవాలన్న ప్రధానమంత్రి అసలు దేశంలోని యువత కోసం గత తొమ్మిది సంవత్సరాలలో చేసిన ఒక్కటంటే ఒక్క మంచి పని అయినా చెప్పి ఉంటే బాగుండేదని కెటిఆర్ అన్నారు. ఒకవైపు దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం పెంచిన తన అసమర్థ పాలనపై ప్రశ్నిస్తే, పకోడీలు వేసుకోవడం కూడా ఉద్యోగమే అంటూ అవహేళన చేసిన ప్రధానమంత్రి మోడీ యువత గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల 20వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తున్న విషయాన్ని దాచిపెట్టి, కేంద్ర ప్రభుత్వంతో దాదాపు 16లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను నింపకుండా ,ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగాలను శాశ్వతంగా ప్రైవేటుపరం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపైన మాట్లాడటం గురువింద సామెత కన్నా హీనంగా ఉందన్నారు. తెలంగాణ యువతకు లక్షలాది ఉద్యోగాలను అందించే అవకాశం ఉన్న ఐటిఐఆర్ ప్రాజెక్టును ప్రభుత్వంలోకి రాగానే రద్దు చేసిన ప్రధానమంత్రి మోడీ ఇక్కడి ఉన్నత విద్యావంతులకు చేసిన మోసాన్ని ఎన్నటికీ తెలంగాణ యువత మరిచిపోదన్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల ఖాళీల గురించి మాట్లాడిన ప్రధాని, దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీల ఖాళీలను ముందుగా భర్తీ చేయాలన్నారు. యూనివర్సిటీల ఖాళీల భర్తీ కోసం మా ప్రభుత్వం రూపొందించిన చట్టాన్ని,బిల్లులను అడ్డుకుంటున్న గవర్నర్ తమిళిసైకి ఒకమాట చెబితే బాగుండేదని సూచించారు.తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ గురించి అసత్యాలు మాట్లాడిన ప్రధానమంత్రికి,దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క గురుకుల విద్యార్థిపైన రూ. 1,25,000 ఖర్చుతోఅత్యున్నత ప్రమాణాల విద్య అందిస్తున్న ప్రభుత్వ మాదని గుర్తుంచుకుంటే మంచిదని కెటిఆర్ హితవు పలికారు.

## హైకోర్టు జడ్జిగా జస్టిస్ శ్యామ్ కోశీ

>> ఆయనను తెలంగాణకు బదిలీ చేస్తూ సిఫార్సు కోరింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించాల్సి ఉంది. జస్టిస్ పి.శ్యామ్ కోశీ 1967 ఏప్రిల్ 30న జన్మించారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర జబల్‌పుర్‌లోని జీఎస్ కాళాశాలలో కామర్స్ నేపథ్యంలో డిగ్రీ చేసిన ఆయన. అక్కడి రాణి దుర్గాపతి విశ్వవిద్యాలయ నుంచి ఎల్ఎల్‌బి పట్టా పొందారు. 1991 మార్చి 9న న్యాయవాదిగా పేరు నమోదు చేయించుకున్నారు. జబల్‌పూర్‌లోని మధ్యప్రదేశ్ హైకోర్టులో సివిల్, రాజ్యాంగ,సేవా,కార్మిక సంబంధిత అంశాల్లో 2000 అక్టోబర్ వరకు,బిలాస్‌పుర్‌లోని చత్తీస్‌గఢ్ హైకోర్టులో 2013 సెప్టెంబర్ వరకు న్యాయవాదిగా పనిచేశారు. ఆగ్నేయ మధ్య రైల్వే,కోల్ ఇండియా లిమిటెడ్,సౌత్ ఈస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎస్‌బిఐ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తదితర సంస్థ న్యాయవాదిగా వ్యవహరించారు. 2013 సెప్టెంబర్ 16న చత్తీస్‌గఢ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. తర్వాత శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

## ఘోర ప్రమాదం

>> చెందిన వారిగా నిర్ధారించారు. క్షతగాత్రులను జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వీరు ఇంద్రవెల్లి మండలంలోని కేస్లగూడ గ్రామానికి చెందిన పొచ్చన్న కుటుంబంగా గుర్తించారు. వీరు ఆదిలాబాద్ పట్టణంలో కొంతకాలం నుంచి నివాసం ఉంటున్నారు. మిగతావారు తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్షతగాత్రులను రిమ్స్‌కు తరలించి చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించి మాట్లాడుతూ గుడిహత్నూర్ నుంచి ఆదిలాబాద్ వరకు గల ఈ జాతీయ రహదారిపై ఎన్నో మలుపులతో కూడుకుని ఉన్నందున ఎగువ ప్రాంతం నుంచి దిగువ ప్రాంతానికి వచ్చే క్రమంలో భారీ వాహనాదారులు ఇందనం పొదుపుచేయాలని ఉద్దేశంతో వాహనాలను న్యూట్రల్లో ఉంచి నడపడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని,వీటిని అరికట్టడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని విధాల నివారణ చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ ఘటనపై బజార్ హత్నూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఇంకా తడిపొడి వానలే..

>> తడిసి విత్తనాలు వేసేందుకు అనువైన పరిస్థితులు నెలకొంటున్నాయి. దుక్కులు దున్నడం, భూమి చదును చేయడం, చెలకల్లో చెత్త చెదారం తొలగించడం వంటి పనుల్లో బిజీగా ఉన్నారు. అడపాదడపా కురుస్తున వర్షాలతో రైతులు విత్తనాల కొనుగోళ్లకు క్యూ కడుతున్నారు. ముందస్తుగా దుక్కులు దున్ని పెట్టుకున్న రైతులు విత్తులు విత్తడం ప్రారంభించారు. పలు జిల్లాల్లో వరి, పత్తి, సోయా, కంది తదితర విత్తనాలను వేస్తున్నారు. మరోపక్క ఆలస్యంగా వచ్చిన వర్షాలు ముఖ్యంగా పత్తి సాగుకు ప్రాణం పోశాయి. గడచిన రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సగటున 38 శాతం మేర 213.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో వానాకాలం సీజను ప్రారంభమైన జూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ 126.7 మిల్లీ మీటర్ల వర్షపాతానికిగాను 175.6 మిల్లీ మీటర్లు రికార్డయింది. వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా వానాకాలం సాధారణ విస్తీర్ణం 1,24,28,723 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 28.99 శాతం మేర 36,02,533 ఎకరాల్లో వివిధ పంటలను వేశారు. గత ఏడాది ఇదే సమయానికి 38,01,026 ఎకరాలు కాగా, గతం కంటే ఈ సారి 2 లక్షల ఎకరాలకు సాగైన విస్తీర్ణం తగ్గింది. మొత్తం సాగైన విస్తీర్ణంలో వరి 1,39,829 ఎకరాల్లో, మొక్కజొన్న 87,179 ఎకరాల్లో, కంది 1,81,087 ఎకరాల్లో, పత్తి 24,86,688 ఎకరాల్లో సాగయ్యాయి. రాష్ట్రం మొత్తం మీద ఆహార ధాన్యాల సాగు 6.48 శాతం చొప్పున 4,36,182 ఎకరాల్లో వేశారు. ఆయిల్ విత్తనాల సాగు అయితే 2,25,011 ఎకరాల్లో, పత్తి, చెరకు, పొగాకు తదితర వాణిజ్య పంటలు 4,54,066 ఎకరాల్లో సాగు చేశారు. మరోపక్క వానాకాలం సాగులో రాష్ట్రంలోని మల్కాజిగిరి, ములుగు, వనపర్తి, సూర్యాపేట్, సిద్దిపేట్ జిల్లాలు వెనుకబడిపోయాయి.

ఈ జిల్లాల్లో 758 ఎకరాల నుండి 22 వేల ఎకరాల వరకూ మాత్రమే వివిధ పంటలు వేశారు. ఇక రాష్ట్రంలోనే అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 92 శాతం చొపుప్న 5,01,573 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు. కాగా ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో చాలా చోట్ల ఇప్పటికే పత్తి విత్తనాలు వేశారు. వానాకాలం సాగు ప్రారంభం కావడంతో రైతులు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలు విత్తుకున్నారు. అయితే ఇప్పటి వరకూ వర్షాలు రాకపోగా ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో విత్తిన విత్తనాలు మొలకలు రాకుండాపోయాయి. కొన్నిన చోట్ల విత్తన మొలకలు వచ్చినా ఎండ, వడగాల్పుల తీవ్రతకు అవి ఎండిపోయాయయని కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఈ వరిస్థితుల్లో వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు ఊపిరి పీల్చుకుంటున్నారు.



హర్యానాలోని సోనిపట్‌లో శనివారం పొలంలో ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

# ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. వరినాట్లు వేసిన రాహుల్

**సోనిపట్, జులై 8:** కాంగ్రెస్‌లో అగ్రనేత రాహుల్ గాంధీ రైతుగా మారారు. శనివారం ఉదయం హర్యానాలోని సోనిపట్‌లో ఆకస్మికంగా పర్యటించిన ఆయన, పొలంలోకి దిగి ట్రాక్టర్‌తో దుక్కిదున్నారు. నాట్లేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కాంగ్రెస్ తమ ట్విట్టర్ ఖాతాలో పంచుకోగా, ప్రస్తుతం ఇది వైరల్‌గా మారాయి. ఢిల్లీ నుంచి సిమ్లా వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో సోనిపట్‌లో ఆగారు. బరోడా, మదీనాలోని పలు గ్రామాల్లో తిరిగిన ఆయన, పొలం పనుల్లో ఉన్న రైతులతో ముచ్చటించారు. ఆ తర్వాత పొలంలోకి దిగి ట్రాక్టర్ నడిపారు. రైతులతో కలిసి వరి నాట్లేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారత్ జోడో యాత్ర చేపట్టిన తర్వాత నుంచి రాహుల్ ఈ మధ్యకాలంలో అనేక రంగాలకు చెందిన ప్రజలతో మమేకమవుతున్నారు. ఇటీవల ఢిల్లీ-ఛండీగఢ్ హైవేపై ట్రక్కు నడిపి లారీ డ్రైవర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన, ఆ తర్వాత ఓ మెకానిక్ దుకాణంగా బండిని రిపేర్ చేస్తూ కనిపించారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన సమయంలోనూ రాహుల్ ట్రక్కులో ప్రయాణించిన విషయం విదితమే.

## వారం - వర్జ్యం

9-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
సప్తమి రా.12-04; ఉత్తరాభాద్ర రా.12-59
వర్జ్యం ఉ.11-23 ల 12-53
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వారాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శ్రమ అధికం. విద్యార్థులకు విజయం.

**వృషభం:** ప్రశాంతత కరువవుతుంది. వృథా కాలక్షేపం చేస్తారు.

**మిథునం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కీర్తి ప్రతిష్ఠలు సాగుతాయి.

**కన్య:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. సామాన్య ధన లాభం.

**తుల:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహనం అవసరం.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. సంయమనం పాటించండి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 774281
2nd Prize Rs.7000/- 30143
3rd Prize Rs.3500/-
05181 08982 09013 12605 16560
21919 58339 62849 73331 78590
4th Prize Rs.200/-
0576 2689 3182 3828 7256 8138 8174
8959 9076 9639
5th Prize Rs.100/-
3410 5182 5849 7094 7696 7735 8611
9294 9546 9671
6th Prize Rs.50/-
0053 1314 2466 3936 6306 7784 9197
0092 1359 2572 4200 6347 7845 9349
0230 1547 2654 4256 6495 8008 9456
0244 1571 2746 4310 6571 8094 9507
0268 1619 2765 4468 6632 8115 9531
0446 1647 2915 4519 6850 8253 9577
0511 1692 3109 4549 6892 8255 9703
0531 1825 3130 4668 7128 8269 9746
0573 1838 3158 4786 7143 8449 9844
0666 1843 3179 5151 7235 8592 9890
0676 1943 3396 5337 7319 8715
0843 2021 3470 5705 7423 8849
0968 2050 3489 5977 7427 8919
1131 2062 3695 6009 7477 9120
1167 2260 3902 6243 7627 9146

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 132546
2nd Prize Rs.7000/- 49298
3rd Prize Rs.3500/-
03794 19102 35596 36110 36359
44002 49365 59866 67935 72951
4th Prize Rs.200/-
0318 0503 1039 1212 5278 6422 6994
7614 8828 9983
5th Prize Rs.100/-
0929 2879 4177 4560 5671 7104 8123
8634 8961 9092
6th Prize Rs.50/-
0082 1157 2473 4296 5873 6960 8765
0096 1323 2653 4297 5883 7171 8774
0106 1399 2671 4450 5951 7421 9058
0169 1636 2675 4628 6019 7430 9059
0188 1654 2804 4669 6064 7733 9261
0227 1660 2953 4860 6164 7936 9572
0338 1733 3250 4885 6168 7937 9683
0599 1743 3265 5245 6227 7946 9734
0664 1865 3430 5361 6364 8110 9851
0674 1895 3796 5384 6378 8113 9854
0881 1971 3891 5570 6382 8115
0927 2139 4048 5621 6411 8429
1004 2254 4065 5628 6429 8618
1008 2287 4112 5812 6437 8661
1124 2400 4145 5849 6459 8731

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 452138
2nd Prize Rs.7000/- 28473
3rd Prize Rs.3500/-
17170 21997 44637 47155 54122
57250 79640 82125 85285 94873
4th Prize Rs.200/-
2702 3135 3979 4170 5626 5983 6647
7000 7116 7357
5th Prize Rs.100/-
1445 1667 3895 6030 7864 8006 8056
8064 9164 9854
6th Prize Rs.50/-
0022 1753 2825 4756 5885 7269 9281
0065 1754 2993 4758 5929 7348 9326
0137 1839 3093 4799 6072 7391 9383
0206 1939 3115 4859 6114 7395 9514
0434 2024 3157 4892 6147 7440 9577
0465 2127 3559 5142 6231 7525 9628
0468 2229 3720 5200 6320 7776 9802
0575 2390 3729 5352 6325 7898 9831
0749 2437 3810 5401 6491 7933 9881
0991 2461 3858 5458 6512 7941 9888
1003 2562 3871 5636 6770 7995
1116 2587 3877 5743 6799 8181
1214 2591 3950 5755 6801 8316
1223 2769 4150 5760 7046 8395
1583 2790 4492 5792 7068 9049

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 539423
2nd Prize Rs.7000/- 55568
3rd Prize Rs.3500/-
02508 30525 37286 45991 58664
62458 70200 81716 93739 98263
4th Prize Rs.200/-
0987 3097 4111 4882 8090 8134 8558
8993 9199 9207
5th Prize Rs.100/-
1168 3784 4546 4680 5709 5769 7950
8408 8884 9523
6th Prize Rs.50/-
0028 1031 2873 4362 6002 7782 9253
0041 1080 2892 4696 6181 7802 9257
0059 1135 3091 4853 6319 7939 9266
0138 1240 3100 4855 6399 8027 9400
0155 1481 3131 4869 6411 8441 9431
0224 1611 3190 4959 6419 8590 9695
0274 1650 3230 4975 6702 8603 9781
0304 1765 3533 5080 6779 8914 9895
0633 1889 3787 5150 7127 8923 9953
0694 1919 3953 5388 7268 9032 9982
0734 1936 4033 5397 7517 9089
0745 2085 4039 5427 7539 9095
0751 2177 4044 5750 7586 9163
0878 2439 4101 5957 7602 9170
1021 2654 4191 5999 7748 9240

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 775779
2nd Prize Rs.7000/- 35082
3rd Prize Rs.3500/-
00390 12005 34415 37608 46711
70635 83496 91892 98450 98843
4th Prize Rs.200/-
0058 1698 2111 4239 4244 5466 5514
6172 8508 8639
5th Prize Rs.100/-
0275 0825 2084 2441 2565 5035 5426
6044 6646 6740
6th Prize Rs.50/-
0119 1305 2550 4274 5206 7252 8605
0374 1415 2586 4288 5429 7316 8653
0443 1569 2610 4300 5511 7329 8871
0587 1650 2651 4371 5674 7368 8916
0657 1730 2968 4394 5681 7615 9065
0737 1748 3383 4490 5915 7729 9103
0781 1791 3397 4583 5953 7837 9377
0784 1816 3410 4602 5982 7970 9418
0786 1843 3882 4658 6017 7983 9588
0898 1949 3902 4720 6143 8106 9737
0992 2037 3913 4887 6453 8132
1079 2041 3955 4943 6967 8169
1120 2079 4055 5016 7040 8259
1173 2165 4124 5055 7157 8390
1301 2180 4171 5125 7227 8457

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 256890
2nd Prize Rs.7000/- 22461
3rd Prize Rs.3500/-
13875 20399 21682 35143 38140
39710 45081 48679 66567 73722
4th Prize Rs.200/-
0066 1004 3771 4651 5229 5861 8410
8445 8753 9995
5th Prize Rs.100/-
0743 2046 2386 2776 3232 4162 7491
7968 8453 8711
6th Prize Rs.50/-
0060 1883 3149 5179 6958 7799 8890
0074 1947 3227 5335 7025 7991 8947
0265 2124 3262 5368 7058 8030 9134
0301 2125 3300 5432 7080 8174 9140
0811 2261 3541 5433 7093 8177 9204
0859 2295 3653 5751 7117 8316 9273
1123 2394 3672 5768 7265 8328 9696
1133 2641 3690 5899 7295 8401 9794
1138 2644 4039 5929 7528 8606 9860
1171 2692 4171 5933 7552 8607 9987
1248 2807 4323 5947 7571 8727
1276 2889 4400 5970 7652 8740
1339 2956 4850 6219 7721 8744
1451 3043 5033 6309 7723 8763
1644 3133 5077 6852 7757 8794

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 862208
2nd Prize Rs.7000/- 97067
3rd Prize Rs.3500/-
07960 17117 17694 21534 24416
25328 27842 29960 54188 57101
4th Prize Rs.200/-
0848 2285 2479 3464 4062 4265 4947
7000 7315 7872
5th Prize Rs.100/-
0037 0829 2862 3479 3853 4566 6331
8716 8854 9452
6th Prize Rs.50/-
0248 1609 2519 4039 5695 7462 9049
0281 1731 2646 4191 5759 7935 9061
0367 1850 2700 4231 5793 7999 9078
0462 1890 2739 4365 5936 8044 9409
0493 1970 2882 4498 6031 8121 9414
0791 1998 2893 4694 6060 8178 9455
0853 2034 3060 4744 6063 8211 9657
0874 2103 3119 4879 6246 8251 9790
0935 2254 3217 4890 6463 8341 9835
1045 2332 3515 4910 6563 8606 9865
1364 2339 3573 4928 6767 8622
1413 2450 3627 5470 6898 8676
1438 2481 3761 5474 7120 8702
1544 2517 3912 5478 7229 8796
1602 2518 3954 5626 7231 8979

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 178637
2nd Prize Rs.7000/- 93652
3rd Prize Rs.3500/-
10416 32371 38573 41897 46641
48701 54615 60452 61439 63434
4th Prize Rs.200/-
0406 0768 1070 1303 2893 2974 3933
6249 7001 8300
5th Prize Rs.100/-
1392 2183 3513 4411 4716 5168 7348
9592 9636 9789
6th Prize Rs.50/-
0117 2885 4251 5556 6948 8117 9126
0364 3079 4337 5626 7033 8127 9156
0370 3204 4389 5753 7076 8130 9224
0462 3339 4443 5877 7107 8139 9365
0559 3439 4510 5889 7283 8251 9385
0640 3460 4693 6169 7373 8370 9494
0888 3560 4784 6328 7453 8431 9496
1164 3749 4846 6345 7588 8443 9561
1203 3769 4967 6426 7594 8537 9741
1280 3805 5034 6472 7718 8596 9792
1671 3821 5181 6494 7812 8597
2053 3882 5276 6584 7850 8650
2817 3923 5314 6748 7906 8730
2825 4030 5325 6909 7950 8765
2834 4172 5447 6923 8073 9053

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 938295
2nd Prize Rs.7000/- 62303
3rd Prize Rs.3500/-
10893 27201 34990 39631 47234
74522 81565 83058 92674 94329
4th Prize Rs.200/-
1607 2179 2788 3165 4157 4556 4977
5193 5888 7142
5th Prize Rs.100/-
1562 1959 3370 3432 3459 3802 5922
5964 7978 9355
6th Prize Rs.50/-
0001 2004 3270 4805 6448 7512 9164
0048 2040 3405 5124 6452 7573 9214
0645 2060 3444 5241 6591 7633 9231
0798 2117 3518 5515 6680 7801 9304
0919 2385 3549 5577 6859 7834 9422
0979 2430 3648 5634 7006 7959 9501
1056 2468 3997 5714 7029 8087 9537
1138 2519 4133 5801 7067 8109 9597
1170 2569 4154 5867 7213 8226 9676
1180 2816 4231 5878 7228 8418 9966
1302 2873 4292 6009 7279 8456
1343 2952 4529 6051 7313 8650
1536 2967 4581 6091 7338 8961
1590 3100 4667 6202 7369 9037
1899 3186 4801 6228 7449 9120

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 938135
2nd Prize Rs.7000/- 57968
3rd Prize Rs.3500/-
07694 14149 21803 36981 41412
50106 63316 67555 69584 93383
4th Prize Rs.200/-
0088 0654 0778 1276 3465 5242 8161
8230 8836 9617
5th Prize Rs.100/-
1243 1371 5509 5546 6323 7668 7681
8535 8675 8904
6th Prize Rs.50/-
0058 1669 2245 3758 5788 6912 8442
0116 1686 2261 3788 5865 7074 8663
0128 1691 2444 3885 5924 7167 8713
0170 1730 2674 3946 6233 7177 8889
0208 1809 3048 4013 6283 7263 8939
0262 1826 3063 4190 6578 7327 9035
0569 1881 3077 4536 6593 7379 9326
0686 1894 3132 4552 6648 7618 9717
0799 1903 3161 4961 6653 7725 9769
0835 1948 3235 5002 6709 7801 9861
1052 1951 3303 5005 6741 7917
1232 1964 3438 5068 6746 7978
1314 2048 3519 5204 6803 8171
1595 2071 3588 5205 6805 8210
1601 2088 3697 5627 6806 8290

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 454610
2nd Prize Rs.7000/- 98961
3rd Prize Rs.3500/-
19656 21429 32327 32667 43862
65222 65741 76371 76817 87746
4th Prize Rs.200/-
1041 2279 3587 5383 6265 6396 6657
7661 8185 9020
5th Prize Rs.100/-
2653 2951 2963 4658 4810 6099 6601
8441 9111 9239
6th Prize Rs.50/-
0050 1413 2685 4813 6926 8238 9253
0137 1464 3227 4909 7161 8436 9415
0192 1551 3378 4928 7240 8526 9447
0208 1600 3513 5022 7328 8574 9538
0451 1624 3814 5162 7432 8625 9587
0587 1737 3856 5164 7480 8636 9644
0590 1759 3864 5361 7515 8637 9657
0609 1812 3878 5461 7560 8720 9915
0707 2080 3920 5615 7713 8774 9958
0779 2249 3974 5630 7769 8884 9998
1127 2289 4030 5635 7777 8888
1138 2359 4231 5664 7951 8929
1318 2562 4311 5897 8013 8985
1355 2577 4322 5980 8208 9094
1361 2668 4692 6019 8215 9204

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 742754
2nd Prize Rs.7000/- 64746
3rd Prize Rs.3500/-
18162 29636 31449 42384 53810
64301 75645 86176 97206 97629
4th Prize Rs.200/-
0597 0966 1262 1992 3846 4480 6061
6481 6923 7441
5th Prize Rs.100/-
0202 3920 5270 6574 7287 7677 7758
8309 9540 9812
6th Prize Rs.50/-
0007 1260 2817 4255 5975 7686 9551
0119 1277 2855 4291 6005 7687 9619
0218 1344 3041 4494 6113 7752 9639
0241 1542 3217 4572 6135 8062 9680
0474 1685 3327 4786 6350 8224 9760
0491 1789 3373 4915 6721 8473 9810
0551 1875 3499 5001 6776 8514 9849
0566 1887 3515 5096 6793 8544 9963
0635 1967 3652 5376 6844 8676 9970
0658 2121 3700 5412 6872 8801 9979
0724 2288 3744 5604 6926 8920
0816 2405 3816 5649 7126 8948
0877 2452 3829 5728 7414 9024
0956 2608 3921 5772 7608 9215
1089 2733 3956 5819 7658 9403



## రోడ్‌వేస్ బస్సు, క్రూయిజర్ ఢీ

### ఎనిమిది మంది మృతి.. 12 మందికి గాయాలు

**ఛండీగఢ్, జులై 8:** హర్యానాలోనిజింద్ జిల్లాలోని భివానిరోడ్ జంక్షన్‌లో జరిగిన ఘోరరోడ్డుప్రమాదంలో ఎనిమిది మంది మృతిచెందారు. మరో 12 మందికి తీవ్ర గాయాలయ్యాయయి. బివానిరోడ్‌జంక్షన్ సమీపంలోని బీబిపూర్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. డిఎస్‌సి రోహతాస్ ధుల్ ఆ ప్రాంతానికి వెళ్లి ప్రమాదం వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించారు. క్షతగాత్రులను సమీపంలోని జింద్ పౌర ఆసుపత్రికి చికిత్సకోసం తరలించారు. స్థానికులు ఈ ప్రమాదం తెలుసుకున్న వెంటనే ప్రతి ఒక్కరూ ఆ ప్రాంతానికి చేరుకున్నారు. బాధితులను తమతమ వాహనాలపై ఆసుపత్రులకు తరలించారు. అదనపు వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు కూడా అత్యవసర వార్డుల్లో నియమించి సేవలు అందిస్తున్నారు. జింద్ ఆసుపత్రి డిప్యూటిసూపరిటెండెంట్ మాట్లాడుతూ ఈ ప్రమాద బాధితులకోసం ప్రత్యేక వైద్యులను నియమించామన్నారు. విషమంగా ఉన్న రోగులకు ప్రత్యేక చికిత్సలు జరుగుతున్నాయన్నారు. ఇక మృతదేహాలను పోస్టుమార్టం పరీక్షలకోసం మార్చురీ రూమ్‌లో భద్రపరిచినట్లు తెలిపారు. హర్యానా రోడ్‌వేస్ బస్సుక్రూయిజర్‌ను ఢీకొనడంతో ఈప్రమాదం సంభవించింది.

## పాలీసెట్ కౌన్సెలింగ్‌లో నేడు స్లాట్ బుకింగ్‌కు తుది గడువు

### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని పాలీసెట్ కౌన్సెలింగ్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి నేడు(జులై 9) తుది గడువు. వెబ్ ఆప్షన్లు శనివారం నుంచి ప్రారంభం అయ్యాయి. గడువును 11 వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎస్ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో పాలీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో ప్రభుత్వం మార్పులు చేసిన విషయం తెలిసిందే. నేడు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి తుది గడువు. 10వ తేదిన సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనున్నారు. 8 నుంచి 11 వరు వెబ్ ఆప్షన్లు ఇవ్వడాకికి అవకాశం కల్పించారు. 14న సీట్ల కేటాయింపు చేస్తారు. 14 నుంచి 16 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశమిచ్చారు. సీటు పొందిన విద్యార్థులందరూ ఈ నెల 17లోపు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెల 14 నుంచి 20 వరకు ఒరియంటేషన్ ప్రొగ్రామ్‌ను కొనసాగిస్తారు. జులై 21 నుంచి క్లాసులను ప్రారంభించనున్నారు.



## పునర్విభజన చట్టంలోని హామీలను ప్రస్తావించని ప్రధాని మోడీ

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** పునర్విభజన చట్టంలోని హామీలను వరంగల్ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తావించలేదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. తెలంగాణ ఉద్యోగాల గురించి ప్రస్తావించిన మోడీ తను ఏటా ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని కూనంనేని ప్రశ్నించారు. వరంగల్‌లో మోడీ ప్రసంగం గురువింద మాదిరిగా ఉందని మండిపడ్డారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో రెండో రోజు కూడా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించనట్టు కూనంనేని తెలిపారు. సీపీఐ నాయకులను రెండు రోజులపాటు నిర్బంధించడం దుర్మార్గమన్నారు. ఇందుకు బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ప్రధానమంత్రికి సమాధి ఎవరైనా తవ్వుతారా? ఇందులో వాస్తవికత ఏమైనా ఉందా? అని కూనంనేని ప్రశ్నించారు.

### విభజన హామీలను విస్మరించిన మోడీ: డివైఎఫ్ఐ

విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణలో అడుగుపెట్టే అర్హత ప్రధాని నరేంద్ర మోడీకి లేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎద్దేవా చేసింది. విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో డివైఎఫ్ఐ అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ తెలిపారు. విభజన హామీలో ఉన్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి మొండిచేయి చూపారని విమర్శించారు. ప్రధాని తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడల్లా ఊకదంపుడు ఉపన్యాసాలకు పరిమితమై ఇచ్చిన హామీలపై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ పెడతామని చెప్పి 9 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తెలంగాణ యువతను మోసం చేశారని విమర్శించారు.

# హకీంపేట్‌లో ప్రధానికి ఘన స్వాగతం

### హాజరైన కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ, సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్, కలెక్టర్ అమోయ్‌కుమార్

### స్వాగతించిన మాజీ సిఎంలు కిరణ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 8, ప్రభాతవార్త:** హకీంపేట్ విమానశ్రయంలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి శనివారం ఉదయం పలువురు ఘనంగ స్వాగతం పలికారు. ప్రత్యేక విమానంలో హాకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేరుకోవటంతో కేంద్రమంత్రి నితిన్ గడ్కరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర, పలువురు ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రులు కిరణ్‌కుమార్‌రెడ్డి, నాదెండ్ల భాస్కర్‌రావు కూడ హకీంపేట్‌కు విచ్చేసి ప్రధాని నరేంద్రమోదీకి ఘనంగా స్వాగతం పలికారు. వారితో పాటు సంబంధిత ఉన్నతాధికారులు కూడ స్వాగతం పలికారు. అయితే వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో చేరుకున్నారు.

వారంతా ప్రధానమంత్రికి ఘనంగా స్వాగతం పలకటం జరిగింది. ఆ తరువాత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ హకీంపేట్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో వరంగల్ జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొనటానికి వెళ్లారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టులో ప్రధాన మంత్రి రాక పోకల సందర్భంగ భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన పూర్తి చేసుకుని వెళ్లె వరకు సంబంధిత ఉన్నతాధికారులు, జిల్లా అధికార యంత్రాంగం కూడ అక్కడే ఉండి ఏర్పాట్లు చూడటం జరిగింది.

### మధ్యాహ్నం వరంగల్ నుంచి హకీంపేటలో వీడ్కోలు పలికిన సిఎస్, డిజిపి, కలెక్టర్, సిపి

వరంగల్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి ప్రత్యేక హెలికాప్టర్‌లో శనివారం మధ్యాహ్నం హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తిరిగి ప్రత్యేక విమానంలో బయలు దేరుతున్నందున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంధ్ర, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్, రిటైర్డ్ సిఎస్ ఐవైఆర్ కృష్ణారావు, రిటైర్డ్ డిజిని అరవింద్‌రావు, రిటైర్డ్ ఐఎఎస్ దాసరి శ్రీనివాస్, పలువురు పాల్గొని ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి వీడ్కోలు పలికారు. ఆ తరువాత హకీంపేట్ విమాశ్రయం నుంచి తిరిగి ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్రమోదీ బయలు దేరారు. అయితే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగ హకీంపేట్ ఎయిర్‌పోర్టుకు రావటం, ప్రత్యేక హెలికాప్టర్‌లో వరంగల్‌కు వెళ్లటం అక్కడ కార్యక్రమాన్ని ముగించుకుని ప్రత్యేక హెలికాప్టర్ తిరిగి హకీంపేట్ విమాశ్రయానికి చేరుకుని తిరిగి ప్రత్యేక విమానంలో బయలు దేరటంతో ప్రధాన మంత్రి వచ్చి వెళ్లటానికి మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అనిన ఏర్పాట్లు చేయటం ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమం విజయవంతంగ కావటంతో సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు.



హకీపేట్ ఎయిర్‌పోర్టులో ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఘనంగా స్వాగతం పలికిన కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ, రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్, కలెక్టర్ అమోయ్‌కుమార్, సిపి స్టీఫెన్ రవీంద్ర, పలువురు అధికారులు

# నేడు సికిందరాబాద్‌లో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర

### ● భారీ బందోబస్తు ఏర్పాట్లు

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ముఖ్యమైన పండగల్లో ఒకటైన అమ్మవారి ఆషాడ మాస బోనాల జాతరలో భాగంగా ఆదివారం నాడు సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. గోల్కొండ అమ్మవారి జాతర తరువాత రెండవ జాతరగా ఇక్కడి బోనాలకు పేరుంది. ఈ బోనాల జాతరకు దేశ, విదేశాలకు చెందిన అనేక మంది విచ్చేస్తుంటారు. వందల సంవత్సరాలుగా కొనసాగుతున్న అమ్మవారి బోనాల జాతరలో పాల్గొనేందుకు వివిఐపిలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నందున పోలీసు శాఖ భద్రతను కట్టుదిట్టంగా ఏర్పాటు చేసింది. ఉత్తర మండల డిసిపి చందనా దీప్తితో పాటు ఇతర అధికారులు భద్రతను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టుపక్కన వేలాది సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. వంద లాది మంది పో లీసులను బందోబస్తు నిమిత్తం మొహరించారు. వివిపిల కోసం, సామాన్యుల కోసం వేరు వేరుగా క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. కాగా ఇదే సమయం లో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఏర్పాట్లను చేబట్టారు. బోనాల జాతరకు వచ్చే వారు తమ వాహనాలను ఏ ఏ ప్రాంతాలలో నిలపాలనే దానిపై భక్తులకు సూచనలు చే సేందుకు ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేశారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా వుండేందుకు పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీసులను రంగంలో దించారు. దీంతో పాటు మహిళలను వేధించే ఆకతాయిల భరతం పట్టేందుకు షీ బృందాల పోలీసులతో పాటు ప్రత్యేక పోలీసులను మొహరించారు. సికింద్రాబాద్ ఉజ్జయినా మహంకాళి అమ్మ వారి జాతర ముగిసిన తరువాత ఈ నెల 16వ తేదీన పాతబస్తీలోని ప్రసిద్ధ లాల్‌దర్వాజ మహంకాళి అమ్మవారి బోనాల జాతర అనంతరం మరుసటి రోజున జరిగే ఘటాల ఊరేగింపుతో తెలంగాణలో ఆషాడ మాసం బోనాల జాతర పరిసమాప్తమవుతుంది.




సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతర సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లపై పోలీసు శాఖ విడుదల చేసిన ఫొటో

# 'వ్యాస మంజూష' వ్యాసాల్లో సంక్షిప్తత

### ● ఆచార్య కొలకలూరి ఇనాక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 8, ప్రభాతవార్త:** జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన 'వ్యాస మంజూష' గ్రంథం సంక్షిప్తతతో సృజనాత్మకంగా ఉంటా యని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంపూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శనివారం రాత్రి జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో 'కవిశేఖర' జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన 'వ్యాస మంజూష' గ్రంథావిష్కరణ, డాక్టర్ హిప్నో పద్మాకమలాకర్‌కు అంకితోత్సవం, జన్నాభట్ల నరసింహప్రసాద్ కథలు, నవలికలు-పరిశీలనపై పరిశోధన గావించి డాక్టరేట్ పొందిన డాక్టర్ మట్టా హారికకు అభినందన సత్కార కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావుకళావేదికలో నిర్వాహక సంస్థ అధినేత గుది బండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సాహితీకిరణం ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరై ఆవిష్కరించి సత్కరించి ప్రసంగించారు. రచయిత వ్యాసాలలో నిరాడంబరంగా సున్నితంగా మనస్సుకు హత్తుకుంటాయన్నారు. విమర్శ రచనలు చేసేవారున్నారు కానీ వ్యాస రచన చేసేవారు లేరని, నరసింహప్రసాద్ వ్యాసాలు విరివిగా రాయలన్నారు. ఈ కార్యక్రమంలో చారిత్రక నవలాచక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్, గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, నేటినిజంపత్రిక ఎడిటర్ బైసాదేవదాస్, కవి పెద్దూరి వెంకటదాసు, కూచిపూడి నాట్యగురువు శేషబట్టార్ రజిత ఆచార్య తదితరులు పాల్గొన్నారు.




గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్

## అసెంబ్లీలోకి చొరబడిన వృద్ధుడు!

### కర్ణాటక బడ్జెట్ సమావేశాల్లో విస్తుపోయే సంఘటన



**బెంగళూరు, జులై 9:** కర్ణాటక అసెంబ్లీలో బడ్జెట్ సమావేశం నడుస్తుండగా అందరూ విస్తుపోయే సంఘటన జరిగింది. ఒక 70 ఏళ్ల సామాన్య వ్యక్తి నేరుగా అసెంబ్లీలోకి చొరబడి ఏకంగా ఎమ్మెల్యే సీటులోనే కూర్చున్నాడు. సభలోని ఓ ఎమ్మెల్యే ఆతడినిఅనుమానించి భద్రతా సిబ్బందిని అప్రమత్తంచేయడంతో వారు ఆపెద్దమనిషిని అదుపులోకి తీసుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా వలయాన్ని దాటుకుని సామాన్యుడు అసెంబ్లీలోకి చొరబడటంతో అక్కడి భద్రతా వ్యవస్థపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజాప్రయో జనాల నిమిత్తం చట్టాలను తయారుచేసే చట్టసభలను దేవాలయాలుగా పరిగణి స్తారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధులకు మాత్రమే అందులో అడుగుపెట్టే అర్హత ఉంటుంది. అటువంటిచోటుకి సామాన్యులు వెళ్లడమంటే మాటలు కాదు. అలాంటిది అక్కడిబద్రతా వలయాన్ని ఛేదించుకుని అసెంబ్లీలోపలికి చొరబడటమే కాకుండా కాలుమీద కాలువేసుకుని కూర్చుని దర్జాగా బడ్జెట్‌సమావేశాల్లో పాల్గొన్నాడు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం మొకాల్మోర్ నియోజకవర్గం లోని చిత్రదుర్గ జిల్లాకు చెందిన 70 ఏళ్ల తిప్పేరుద్రప్ప అలియాస్ కరియప్ప మధ్యాహ్నం 12 గంటలప్రాంతంలో అసెంబ్లీకి వచ్చిఅ క్కడి సెక్యూరిటీవారికి తనని తాను ఒక ఎమ్మెల్యేగా పరిచయం చేసుకుని లోపలికి ప్రవేశించాడు. అసెంబ్లీలోపల దేవదుర్గ జెడిఎస్ ఎమ్మెల్యేయ కరియమ్మ సీటులో కూర్చుని రాష్ట్రముఖ్యమంత్రి సిద్దరామయ్య బడ్జెట్‌ప్రకటిస్తుండగా 15 నిమిషాలు బడ్జెట్ సమావేశాలు తిలకించాడని పక్కన ఉన్న మరో జెడిఎస్ ఎమ్మెల్యేకి అతడిపై అనుమానం రావడంతో అక్కడి సెక్యూరిటీకి ఫిర్యాదుచేయగా వారు ఆతడిని అదుపులోకి తీసుకుని కస్టడీకి తరలించినట్లు తెలిపారు. బడ్జెట్ సమావేశాలపై ఆసక్తితోనే ఆతడు అసెంబ్లీలోకి వచ్చాడని పోలీసులు తెలిపారు.

## దేశంలో కుల గణన చేపట్టాలి

### బిసిల సమస్యల పరిష్కారానికి వర్సిటీ ఒబిసి విద్యార్థుల ఆందోళనకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మద్దతు

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** దేశంలో కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాలని ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశంలోని వివిధ యూనివర్సిటీల ఓబీసీ విద్యార్థి నేతలు చేపట్టిన ఆందోళనకు మద్దతు ప్రకటించారు. దేశంలో మెజారిటీ జనాభా ఉన్న బీసీ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. జనాభా లెక్కల్లో కుల గణన ఆప్షన్ పెట్టడం వల్ల ఎలాంటి ఖర్చు లేకుండా కుల గణన చేపట్టాలన్నారు. కేంద్రంలో ఓబీసీ వర్గానికి చెందిన ప్రధానమంత్రి ఉన్నా ఓబీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీల స్థితిగతులు, వృత్తులు ఎవరి చేతల్లో ఉందని.. జనాభా పరంగా రిజర్వేషన్లు అందించడానికి వివరాలు కుల గణన వల్లే సాధ్యమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో దేశవ్యాప్తంగా కులగణన, ఓబీసీల సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా కన్వెన్షన్ క్యాస్ట్ సెన్సెస్ అండ్ ఓబీసీ ఇష్యూస్‌పై రూపొందించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. కేంద్రంలో ఓబీసీ వర్గానికి చెందిన ప్రధానమంత్రి ఉన్నా ఓబీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణలో బీసీల, ఎస్సీ, గిరిజనుల సంక్షేమానికి అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.

## వర్సిటీ కామన్ రిక్రూట్‌మెంట్ బిల్లును గవర్నర్ ఆపేశారు

### ట్విట్టర్ వేదికగా ప్రశ్నించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూనివర్సిటీల్లో బోధనా సిబ్బంది నియామకం కోసం తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి గవర్నర్ దగ్గరకు అనుమతి కోసం పంపితే.. 8 నెలలుగా బిల్లును ఆమోదించకుండా తన వద్దనే ఉంచుకున్నారు ప్రధాని మోడీ గారు.. అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శనివారం ట్విట్టర్‌లో ప్రశ్నించారు. తెలంగాణ పంపిన బిల్లులను నెలల తరబడి మీ గవర్నర్ ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టి మీరే ఆపుతారు .. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే మాదిరిగా మమ్మల్నే బదనాం చేస్తున్నారని ప్రధాని మోడీకి ట్విట్టర్ వేదికగా మంత్రి సబితా సమాధానమిచ్చారు.

# రాటుదేలిన నైజీరియన్ డ్రగ్స్‌స్మగ్లర్లు

### పోలీసులకు చిక్కకుండా ఆన్‌లైన్‌లో లావాదేవీలు, కోడ్ భాషల్లో మాదకద్రవ్యాల పంపిణీ

### బెంగళూరు, ముంబయిల్లో జల్సా జీవితం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** తొండ ముదిరి ఊసరవెల్లి అయిందనేది ఎంత నిజమో తెలియదు కానీ నిన్నమొన్నటి వరకు చోటా నేరగాళ్లుగా వున్న నైజీరియన్ స్మగ్లర్లు నేడు భారత్‌లో ఏకంగా తమకంటూ ఒక మాఫియా సామ్రాజ్యాన్ని స్థాపించే దశకు ఎదిగారు. వినడానికి ఆశ్చర్యంగా వున్నా ఇది అక్షరాల నిజం. తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు నెల రోజుల పాటు మకాం వేసి బెంగళూరు కేంద్రంగా కొనసాగుతున్న అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ ముఠాను రట్టు చేసిన క్రమంలో ఈ వ్యవహారం బయట పడింది. పోలీసులకు చిక్కకుండా వుండేందుకు తప్పుడు పత్రాలు, పాస్‌పోర్టులు తయారు చేసుకుని, దశాబ్ద కాలానికి పైగా భా రత్‌లో అక్రమంగా వుండడమే కాకుండా కొత్త తరహా డ్రగ్స్ మాఫియాను ఏర్పాటు చేయడం ఈ ముఠా ప్రత్యేకత. పోలీసులకు అనుమానం రాకుండా వుండేందుకు ఆన్ లైన్‌లో లావాదేవీలు నిర్వహించడం, తమ సహచర నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్లు పోలీసులకు పట్టుబడితే వారిని ఆదుకునేందుకు కార్పస్ ఫండ్‌ను కూడా ఏర్పాటు చేసిన ఈ ముఠా పోలీసులకు సరికొత్త సవాల్ విసిరింది.

నైజీరియన్ నేరగాళ్లు అంటే మోసాలు, చీటింగ్ కేసుల వరకే పరిమితమయ్యేవారుగా నిన్నమొన్నటి వరకు అందరికి తెలిసిన విషయం. ఆ తరువాత వీరిలో అనేక మంది డ్రగ్స్ స్మగ్లర్లుగా మారి ఆఫ్రికా దేశాల నుంచి భారత్‌లోని అనేక నగరాలకు మాదకద్రవ్యాలు సరఫరా చేయడం, ఇందుకోసం తప్పుడు పత్రాలతో ఇక్కడే మకాం వేయసాగారు.

ఇక తాజా విషయానికి వస్తే కొందరు నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్లు ఏకంగా తమకంటూ ఒక మాఫియాను సృష్టించేపనిలో వున్నారు. ఈ విషయంలో వీరు కొంతమేర సఫలమయ్యారనే చెప్పాలి. ఇందుకు నిదర్శనంగా టి.నాబ్ అధికారులు బెంగళూరు కేంద్రంగా కొనసాగుతున్న అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ ముఠాను అరెస్టు చేసిన సందర్భంలో వెలుగు చూసిన విషయాలు. ఈ ముఠాకు నాయకుడుగా వున్న అగ్‌బోవో మార్క్స్‌వెల్ నబుసై ఊరఫ్ క్వెకు ఇసుమన్ స్వామి 2011లో మెడికల్ వీ సాపై భారత్‌కు వచ్చి ఆ తరువాత తప్పుడు పత్రాలతో ఇక్కడే వుంటూ బెంగళూరులో స్థిరపడ్డాడు. ఇతగాడే ఇప్పుడు మాఫియా సామ్రాజ్య స్థాపనలో వున్నాడు. తనకం టూ ఒక ముఠాను ఏర్పాటు చేసుకుని ఇందులో నైజీరియాకే చెందిన ఒకేకె చిగోజి బ్లెస్సింగ్, ఇకెం ఆస్టిన్ ఒబాక అలియాస్ కింగ్‌స్లెలను నియమించు కున్నాడు. వీరిద్దరు కూడా దశాబ్ద కాలంగా భారత్‌లో తప్పుడు పత్రాలతో అక్రమంగా వున్నారు. ఈ ముఠాకు నాయకుడుగా వున్న క్వెకు ఇసుమన్ స్వామి కొత్త తరహా డ్రగ్స్ స్మగ్లింగ్‌కు తెర లేపాడు. బెంగళూరులోని అచ్యుత నగర్‌లో కాలేజీలు ఎక్కువగా వున్న చోట ఇతని స్థావరం వుంది. విలాసవంతమైన బంగ ళాను అద్దెకు తీసుకుని అందులో రోజు పార్టీల తో ఎంజాయ్ చేయడం ఇతని నైజం. ఈ పార్టీలలో మద్యం, మగువలు ప్రత్యేక ఆకర్షణగా వుండడం విశేషం. బెంగళూరుతో పాటు ముంబాయిలో కూడా ఇతగాడికి మరో స్థావరం వుందని తెలిసింది. కాలేజి విద్యా ర్థులు, యువకులను టార్గెట్ చేసుకుని ఒకరి ద్వారా మరొకరిని పరిచయం చేసుకుని వందలాది మందిని తనకు కస్టమ ర్లుగా మార్చుకున్నాడు క్వెకు ఇసుమన్ స్వామి. ఇతను తన కస్టమర్లతో నేరుగా మాట్లాడడు. లా వాదేవీలన్నీ ఆన్‌లైన్‌లో లేదా వాట్సాప్ కాల్స్‌లో కోడ్ భాషలోనే సాగు తుంటుంది. అనంతరం కోయంబత్తూరులో కెనరా బ్యాంకులో తన పేరిట వున్న ఖాతాలోకి కస్ట మర్ల ద్వారా డబ్బులు తెప్పించుకుంటాడు. దీని తరువాత కస్టమర్లకు తాను ఎంపిక చేసుకున్న నిర్జన ప్రదేశాలలో చిన్నపాటి ప్లాస్టిక్ కవర్లు లేదా డస్ట్‌బిన్‌లో పడవేసే చె త్తగా వుండేలా ఒక డబ్బాలో డ్రగ్స్ వుంచుతాడు. అనంతరం కస్టమ ర్లకు వాట్సాప్ కాల్ చేసి పలానా చోట డ్రగ్స్ వుంది, వెళ్లి తెచ్చుకోండి అని సమాచారం ఇస్తాడు. మ రీ అవసరం అయితే భారత్‌కు చెందిన తన సహచర స్మగ్లర్ల సే వలను వాడుకుంటాడు. ఇలా ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఇతని రాకెట్ గురించి బెంగళూరు సహా ఏ నగర పోలీసులకు కనీస సమాచారం లేదు. అయితే టి.నాబ్ పోలీసులు పక్కాగా వ్యవహరించి ఇతని స్థావరాన్ని రట్టు చేశారు.

### బాధిత స్మగ్లర్లను ఆదుకునేందుకు కార్పస్ ఫండ్..

#### నివ్వెర పోయిన పోలీసులు

ఇక ఈ ముఠా మరో ప్రత్యేక ఏమిటంటే డ్రగ్స్ కేసుల్లో భారత్‌లో పట్టు బడిన నైజీరియన్లను ఆదుకునేందుకు ప్రత్యేకంగా ఓ కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం. ఈ ని ధికి ఇప్పటి వరకు రెండు కోట్ల రూపాయల వరకు వసూలు చేశారని తెలిసింది. భారత్‌లో ఎక్కడ నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడినా వారికి బెయిలు వచ్చేలా చేయ డంతో పాటు వారిని తమ ముఠాలో కలుపుకుని మాఫియా సామ్రాజ్యాన్ని మరింత బలోపేతం చేయడం ముఠా ఇంకో ప్రత్యేకత. అయితే ఈ ముఠా ఇప్పటి వరకు ఎంత మంది నైజీరియన్ స్మగ్లర్లకు చేయూతనందించిందనేది తెలియరాలేదు. దీనిపై టి.నాబ్ అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా వున్న క్వెకు ఇసుమన్ స్వామి ముఠా ఒక్క బెంగళూరులోనే మాఫియాకు అంకుర్పాణ చేసిందా...? ఇతర నగరాలలోనూ ఇలాంటివి ఏర్పాటు చేసిందా...? అనే విషయాలు తెలియరాలేదు. అయితే హైదరా బాద్‌కు చెందిన కొందరు స్మగర్లతో పాటు ఇంకొందరు బడా బాబులకు ఈ ముఠాకు లింకులున్నట్లు తేలింది. దీనిపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు.

**భారత ప్రభుత్వం**
**రైల్వేల యొక్క మంత్రిత్వ శాఖ**
PUB/0745
**పత్రికా ప్రకటన**

గుంటూరు డివిజన్ యొక్క గుంటూరు-పగిడిపల్లి సింగిల్ లైన్ బ్రాడ్ గాజ్ విద్యుద్దీకరణ సెక్షన్ యొక్క బొమ్మాయిపల్లి మరియు పగిడిపల్లి స్టేషన్‌ల మధ్య UP 12703 HWH - SC ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ యొక్క 07.07.2023న 11.30 గం.ల వద్ద జరిగిన అగ్ని ప్రమాదంపై ఉన్నత స్థాయి విచారణ నిర్వహిస్తోంది.

పై ప్రమాదంపై హైలెవెల్ కమిటీ 10.07.2023 మరియు 11.07.2023న ఉ.09.30 గం. వద్ద ఆపైన (5వ అంతస్తు, సంచాలన్ భవన్, సికింద్రాబాద్ డివిజన్, సికింద్రాబాద్)లో ప్రజలకు మరియు రైల్వే సిబ్బంది కొరకు విచారణ నిర్వహిస్తోంది.

పై ప్రమాదానికి సంబంధించిన ఎరుక మరియు అక్కడి సంబంధిత విషయాలు తెలిసిన ప్రజా సభ్యులు, సాక్ష్యం ఇవ్వగల కోరిక ఉన్నవారు విచారణ యొక్క తేదీ 10.07.2023న (ఉ.9.30 గం. నుండి సా.06.00 గం. మధ్య) మరియు 11.07.2023న కూడా పైన పేర్కొన్న స్థలంలో ఆ విధంగా చేయవచ్చును.

A1047 CPRO, దక్షిణ మధ్య రైల్వేచే జారీ చేయబడినది

వార్త, హైదరాబాద్, ఆదివారం, 9 జులై 2023

వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు. బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కోవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సి న పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపో వడంతోపాటుడిపా జిట్లు గల్లంతుఅయ్యే అవకా శాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపు కుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.



కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవు తున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారిం చారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి.

# బిఆర్ఎస్‌తో పోటీలో కాంగ్రెస్, బిజెపి నువ్వానేనా!

**తిరుమలరావు**

రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికల వేడి మొదల వ్వడంతో కిందిస్థాయి కార్యకర్తల మొదలు పోటీ చేసే అభ్యర్థులు, పోటీచేసిన అభ్యర్థులు, గతంలో ఓడిపోయిన వారు పరిస్థితులను తమవైపుకు మార్చుకోవడా నికి తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగానే ఈ సారి పోటీ చేసేందుకు సై అంటున్నారు. కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఈక్రమంలో పార్టీలలో కదలికలు మొదలయ్యాయి. పలు పార్టీలలో ఇతర పార్టీ నుంచి వచ్చిన వారు చేరడంతో పాత వారికి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోనప్రధాన పార్టీలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఏనేత ఎప్పుడు పార్టీ మారుతాడో, ఎలాంటి వ్యాఖ్యలు చేస్తాడేమోనన్న టెన్షన్ మొదలైంది. అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలు ఎప్పుడు ఎక్కడ ఉంటారో, ఎక్కడికి పోతారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో పార్టీ బలంగా ఉందని భావించిన స్థానాల్లో బలహీనపడటం, దీంతో అక్కడ గెలుస్తామని అనుకునే క్రమంలో ఓడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నారు. అధికార పార్టీని మినహాయిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలలో పోటాపోటీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పార్టీలో కీలక పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కాంగ్రెస్‌లో, బిజెపిలో నేతలు చేరుతున్నారు. అధికార పార్టీ నుంచి బయటకు వచ్చిన వారితో పాటు గతంలో వివిధ పార్టీలు మారినవారు చేరుతున్నారు. పార్టీలలో కొత్తగా చేరుతున్న నేతల కారణంగా ఇప్పటికే పార్టీలో ఉన్నవారికి తలనొప్పిగా మారుతున్నాయి. కానీ పార్టీల అధిష్టానాలు మాత్రం ఇవేది పట్టించుకోకుండా కొత్త చేరికలను ప్రోత్సహిస్తున్నారన్న వాదన వినిపిస్తున్నాయి. అంతేకాకుండా స్థానిక పరిస్థితుల నేపథ్యంలో చేరికలను ప్రోత్సాహిస్తున్నామని అంటున్నారు. తాజాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటి చేరడం స్థానికంగా ఉండే నేతలకు ఏ మాత్రం ఇష్టం లేదు. కానీ ఏమి అనలేకపోయారు. ఖమ్మం ఇప్పటికే పార్టీ పటిష్టంగా ఉందని, కొత్తగా వచ్చినంత మాత్రాన ఏ మాత్రం ప్రభావం ఉంటుందన్నదానిపై పలు సార్లు రహస్య సమావేశాలు నిర్వహించుకుని చర్చించినా, చివరకు పొంగులేటి చేరడం అయిష్టంగానే ఒప్పుకున్నారు. స్థానిక జిల్లాకు సంబంధించి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి రేణుకా చౌదరితో పాటుచాలా మంది నేతలు కొత్తవారి కంటే ఇప్పటికే ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అంటున్నారు. పార్టీ జెండాలు



మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు సైతం పలు రకాల వ్యాఖ్యలు చేశారు. కొత్తగా వచ్చిన వారికి తక్షణమే ప్రాధాన్యత ఇవ్వోద్దని కనీసం ఐదు సంవత్సరాల తరువాత పదవులు ఇస్తే బాగుంటుందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వండి, తమకు న్యాయం చేయాలన్న డిమాండ్ రోజురోజుకు పెరుగుతుంది. గత కొంత కాలంగా కాంగ్రెస్‌ను వీడిని వారే ఎక్కువ మంది ఉన్నారు. ఎమ్మెలతో పాటు మంత్రులుగా చేసిన వారు కూడాపార్టీని వీడారు. వీరందరు అధికార పార్టీలో ఉన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని చెప్పినప్పటికీ పార్టీని ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. పార్టీని వీడే వారు ఎక్కువయ్యారు. తాజాగా ఎన్నికల నామసంవత్సరం కావడంతో పార్టీలోకి టికెట్లు ఆశించిచేరే వారి సంఖ్యపెరుగుతుంది. ఇప్పుడిప్పుడే చేరికలు మొదలవుతుండడంతో నేతల మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో సయోధ్య లేకపోతే ఎన్నికల సమయంలో బోల్తా పడటం ఖాయం అన్న వాదన వినిపిస్తుంది. అంతేకాకుండా పార్టీలో ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేతల మధ్య విభేదాలు వస్తే పార్టీ పరిస్థితి మొదటికొచ్చే పరిస్థి తులు నెలకొన్నాయి. అంతేకాకుండా పార్టీకి సంబంధించి మేనిఫెస్టోలను ఒక్కోక్కటికి ప్రకటిస్తున్నారు. పార్టీ అధికారంలో వస్తే ఎలాంటి తాము ఏం చేస్తామో పేర్కొంటున్నారు. రైతు డిక్లరే షన్, యూత్ డిక్లరేష న్ ఇలా డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ ముందుకు వెళ్తున్నారు. అంతేకాకుండా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల పర్యటనలు, నేతలు యాత్రలు చేస్తూ ముందుకు పోతున్నారు. మరోవైపు రాష్ట్రంలో బిజెపిసైతం తన స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత బిజెపి ఓటు బ్యాంకు పెరిగింది. ఒకటి, రెండు స్థానాలకు పరిమితమైన స్థానాలు రెండు అంకెలకు చేరుకున్నారు. అధికార పార్టీతో నువ్వంటే, నువ్వు అన్న రీతిలో గతంలో ఉన్న అధ్యక్షులు బండి సంజయ్ పార్టీని తీసుకుని రావడంలో విజయవంతం సాధించారని చెప్పొచ్చు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలు పార్టీ ఒక స్థాయికి తీసుకుని వెళ్లాయన్నారు. జిహెచ్ఎంసి, ప్రజసంగ్రామ యాత్ర కీలకంగా మారాయి. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికలతో పార్టీ విజయం సాధించడంతో బిజెపి నువ్వానేనా అంటూ పోటీ జరిగింది. అంతేకాకుండా పార్టీలోకి ఈటల రాజేందర్, కొమటిరెడ్డి రాజగోపాల్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు సైతం చేరడంతో పార్టీకి కొత్తనీరు చేరింది. అంతేకాకుండా కాంగ్రెస్ అగ్రనేతలు సైతం తరుచుగా పర్యటనలు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు తరుచుగా పర్యటనలు చేస్తూ కార్యకర్తలల్లో ఉత్సాహం నింపుతున్నారు. గత రెండు రోజులక్రితం అనుకోని పరిణామం ఒక్కసారి షాక్‌నిచ్చింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన బండి సంజయ్‌స్థానంలో కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకుని వెళ్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చేది బిజెపి ప్రభుత్వం అన్నారు. రానున్న రోజల్లో బిఆర్ఎస్‌ను దించి బిజెపి అధికారంలోకి తీసుకుని వస్తామన్నారు. మరోసారి మోడి, తెలంగాణలో బిజెపి అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నామని అంటున్నారు. బిజెపి అధికారంలోకి మాటల కాదు, పోటీ చేసేందుకు అభ్యర్థుల లేరంటూ ఇతర పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు. బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కోవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సి న పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపోవడంతోపాటుడిపా జిట్లు గల్లంతు అయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపుకుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారించారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి. ●

# ఎత్తులు..పైఎత్తులు

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో అంతా ప్రశాంతంగానే ఉందని ఎవరైనా అంటే, కాదు ఏదో జరుగుతోందనే అంతరార్థం. మహారాష్ట్రలో సంభవిస్తున్న పరిణామాలను గమనిస్తే అదే అనిపిస్తుంది. కొద్ది నెలల క్రితం ఎన్సీపి అధినేత శరద్‌పవార్ తాను పదవికిరాజీనామా చేస్తానన్నప్పుడు అదో పెద్ద సంచనల వార్త అయింది. ఆ నిర్ణయానికి పార్టీ కార్యకర్తల నుండి భారీగానే వ్యతిరేకత రావడంతో దానికి ఆయన కట్టుబడి ఆలోచన నుండి తప్పుకున్నారు. అప్పట్లో అజిత్‌పవార్ కూడా 'మీరే మా దేవుడు, మీరు కొనసాగాలి' అంటే శరద్ కూడా సరేనన్నారు. అంతటితో అది సర్దుమణిగింది. కానీ చాపకింద నీరులా కథ అజిత్ చుట్టూ తిరుగుతూనే ఉంది. అజిత్ వల్లే శరద్ ఆ నిర్ణయం తీసుకున్నారని కూడా అంతా అనుకున్నారు. 'మేం ఎప్పటికి మీ విధేయులమే. మీ వెంటే ఉంటాం' అన్న అజిత్ ఆ తర్వాత సందర్భం వచ్చినప్పుడల్లా కథను మలుపు తిప్పుదామనే అనుకొన్నారు కానీ పండు పక్వానికి రాలేదనుకున్నారోఏమో! కాలయాపన చేశారు. అంతలో ఎన్సీపీలోనే మరో పరిణామం సంభవించింది. పవార్ కుమార్తె ఎంపీ అయిన సుప్రియాసూలెను పార్టీలో 'నంబర్-2' చేస్తూ, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి అప్పగించిన పరిణామం కూడా సంచలనమే సృష్టించింది. ఆ పదవి అజిత్‌కు లభించవచ్చనే ప్రచారం జరగడంతో అది హఠాత్పరిణామమే అయింది. అప్పుడు కూడా అజిత్ తన ఇష్టంతోనే పవార్ ఆ నియామకం జరిపారనీ, పవార్ ఏ నిర్ణయం తీసుకొన్నా దానికి తానుకట్టుబడి ఉంటాననీ అన్నారు. కానీ అంతర్లీనంగా చాపకింద నీరుచాలావేగంగా కదులుతున్నదని ఎవరూ ఊహించ లేకపోయారు. కొందరికి తెలిసిఉండవచ్చు. కాదనలేం. ప్రఫుల్‌పటేల్, దిలీప్‌వాల్సే-పాటిల్, ఛగన్ భుజబల్ వంటి సీనియర్ నేతలు, పవార్ అనుయాయులు అజిత్‌కు మద్దతు పలికారంటే అదిఏదో ఒక నిముషంలో జరిగిందికాదనే అనిపిస్తుంది. చాలా రోజులుగా లేదా నెలలుగా ఏదో జరుగుతోంది కానీ ఏమీఎరుగనట్లే అంతా కనిపించారు. కానీ మూడు నెలల క్రితంసుప్రియ ఓ మాట అన్నారు. అతిత్వరలో మూడు షాకింగ్ విషయాలు అంతా వినబోతున్నారని, అది ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకోవాలి. మొదటిది పవార్ రాజీనామా నిర్ణయం అనుకుంటే, రెండోది ఆమెకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తూ పవార్ తీసుకున్న మరోనిర్ణయం. అక్కడితో రెండు అయిపోయాయి. మూడోది ఏంకావచ్చని అంతా ఆలోచిస్తుండ గానే అజిత్ తన తిరుగుబాటు ప్రకటించారు. ఒట్టి ప్రకటనకాదు. అదేరోజుఅంటే గత ఆదివారం(2, జులై) ప్రభుత్వంలోకి ప్రవే శించి డిప్యూటీసి ఎంగా ప్రమాణం చేసేశారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మందిఎమ్మెల్యేలుమంత్రులుగా ప్రమాణం చేయడం కూడా జరిగిపోయింది. 'అంతా ప్రశాంతంగానే ఉంది' అంటూనే వారంతా ఇంత వ్యవహారం నడిపారు. అజిత్‌పవార్



అజిత్‌కుమార్

జితుడుకాదు, అజితుడే అనిపించుకొన్నా రు. ఆయన శరద్‌పవార్‌కుఅన్నకొడుకు. అజిత్‌కు కూడా బాబాయే అంటే చాలా అభిమానమే. పవార్ అడుగుజాడల్లో నడిచి అంతవాడు కావాలనుకొన్నారు. పవార్ కుమార్తె చాలాకాలం సింగపూర్‌లోనే ఉండడంతో ఆమె భారత్ రాజకీయాల్లోకి రాకపోవచ్చనీ, ఎన్సీపిలోశరద్‌తర్వాత తానేకింగ్ అనీ అజిత్ భావించారు. అది సహజమే కూడా. కానీ ఆమె దేశంలోకివచ్చి, రాజకీయ ప్రవేశం కూడా చేసినతర్వాత 'సుప్రియ రాష్ట్ర రాజకీయాల్లోకి రాదు, ఎంపిగానే ఉంటుం'దని పవార్ చెప్పడంతో తనకుదక్కగల రాజ మకుటానికి ఇబ్బంది ఏమీ ఉండదని అజిత్ భావిం చారు. కానీ దాదాపు రెండేళ్ల నుంచి సుప్రియ శరద్ పవార్ కుమార్తె హోదాలో, ఎంపిహోదాలో రాష్ట్రంలో కూడా నెమ్మదిగా కీలక పాత్ర పోషిస్తుండడంతో తన భవిష్యత్తు గురించి అజిత్ ఆలోచించడం ప్రారంభించారు. పవార్ ఎప్పటికప్పుడు భరోసా ఇస్తున్నా అజిత్‌కు అనుమానంగానే ఉంది. తాను పార్టీ అధ్యక్షు డైతే కుమారుడు పార్థుకు కూడా పార్టీలో సముచిత స్థానం ఇచ్చి తనస్థానం పదిలం చేసుకోవాలని అజిత్ భావించారుగానీ, కిందటి నెల సుప్రియకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవి ఇచ్చేయడంతో అజిత్ నీరుగారిపోయారు. పైకి గంభీరంగా మాట్లాడుతున్నా, ఇక తిరుగుబాటు చేయకతప్పదనేనిర్ణయానికి వచ్చేశారు. సరిగ్గా ఆ సమయానికి ప్రభుత్వంలో కూడా 'అవసరం' కనిపించింది. అజిత్ గ్రూపుపై వలవిసిరిన బిజెపికి తేలిక గానే ఫలితం లభించింది. అజిత్‌కుకూడా గట్టిఆసరా దొరికినట్లయింది. అందుకే హఠాత్తుగా తన వర్గం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను వెంటబెట్టుకొని ఆలస్యం చేయకుండా శివసేన-షిండే, బిజెపి కూటమిలోకి దూకేశారు. అక్కడ షిండే గ్రూపు ప్రస్తుతంప్రమాదానికి దగ్గరలోఉంది. ఆ గ్రూపు ఎమ్మెల్యేలపై ఏక్షణంలోనైనా అనర్హత వేటుపడవచ్చు. అది జరిగితే ప్రభుత్వం పడిపోకుండా కాపుకాయడానికి వారికి అజిత్ గ్రూపు అవసరం ఏర్పడింది. ఆ గ్రూపు గాలానికి చిక్కగానే మంత్రి పదవులిచ్చేసి రాచమర్యాదలు చేశారు. ఇక శరద్‌పవార్ వైపు ఉన్నది ఓ డజనుమంది ఎమ్మెల్యేలే అని వినిపి స్తోంది. అయినా తన గాంభీర్యంతగ్గకుండా 'నేనేఎన్సీపి అధ్యక్షుడిని. అజిత్ గ్రూపు బహిష్కరిస్తా' అంటున్నారు. అసలు శరద్‌కు ఇదంతా తెలియకుండానే జరుగుతున్నదా? అని ప్రశ్నిస్తున్నవారు కూడాఉన్నారు. ఇడి వలలో చిక్కకుండా ఉండేందుకు ఆయన రెండేళ్లుగా బిజెపివైపు మొగ్గుచూపుతున్నారనీ, అంతటి 'పెద్ద మనిషి' బిజెపిలో చేరడంభావ్యం కాదుగనుక, అజిత్‌కు ఓ మూడు డజన్ల మంది ఎమ్మెల్యేలను కూడా ఇచ్చి ఎన్డీయేలోకి పంపారనిభావిస్తున్నవారు కూడాఉన్నారు. నిజం ఏమిటో మరికొద్దిరోజులలోతెలుస్తుంది. అజిత్ సిఎం కూడా అవుతారనీ, ఆయన కల కూడా అదే గనుక కొద్దిరోజులలోనే ఆ ముచ్చటా తీరుతుం దనీ అంటున్నారు. అదికూడా జరిగితే ఈ మొత్తం వ్యూహంలో పవార్‌పాత్రలేదని కూడా చెప్పలేం. చూడాలి. ●

# ఎన్నికల బరిలోకి కంప్యూటర్ ఇంజినీర్

మెక్సికో

**గన్ని మోహన్**

లాటిన్ అమెరికా దేశం, ఉత్తరఅమెరికా దేశాల్లో భాగంగా ఉన్న మెక్సికో ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు సమాయత్తం అవుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెజ్ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రెడార్ పదవీ కాలం పూర్తి కావస్తుండటంతో ఇపుడు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఒక పారిశ్రామిక వేత్త, కంప్యూటర్ ఇంజనీర్ అధ్యక్షపదవి రేసులోకి వచ్చింది. మెక్సికో చరిత్రలోనే మొదటిసారిగా ఇపుడు దేశ ప్రథమ మహిళగా ఎన్నికయ్యేందుకు తానుసైతం పోటీలో ఉన్నట్లు గ్జోచిట్ల గాల్వెజ్ ప్రకటించింది. ప్రస్తుతం ప్రతిపక్ష సెనేటర్‌గా ఉన్న గాల్వెజ్ మెక్సికో మూలాలున్న మహిళగా వివిధ కార్యక్రమాల్లో పేరు గాంచింది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికలకుగాను ఈ 60యేళ్ల కంప్యూటర్ ఇంజినీర్, టెక్నాలజీ కంపెనీ యజమాని ఇపుడు వార్తల్లోకి వచ్చింది. మెక్సికో మొత్తంగా ఇపుడు ఈమె పేరు మారుమోగుతోంది. అధికారపార్టీని ఓడించేందుకు ఆమెకు అన్ని అర్హతలు సామర్థ్యం ఉందని ప్రతిపక్షం భావిస్తోంది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో గాల్వెజ్‌కనుక గెలిస్తే లాటిన్ అమెరికా దేశంలో మొదటిసారి మహిళ దేశ అధ్యక్షపదవిని చేపట్టిన రికార్డును గాల్వెజ్ సాధిస్తుంది. ఆమెకున్న తెరవెనుక నేపథ్యమే ఆమెపేరును ప్రతిపక్షం వెలుగులోకి తెచ్చిందని మెక్సికో అధికారపక్ష నేతలు పేర్కొంటున్నారు. సాధారణ మెక్సికన్లపై సామాన్య, మధ్యతరగతిపై ప్రస్తుత అధ్యక్షుడు ఎంత మాత్రం ఫోకస్ పెట్టలేదన్నది ప్రతిపక్ష సభ్యులవాదన. సంపన్నులు, వర్ణవివక్ష, శ్వేతజాతి టైకూన్ల వంటి వారికి మాత్రమే ఎక్కువప్రాధాన్యత లభించిందని అందువల్లనే ఈసారి లోపెజ్ ఒబ్రెడార్‌కు ఎన్నికల్లో వ్యతిరేకత పెరుగుతుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. ప్రస్తుతం ఆమె కన్సర్వేటివ్ ప్రతిపక్షం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఆమె అబార్షన్ హక్కులకు మద్దతిచ్చారు. ఎల్జీబిటిక్యూ హక్కులు, అధ్యక్షుడి సాంఘిక సంక్షేమ పథకాలు సైతం అమలు చేయాల్సి న అవసరం ఉందంటూ ఆమె గళమెత్తి పార్లమెంటులో తన వాణిని సమర్థవంతంగా వినిపించారు. ప్రస్తుతం ప్రజల్లో ఉన్న ఆదరణను చూస్తే అధ్యక్షుడు లోపెజ్ఒబ్రెడార్‌కు 68శాతంరేటింగ్ లభిస్తోంది. ఎలాంటి ప్రయోజనాలు పొందలేని మెక్సికన్లను దగ్గరుకు తీసుకునేందుకు ఇపుడు లోపెజ్ చేస్తున్న ప్రణాళికలే రేటింగ్‌పెరగడానికి దోహదంచేసాయి. ఆరేళ్ల కాలపరిమితి తర్వాత వామపక్ష కూటమి ఏకస్వామ్య విధానాలున్న అధ్యక్షుడి స్థానంలో మరొకరికి ప్రాధాన్యతనిస్తేనే మెక్సికో అన్నిరంగాల అభివృద్ధికి దోహదంచేసినట్లవుతుందని అక్కడిప్రజలు కూడా భావిస్తున్నారు. అందువల్లనే కంప్యూటర్ ఇంజినీర్ మహిళ గాల్వెజ్ ఈ అధ్యక్షపదవికి రేసులోకి వచ్చారు. అంతేకాకుండా ఎన్నికలకుముందు తన అభ్యర్థిత్వం రిజిస్ట్రేషన్‌కు ఆమె ఎంతోనిరాడంబరంగా ఒక సైకిల్‌పై వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటే ప్రజల్లోకి వెళ్లేందుకు అవసరమైన ఆకర్షణీయ మార్గాలన్నింటిపైనా ఆమెకు అవగాహన ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ప్రస్తుత మూడుపార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో ఆమెప్రధాన ప్రత్యర్థి వృద్ధ చట్టసభ ప్రతినిధి శాంటియాగో క్రీల్. ఇపుడున్న మెక్సికో రాజకీయ వాతావరణంలో ప్రస్తుత అధ్యక్షుడు ఇప్పటికే ప్రత్యర్థులపై విమర్శల బాణాలు సంధించడం ప్రారంభించారు. గాల్వెజ్‌ను ఒక మాఫియాగా అభివర్ణించడం ప్రారంభించి ఆదిలోనే విమర్శల పాలయ్యారు. ఒక మహిళ, వాణిజ్యవేత్తపై ఇలాంటి విమర్శలు చేయడం చూస్తుంటే లోపెజ్ఒబ్రెడార్‌కు ఓటమి భయం మొదలయిందని తెలుస్తోందని విపక్షాలు ధనుమాడుతున్నాయి. లాటిన్ అమెరికా దేశాల్లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా ఉన్న మెక్సికో అమెరికాతో సరిహద్దులు పంచుకుంటున్నది. డ్రగ్స్ మాఫియా మూలాలు కూడా ఇక్కడే ఎక్కువ. తరచూ తుపాకుల మోతలతో దద్దరిల్లే సరిహద్దుప్రాంతంలో అమెరికా నిత్యం మెక్సికోనుంచి వస్తున్న అక్రమ వలసలపై పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు చేస్తోంది. మెక్సికోకు చుట్టూ కూడా అమెరికాలోని కాలిఫోర్నియా, ఆరిజోనా, న్యూమెక్సికో, టెక్సాస్‌లు సరిహద్దును కలిగి ఉన్నాయి. మొత్తం మూడుదేశాలతో సరిహద్దు ఉన్నప్పటికీ అత్యధికంగా అమెరికాతోనే 3141 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉండటంతో మెక్సికో ఎన్నికల్లో అమెరికా ప్రభావం కూడా భారీగా ఉంటుందనడంలో సందేహంలేదు. ప్రపంచ ఆర్థిక వేదిక అధ్యయనంలోనే గాల్వెజ్‌ను భవిష్యత్తు వంద మంది వాణిజ్య, పారిశ్రామిక వేత్తల్లో ఒకరిగా గుర్తించింది. ఎలాంటి సమస్యపైన అయినా సరే నిష్కర్షగా మాట్లాడే గాల్వెజ్‌కు ప్రజల్లో కూడా ఇప్పటినుంచే ఆదరణ పెరుగుతోందని అక్కడ పత్రికలే ఘోషిస్తున్నాయి. 2000 సంవత్సరం నుంచి రాజకీయంగా కెరీర్‌ప్రారంభించిన గాల్వెజ్ వెనుదిరిగి చూడలేదు. మెక్సికో సిటీకి మూడేళ్లపాటు మేయర్‌గా పనిచేసిన ఆమెకు క్రియాశీల రాజకీయాల్లో ఆరితేరిన అనుభవం ఉన్నదృష్ట్యా ఇపుడు మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు మెక్సికోప్రజలు ఆసక్తి చూపిస్తున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రెడార్‌పై ఇప్పటికే విమర్శలు సంధించారు. తనపై అనుకోని విధంగా అప్రజాస్వామిక విమర్శలు సంధిస్తున్నాడని అయినా తనను గౌరవిస్తే చాలని, ముందు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలంటూ గాల్వెజ్ తన రాజకీయ ప్రచారం షురూ చేసింది. ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు రిజిస్ట్రేషన్‌ప్రక్రియ మాత్రమే ముగిసింది. తదనంతరం ఇక ప్రచారంలో ఇరువురునేతలు పోటాపోటీగా కత్తులు దూసేందుకు తమతమ అస్త్రశస్త్రాలను సిద్ధంచేసుకుంటున్నారు. ఎన్నికల్లో కనుక గాల్వెజ్ గెలుపు ఖాయం అయితే మెక్సికో చరిత్రలోనే మొదటిసారి ఒక మహిళ లాటిన్ అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినట్లవుతుంది. ●



గ్జోచిట్ల గాల్వెజ్

# ఆధునిక నాగరికత నేర్పిన అవలక్షణమే మద్యపానం!



సుంకవల్లి సత్తిరాజు

మంచి కంటే చెడుకు ఆకర్షణ ఎక్కువ. వ్యసనాలకు దూరంగా ఉంటూ సక్రమమైన పద్ధతిలో జీవించమని ఉద్బోధిస్తే అది ఎవరికీ నచ్చదు. చెడును ఆస్వాదిస్తూ, జీవితాలను ఆర్థికంగానూ, ఆరోగ్య పరంగానూ నాశనం చేసుకుంటూ రేపటి సంగతి మనకెందుకులే ఈ రోజు ఆనందంగా బతికేద్దాం అనే తాత్కాలిక మానసికానందం కోసం వ్యసనాల్లో మునిగి తేలుతూ ఆ వ్యసనాలలోనే సుఖాలను అన్వేషించే నూతన తరం రూపొందింది. వ్యసనాలతో యువత నాశనమైపోతున్నది. జూద క్రీడతోపాటు మద్యం కూడా అతిపెద్ద వ్యసనంగా జనబాహుళ్యంలోకి చొచ్చుకువచ్చింది. మాదకద్రవ్యాలు కూడా అందుబాటులోకి రావడం అత్యంత ఆందోళనకరం. తాగుడు అనే ఒక అలవాటు పలురకాలుగా రూపాంతరం చెంది, పాశ్చాత్య నాగరిక భాషలో 'ఆల్కహాలిజం'గా స్థిరపడింది. దీనినే స్థూలంగా మద్యంపానం అంటారు. మన ప్రాచీన గ్రంథాల్లోను, చరిత్రలోను మద్యం గురించిన ప్రస్తావన గమనించవచ్చు. ప్రాచీన సంస్కృతికి, సమాజానికి మద్యానికి మధ్య అవినాభావ సంబంధమున్న మాట వాస్తవం. సురాపానం దానవ సంస్కృతిలో ఒక భాగంగా మారి, అదొక వ్యసనంలా తయారై, దేవదానవ సంగ్రామంలో అసురుల పతనానికి దారితీసింది. మద్యంమత్తులో పడి, పరాక్రమవంతులైన దానవులు పరాజితులుగా మారిన సంఘటనలు మత్తుకు దూరంగా ఉండవలసిన బాధ్యతను, నీతిని మనకు చాటిచెబుతున్నాయి. మానవ మస్తిష్కాన్ని చల్లబరిచి, శారీరక అలసటనుదూరం చేసి, మరుసటి రోజు పనులకు బలాన్ని చేకూర్చే సహజ సిద్ధమైన ప్రక్రియ నిద్ర. శారీరక శ్రమ చేసిన వారికి ఎలాంటి ఔషధాల సహాయం లేకుండా హాయిగా నిద్రపడుతుంది. మానసికంగా నలిగిపోయి, జీవితంలో అలసిపోయి, ప్రశాంతత కోల్పోయి, నిద్ర కూడా కరవైన వారు గతంలో అరుదుగా మద్యాన్ని ఆశ్రయించే వారు. 'కల్లు' మత్తును కలిగించే సహజసిద్ధమైన హానిరహిత పానీయంగా మన పూర్వీకుల కాలం నుండి ప్రతీతి. కల్లుగీత ఒక వృత్తిగా ఈనాటికీ కొనసాగుతున్నది. సారా కూడా ఒకప్పుడు హానిరహితంగా ఉండేది. దురదృష్టవశాత్తూ 'సారా' కూడా నేడొక పెద్ద వ్యాపార సామ్రాజ్యంగా మారింది. విపరీతమైన కల్తీ కారకాలతో నింపబడి, ప్రాణాలకు ప్రమాదంగా తయారైనది. నీరు, యూరియా, అమ్మోనియా, బ్యాటరీపొడి, కుళ్లిన పళ్లు, నల్లబెల్లం, ఇతర పదార్థాలతో సారా తయారు చేసి, చౌక ధరతో ప్రజలకు అందుబాటులో ఉంచడంవలన ఎక్కువమంది ప్రజలు సారా లేదా గుడుంబాకు అలవాటుపడుతున్నారు. హానికారకమైన రసాయనాలు సారాలో చేరడంవలన అనేక మంది మృత్యువాతపడుతున్నారు. ఆల్కహాల్ మత్తును కలిగించే ఒక గమ్మత్తయిన పానీయం. ఆల్కహాలిజం ఒక అనారోగ్యకరమైన వ్యసనం. ప్రపంచంలో కొన్ని దేశాల ప్రజలకు అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి మద్యాన్ని సేవించడం అలవాటుగా మారింది. అలాంటి దేశాలను చూసి మనం కూడా మద్యపానాన్ని ఒక ట్రెండ్‌గా మార్చుకోవడం దురదృష్టకరం. కాలప్రవాహంలో ఎన్నెన్నో కొత్త మార్పులు వచ్చాయి. ముమ్ముందు మరిన్ని మార్పులతో కొత్తప్రపంచం మన ముంగిటకు రానున్నమాట వాస్తవం. కాలానికి అనుగుణంగా మనం కూడా మారడం సహజం. అయితే ఈ మార్పు సక్రమంగా సజావుగా ఉండాలి. కాలప్రవహంలో ఎన్నో సంస్కృతులు, అలవాట్లు, వ్యసనాలు కొట్టుకువస్తుంటాయి. చెడును వదిలేసి మంచిని స్వీకరించి, విజ్ఞతతో ప్రవర్తించి, దేశ భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని, నిర్మాణాత్మక ఆలోచనలతో సహేతుకమైన మార్పును స్వీకరించి ముందుకు సాగడం మనకర్తవ్యం. భారతీయ సంస్కృతిలో పాశ్చాత్యనాగరికత విస్తృతంగా పెనవేసుకుపోయింది. ఇదే సందర్భంలో పాశ్చాత్య నాగరికతా ప్రవాహంలో భారతీయ విలువలు కూడా కొట్టుకుపోతున్నాయి. మంచి జీవన శైలిని, ఆహారపుఅలవాట్లను మనం కూడా వదిలేసాం. ఆధునికత్వం పెరుగుతున్నది. ఇదే సందర్భంలో విదేశీవ్యసనాలు కూడా స్వదేశంలో ఒక నాగరికతలా, ఆధునికతలా వచ్చి చేరాయి. ఈ నేపథ్యంలో మనదేశంలో మద్యం సేవించడం ఒక ఫ్యాషన్‌గా మారి, చివరికి మానుకోలేని వ్యసనంగా రూపాంతరం చెందింది. మద్యం వలన దేశ నిర్మాణంలో కీలకభూమిక పోషించవలసిన యువతరం శక్తి సన్నగిల్లుతున్నది. మద్యాన్ని ఏరూపంలో సేవించినా అది వ్యక్తిగత నష్టంతో



పాటు, కుటుంబాలకు, సమాజానికి ప్రమాదకరంగా మారుతున్నది. సరదాకోసమో, స్నేహితుల బలవంతం వల్లనో చిన్న మోతాదులో చిన్నఅలవాటుగా మొదలై అదొక పెద్ద వ్యసనమై మానసిక, బలహీనతగా మారి, మెదడును విధ్వంసం చేసి, శరీరాన్ని ఛిద్రం చేసి, చావును తుది బహుమతిగా అందిస్తున్నది. 'ఆల్కహాల్ సేవించడం సమాజాన్నితిరోగామి పథంలో నడిపించడమే. ఎన్నో కుటుంబాలు మద్యం మహమ్మారికి సర్వనాశనమైపోతున్నాయి. పగలంతా కాయకష్టం చేసి చిందించిన చెమట చుక్కల ప్రతిఫలమంతా పొద్దుపోయే సరికి మద్యం దుకాణాల్లో నోట్ల కట్టల రూపంలో నింపబడుతున్నది. తాగిన మత్తులో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. తప్పతాగి మద్యంమత్తులో అసభ్యంగా ప్రవర్తిస్తూ, రోడ్లపైపడి దొర్లడం, తోటివారికి ఇబ్బంది కలిగించడం వంటి ఒక మానసిక రుగ్మతలకు మద్యం ఒక కారణంగా మారింది. మద్యం తాగి కుటుంబంలోని భార్యాబిడ్డలను శారీరకంగా, మానసికంగా వేధించి చిత్రహింసలు పెట్టడం, నరకాన్ని చవిచూపించడం మద్యపాన ప్రియుల దానవత్వ లక్షణాలకు నిదర్శనం. స్త్రీలను హింసించి కుటుంబాల ఆర్థిక స్థితిని చిన్నాభిన్నం చేయడం తాచెడిన కోతి వనమంతా చెరిపిన చందంగా తాము చెడిపోవడమే కాకుండా ఇతరులను చెడగొట్టిమద్యం మత్తులోకి దింపి తాము ప్రశాంతతను కోల్పోయి ఇతరులకు మానసిక ప్రశాంతత లేకుండాచేయడం క్షంతవ్యమా? మద్యం మత్తులో పడి ఇల్లూ, ఒళ్లూ గుల్ల చేసుకొని కుటుంబ సభ్యులనుకూడా రోడ్డుకీడ్చడం మానవత్వమా? కుటుంబ బాధ్యతలు భుజాన వేసుకొని పెద్ద దిక్కుగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమపౌరులను అందించవలసిన పెద్దలు మద్యానికి దాసోహమై, తమ బాధ్యతను విస్మరించి, వారిముందే మద్యాన్ని సేవిస్తూ, అసభ్యంగా ప్రవర్తించడం వలన పిల్లలు కూడా చిన్న వయసులోనే మద్యపానానికి అలవాటుపడి భ్రష్టులుగా మారిపోతున్నారు. మద్యం దొరక్కపోతే నాటుసారావైపు దృష్టి మరల్చి భయంకరమైన విషపదార్థాలతో నిండిన సారాతాగి మరణించడం, మానసిక రుగ్మతలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం సమాజవికాసమా? వినాశనమా? ఆల్కహాల్ వినియోగం నేటి ప్రపంచంలో విస్తృతంగా ఉంది. భారతదేశంలో మద్యాన్ని నిషేధించాలన్న డిమాండ్ స్వాతంత్ర్య పోరాట కాలంలోనే మొదలైంది. 1977లో అప్పటి ప్రధాని మొరార్జీదేశాయ్ నాయకత్వంలోని జనతాప్రభుత్వం మద్యనిషేధానికి ప్రయత్నం చేసింది. జాతీయ మద్యపాన నిషేధానికై విధివిధానాలు రూపొందించింది. ఆ సమయంలో జనతాపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మద్యనిషేధం కొంతమేరకు అమలైంది. లక్షద్వీప్, గుజరాత్, బీహార్, నాగాలాండ్, మిజోరాం లాంటి రాష్ట్రాలుసంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలు పాక్షిక నిషేధ చట్టాలను తీసుకువచ్చాయి. కొన్ని సందర్భాల్లో చట్టాలను సడలించాయి. హర్యానా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మద్యనిషేధ చట్టాన్ని తీసుకువచ్చి అమలుచేయలేక ఉపసంహారించుకున్నాయి. 1991సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో దూబగుంటకు చెందిన రోశమ్మ మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఒకేఒక మహిళ పట్టుదలతో ఆ గ్రామంలో మొదలైన మద్యపాన నిషేధ ఉద్యమం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా ఉవ్వెత్తున లేచి 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధానికి దారితీసింది. అయితే కల్తీసారా విచ్చలవిడిగా తయారు కావడం, ఇతరరాష్ట్రాల నుండి మద్యం అక్రమంగా రాష్ట్రానికి రావడంతోపాటు పలు ఆకస్మిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో మద్యనిషేధం చివరకు ఎత్తివేయబడింది. గాంధీ పుట్టినరాష్ట్రం కాబట్టి గుజరాత్‌లో మద్యనిషేధం తప్పనిసరిగా అమలు చేస్తున్నారు. ఇక బీహార్‌లో 2016 ఏప్రిల్ 5నుంచి నిషేధం అమలవుతోంది. నాగాలాండ్, మిజోరం, లక్షద్వీప్‌లో కూడా మద్యనిషేధం ఉన్నాఅమలుతీరు ఆశాజనకంగా లేదు. మద్యనిషేధం వల్లప్రభుత్వాల ఆదాయం తగ్గినా కుటుంబాల ఆదాయం పెరుగుతుంది. జీవనప్రమాణాల స్థాయి పెరుగుతుంది. ఎక్కడైతే మానవమేధస్సును మత్తుఆవహిస్తుందో అక్కడఅభివృద్ధికి ఆస్కారముండదు. భవిష్యత్తుకు చోటుండదు. పొరపాటో, గ్రహపాటో తెలియని సందిగ్ధంలో ఆవహించి అలవాటు వ్యసనంగా మారితే మానవ మస్తిష్కాన్ని వశపరుచుకుని మన ఆలోచనా విధానాన్ని తప్పుదారి వైపుమళ్లిస్తే సమాజం వినాశనంవైపు పయనిస్తుంది. మద్యం సమాజానికి పెనుశాపం. మద్యం మత్తును వదిలించుకుంటేనే సమాజం సుఖశాంతులతో వర్ధిల్లగలదు. ●




# దండయాత్రకు 500 రోజులు

## ఉక్రెయిన్‌పై రష్యా మారణహోమం

## లక్షలకోట్ల డాలర్ల ఆస్తి నష్టం, లక్షల్లో నిరాశ్రయులు

**క్యీవ్,జులై 8:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి 500 రోజులు పూర్తికావచ్చింది. గత ఏడాది ఫిబ్రవరి 24 వతేదీ ప్రత్యేక సైనిక చర్య పేరిట మాస్కో ఉక్రెయిన్‌పై దాడులుప్రారంభించింది. ఇప్పటికీ యుద్ధం జరుగుతూనే ఉంది. ముగింపుదిశగా ఎటువంటి సంకేతాలు లేవు. మరోవైపు రష్యా సేనలు భీకర దాడులతో ఉక్రెయిన్‌లో ఆస్తి, ప్రాణనష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. మొదట్లో మాస్కో దూకుడుకనబరిచినా తర్వాత క్యీవ్‌సైతం పశ్చిమదేశాల ఆయుధ సాయంతో ఎదురుదాడులకు దిగుతోంది. ఈ క్రమంలోనే ఈ యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో ఇప్పటివరకూ తొమ్మిదివేలమందికిపైగా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్య సమితి తాజాగా నివేదిక ప్రకటించింది. మృతుల్లో 500 మంది చిన్నారులు కూడా ఉన్నారని, ఉక్రెయిన్‌లో సమితి మానవహక్కుల పర్యవేక్షణ మిషన్ తెలిపింది. వాస్తవానికి ఈసంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుందని వెల్లడించింది. యుద్ధంలో పౌరమరణాలను తీవ్రంగా ఖండించింది. 2022తో పోలిస్తే ఈ ఏడాది మృతులసంఖ్య సగటు తక్కువగా ఉన్నప్పటికీ మే,జూన్‌నెలల్లో మళ్లీపెరిగాని సమితి వెల్లడించింది. ఈ యుద్ధంలో ఇరువైపులా వేలాదిమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్యపై అటు రష్యాగాని, ఇటు ఉక్రెయిన్‌కానీ నిర్దిష్టమైన ప్రకటన చేయలేదు. అయితే జులై ఏడునాటికి 2.32 లక్షలమంది రష్యన్‌సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ రక్షణశాఖ ప్రకటించింది. మరోవైపు 63 లక్షలమంది ఉక్రెనియన్లు శరణార్థులుగా మారినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. 60 లక్షలమంది నిరాశ్రయులయ్యారని వివరించింది.ప్రస్తుతం ఉక్రెయిన్‌భూభాగంలో దాదాపు 17శాతం వరకూ రష్యా ఆక్రమణలో ఉన్నట్లు అంచనావేసింది. అమెరికా నాయకత్వంలోని నాటోకూటమి తూర్పువైపుగా విస్తరణను వ్యతిరేకిస్తున్న రష్యా అధినేత పుతిన్ ఉక్రెయిన్‌ను అందులోచేర్చుకునే ప్రయత్నాన్ని నిలువరించే క్రమంలో ఆదేశంపై సైనికచర్య ప్రారంభించారు. పేరు రష్యా ఉక్రెయిన్ యుద్ధమే అయినా ప్రస్తుతం నాటో రష్యాలమధ్య ప్రఛన్న యుద్ధంలా తయారైంది. రష్యాపై ఎదురుదాడులకు వీలుగా పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌కు భారీ ఎత్తున ఆయుధ సాయం అందిస్తున్నాయి. తాజాగా అమెరికా క్లస్టర్ బాంబులను అందచేస్తామని ప్రకటించింది.

## మా నిర్ణయం సరైనదే..సమర్థించుకున్న బైడెన్



**వాషింగ్టన్, జులై 8:** ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలుపెట్టి 500 రోజులవుతోంది. మొదట్లో తీవ్రంగా నష్టపోయిన ఉక్రెయిన్, పశ్చిమ దేశాల ఆయుధ సాయంతో క్రమంగా మాస్కోపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా కీలక ప్రకటన చేసింది. అత్యంత ప్రమాదకర 'క్లస్టర్ బాంబు'లను అందచేయాలని నిర్ణయించింది. భారీ పౌరనష్టం కలిగించే ఈ ఆయుధాల సరఫరాపై మానవ హక్కుల సంఘాల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నప్పటికీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఉక్రెయిన్ వద్ద ఆయుధ నిల్వలు నిండుకుంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బైడెన్ వెల్లడించారు. ఈ కఠిన నిర్ణయాన్ని తీసుకునేందుకు తనకు సమయం పట్టిందని పేర్కొంటూ, దీనిపై మిత్రదేశాలతోనూ సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. మరోవైపు అమెరికా జాతీయ భద్రత సలహాదారు జేక్ సలీవాన్ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ, క్లస్టర్ బాంబుల తీవ్రత గురించి తమకు తెలుసని, అందుకే వీలైనంత కాలం ఈ నిర్ణయాన్ని వాయిదా వేశామన్నారు. అయితే ఉక్రెయిన్ వద్ద ఆయుధ సామగ్రి అయిపోతోందని, యుద్ధ సమయంలో ఆ దేశాన్ని ఆయుధాలు లేని నిస్సహాయ స్థితిలో వదిలేయలేమని చెప్పారు. అమెరికా నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమయోచిత చర్యగా పేర్కొనగా, రష్యా మాత్రం ఖండించింది. అమెరికా తీసుకున్న తప్పుడు నిర్ణయం కారణంగా, ఇప్పుడు అమాయక పౌరుల ప్రాణాలకు యేళ్ల తరబడి ముప్పు పొంది ఉంటుందని రష్యా విమర్శించింది. ఇదిలా ఉండగా, ఈ యుద్ధంలో రష్యా ఇప్పటికే క్లస్టర్ బాంబులను ఉపయోగిస్తోన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం విదితమే.

## వలసల ఎఫెక్ట్..కుప్పకూలిన డచ్ ప్రభుత్వం



**అమెస్టర్‌డామ్, జులై 8:** వలసల సమస్య నెదర్లాండ్స్ ప్రధాని పీఠానికి ఎసరుతెచ్చింది. దానిపై సంకీర్ణ కూటమిలో సరిదిద్దుకోలేని స్థాయిలో విభేదాలు రావడంతో మార్ రుట్టే ప్రధానిగా రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను రాజు విల్లెమ్ అలెగ్జాండర్‌కు అందచేశారు. కూటమిలోని పార్టీలతో కలిసి ఒక ఒప్పందాన్ని రూపొందించడంలో విఫలమైనట్లు రుట్టే వెల్లడించారు. నెదర్లాండ్‌ను సుదీర్ఘంగా పాలించిన ఆయన, రాజకీయంగా అత్యంత అనుభవజ్ఞుడు. 2010లో రుట్టే తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది జనవరిలో ఆయన నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టింది. అయితే వలసలను నియంత్రించే విధానంపై అంగీకారం కుదరకపోవడంతో 18 నెలల్లోనే సంకీర్ణ ప్రభుత్వం గద్దె దిగింది. దీంతో ఈ యేడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. విదేశీ శరణార్థులతో వలసల శిబిరాలు కిక్కిరిసిపో యాయి. ఆ సమస్యకు నిర్మాణాత్మక పరిష్కారం చూపుతానని మార్క్ రుట్టే హామీ ఇచ్చారు. ఈ క్రమంలో యుద్ధ ప్రాంతాల నుంచి వచ్చే శరణా ర్థుల బంధువుల సంఖ్యనెలకు 200కు పరిమితం చేస్తానంటూ ఆయన ప్రతిపాదించడంతో అధికార కూటమిలో సంక్షోభం తలెత్తింది. దీనిని కూటమిలోని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది చివరకు ప్రధాని రాజీనామాకు దారితీసింది.


# కష్టకాలంలో భారత్ ఆపన్న హస్తం

## మరే ఇతర దేశం కూడా భారత్‌వలే ఆదుకోలేదు: శ్రీలంక స్పీకర్ అభయవర్ధనే



**కొలంబో,జులై 8:** తీవ్ర ఆర్థిక సంక్షోభంతో గత ఏడాది శ్రీలంక అతలాకుతలంఅయింది. నిత్యావసర వస్తువులతోపాటు గ్యాస్, డీజిల్, పెట్రోల్, ఔషధాల ధరలు విపరీతంగాపెరిగిపోయి ప్రజలచ జీవనం అత్యంత కష్టంగా మారింది. విసుగెత్తి పోయిన జనాలు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో శ్రీలంకకు భారత్ ఆపన్న హస్తం అందించింది. సుమారు 4 బిలియన్‌డాలర్లమేర ఆర్థిక తోడ్పాటుతోపాటు ఔషధసామగ్రి తదితరరూపాల్లో సాయం అందించింది. ఇదే విషయాన్ని శ్రీలంక పార్లమెంటు స్పీకర్ మహింద యాప అబేయవర్ధన తాజాగా గుర్తుచేసారు.కష్టకాలంలో భారత్ తమకు అండగా నిలిచిందని, లేనిపక్షంలో దేశంలో మరో రక్తపాతం జరిగి ఉండేదన్నారు. భారత్‌ను విశ్వసనీయ మిత్రదేశంగా అభివర్ణించారు. భారతీయ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలంబలోలో నిర్వహించిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ ఆర్థిక కష్టాల్లో ఉన్నపుడు భారత్ దన్నుగా నిలిచింది. సంక్షోభం మధ్యలో ఆరునెలలపాటు మనుగడ సాగించడానికి ఇది తోడ్పడింది. ఇపుడు కూడా రుణాల పునర్‌వ్యవస్థీకరణకు 12 ఏళ్లపాటు పొడిగించేందుకు సిద్ధంగా ఉందని విన్నాను. ఇది ఊహించలేదు. భారత్‌చేసిన విధంగా శ్రీలంకకు మరే ఇతర దేశంకూడా సాయం చేయలేదు. ఈ రెండుదేశాలమధ్య నాగరికత, సంస్కృతులమధ్య అనేక సారూప్యతలు ఉన్నాయి. మేం ఇబ్బందుల్లో ఉన్న ప్రతిసారి ఆదుకుంది. ఈ విషయంలో భారత్‌కు ప్రధానిమోడీకి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. శ్రీలంకకు భారత హైకమిషనర్ గోపాల్ బాగ్లే, శ్రీలంక పర్యాటక మంత్రి హారీన్‌ఫెర్నాండో తదితరులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు. ఇదిలా ఉంటే విదేశీ మారకనిల్వల కొరత కారణంగా 2022లో శ్రీలంక తీవ్ర ఆర్థిసంక్షోభంలో కూరుకుపోయింది. దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళనలకు దిగారు. ఈ పరిస్థితులకు అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్ష కారణమని నిరసనలు చేపట్టారు. ఈ పరిణామాల నడుమ గత మేనెలలో మహీంద రాజపక్స ప్రధాని పదవికి బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు అధ్యక్షుడిగా ఉన్న ఆయన సోదరుడు గోటబయ దేశం విడిచి పారిపోయారు. గడచిన రెండు దశాబ్దాలుగా శ్రీలంక రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించిన రాజపక్ష కుటుంబాన్ని అధికారం నుంచి తొలగించడానికి ఈసంక్షోభం కారణమైంది.

# బెంగాల్ ఎన్నికల్లో హింస



**12 మంది మృతి, పలు వురికి గాయాలు**

**కోల్‌కత్తా, జులై 8:** బెంగాల్‌ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకూ జరిగిన హింసలో 12 మంది చనిపోయినట్లు తేలింది. లెక్కకు మించిన సంఖ్యలో బలగాలను మొహరించారు. కేంద్ర పారామిలిటరీ, స్థానిక పోలీసులతోపాటు మరింత అదనపు బలగాలు మొహరించినా అల్లర్లు, హింస ఎక్కడా తగ్గలేదు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ముగ్గురు మృతిచెందారు. ఇతర పార్టీలకు చెందిన వారు,స్వతంత్ర అభ్యర్థి కూడా ఒకరు మృతిచెందారు.

శనివారం ఉదయం పశ్చిమబెంగాల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు పోలింగ్‌ప్రారంభం అయింది. కూచ్‌బెహార్ లోని ఒక పోలింగ్ కేంద్రాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. బ్యాలెట్‌పత్రాలను కాల్చి వేసారు. రాణి నగర్‌లో టిఎంసి, సిపిఎం కార్యకర్తలమధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. పలువురికి గాయాలయ్యాయి. డైమండ్ హార్బర్‌లోని ఒక పోలింగ్‌కేంద్రంలో పోలింగ్ మొదలుకాకముందే బ్యాలెట్ బాక్సుల్లో కొంతమంది ఓట్లువేసారని బిజెపి నేతలు ఆరోపించారు. 600 కంపెనీల కేంద్ర బలగాలు, 70వేలమంది రాష్ట్రపోలీసులు బందోబస్తు పర్యవేక్షించినా ఎన్నికల్లో హింస ఎక్కడా తగ్గలేదు. రాష్ట్రంలోని మొత్తం 73,887 పంచాయితీ స్థానాలకు శనివారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్‌ప్రారంభం అయింది. పంచాయితీ ఎన్నికల్లో మొత్తం 2.06 లక్షలమంది అభ్యర్థులు తమ భవిష్యత్తును తేల్చుకోనున్నారు. ఉదయం ఏడు గంటలనుంచే పోలింగ్‌కేంద్రాలవద్ద ఓటర్లు భారీగా లైన్లలో నిలిచారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈఎన్నికలను రాష్ట్రంలోని అన్ని పార్టీలు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2018లో జరిగిన బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 34శాతం సీట్లలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.మిగిలిన స్థానాల్లో 90శాతం విజయం సాధించింది. పోలింగ్‌రోజు రేజినగర్, తుఫాన్ గంజ్, ఖర్‌గ్రామ్ ప్రాంతాల్లో ఆశ్చర్యకరమైన సంఘటనలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో తమ పార్టీకి చెందినముగ్గురు కార్యకర్తలుప్రాణాలు కోల్పోయారని టిఎంసి మండిపడింది. దోమ్‌కోల్‌లో మరో ఇద్దరికి బుల్లెట్ గాయాల య్యాయి. శాంతిభద్రతలకోసం కేంద్ర బలగాలను మొహరించాలని బిజెపి, సిపిఎం కాంగ్రెస్‌పార్టీలు పెద్ద ఎత్తున డిమాండ్‌చేసాయని, ఇపుడు ఆ కేంద్ర బలగాలు ఏమయ్యాయనిటిఎంసి మండిపడింది. అదేవిధంగా జల్‌పాయ్‌గురిలో ఓ టిఎంసి అభ్యర్థిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేయగా ఆయన తీవ్రంగా గాయపడ్డారు. బిజెపి కార్యకర్తలే ఈ దాడిచేసారని టిఎంసి ఆరోపించింది. ఘర్షణల నేపథ్యంలో బెంగాల్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టంచేసినా హింసాత్మక సంఘటనలు భారీ ఎత్తున చోటుచేసుకున్నాయి. వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటు ఎన్నికలకోసం అన్ని రాజకీయ పార్టీలు వేటికవే తమ పట్టునునిరూపించు కునేందుకు ఈ ఎన్నికల్లో తాపత్రపడటంవల్లనే హింసాత్మక సంఘటనలు భారీగా చోటుచేసు కున్నట్లు తెలుస్తోంది. రెండు పోలింగ్‌కేంద్రాల్లో బ్యాలెట్ బాక్సులు ధ్వంసం అయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి పింటుసింగ్ కుమార్తెపై తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడిచేసారని ఆరోపణలు వచ్చాయి. ఆమె తలపై కాల్చినట్లు తేలింది. తారకేశ్వర్‌ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. టిఎంసినుంచి టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పింటూ పోటీచేసింది. ప్రస్తుతం ఆయన కుమార్తెకు కోల్‌కత్తా మెడికల్ కాలేజీలో చికిత్స అందిస్తున్నారు.

# అలిసిపోను..వెనకడుగు వేయను!




## మొరార్జీ ప్రధాని అయ్యేనాటికి వయసెంతో తెలుసా?

## అజిత్ వ్యాఖ్యలపై శరద్‌పవార్ ఘాటైన కౌంటర్

**ముంబయి, జులై 8:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఇపుడు ఎన్సీపీ కేంద్ర బిందువుగా మారింది. బాబాయిపై తిరుగుబాటుచేసిన అబ్బాయి అజిత్‌పవార్ డిప్యూటి సిఎం కావడంతోపాటు మరో ఎనిమిది మందికి కేబినెట్ మంత్రిపదవులు సాధించుకని ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంతో కలిసి నడిచారు. ఒకవిధంగా చెప్పాలంటే బిజెపికి అనుకూలంగా మారి పనిచేసినట్లయింది. దీనితో శరద్‌పవార్‌స్థాపించిన ఎన్సీపీకి నిలువునా చీలికలు వచ్చాయి. 83 ఏళ్లు వచ్చాయి. ఇక మీరు విశ్రాంతి తీసుకోండి.నాకు ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష, లక్ష్యం ఉన్నాయి. బిజెపిలో లాల్‌కృష్ణ అధ్వాని వంటి వారిని ఆదర్శంగా తీసుకోండి అంటూ బాబాయ్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించిన అజిత్‌ఫవార్‌కు శనివారం శరద్ పవార్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలు ఉన్నంతవరకూ తాను క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతానని స్పష్టంచేసారు. మొరార్జీదేశాయి ఏవయసులో ప్రధాని అయ్యా రో తెలుసా,నేను ప్రధాని లేక మంత్రిని కావాలను కోవడం లేదు. కానీ దేశ ప్రజలకు నాసేవలు అందించాలనే భావిస్తున్నాను. నేను ఇంకా వృద్ధుడిని కాలేదు. అని అజిత్‌కు కౌంటర్ ఇచ్చారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గతం లో పలికిన వ్యాఖ్యలు గుర్తు చేసారు. నేను అలి సిపోను. పదవీ విరమణ చేయను. నిత్యం జ్వలి స్తూనే ఉంటాను అని అన్నారు. నేను రాజకీ యాలనుంచి విశ్రాంతి తీసుకోవాలని చెప్పడానికి వాళ్లెవరు? నాకు ఇప్పటికీ పనిచేసే శక్తి ఉంది అని అన్నారు. అలిసిపోలేదు, వెను కడుగు వేయను అంటూ పవార్ తన అన్న కొడుక్కి తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.ఎన్సీపీ పార్టీ పగ్గాలు శరద్‌పవార్ తర్వాత అజిత్‌కే దక్కుతాయని అంతా భావించారు. కానీ సీనియర్‌పవార్ మాత్రం తనకుమార్తె సుప్రియా సూలేకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవిని కల్పించారు. దీని తర్వాతనే అజిత్ తనవర్గంతోకలిసి బిజెపి పంచన చేరారు. తాను శరద్‌పవార్ కుమారుడిని కాకపోవడం వల్లే తనను పక్కనపెట్టారంటూ అజిత్ వ్యాఖ్యలుచేసారు. దీనిపై ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదని నాకు కుటుంబ విషయాలు కుటుంబంబయట మాట్లాడటం ఇష్టం ఉండదని ఎన్సీపి అధినేత ఆమాటలపై స్పందించారు. అజిత్ ఫవార్‌కు ఉపముఖ్యమంత్రిగా, మంత్రిగా వివిధ పదవులు దక్కాయని,తన కుమార్తె సుప్రియా సూలేకు ఆ పదవులను ఎప్పుడూ కట్టబెట్టలేదన్నారు. ఆమెకు వాటిని పొందే అవకాశం ఉన్నా సరేదూరంగానే ఉన్నారని గుర్తుచేసారు. కేంద్రంలో మంత్రిపదవికి అవకాశం వచ్చినపుడు కూడా అదివేరేవారికే ఇచ్చామని తెలిపారు. ఇక తిరుగుబాటుచేసిననేతలందరిపైనా అనర్హత వేటు వేయాలనిడిమాండ్ చేస్తామని శరద్‌పవార్ చెప్పారు.

# కేదార్‌నాథ్‌లో ఇకపై మొబైల్స్ బంద్!



**డెహ్రాడూన్, జులై 8:** శివుని ద్వాదశజ్యోతిర్లింగాల్లో ఒక్కటైన కేదార్‌నాథ్ ఆలయ ప్రాంగణంలో ఇటీవల ఒక ప్రేమజంట ప్రపోజ్‌చేసుకున్న విడియోనెట్టింట వైరల్ అయింద.ఇ దీనిపై పలువురు తీవ్ర అభ్యంతరాలు తెలపడంతో కేదార్‌నాథ్ మందిర్ నిర్వాహకులు ఇకనుంచి ఆలయంలోనికి మొబైల్‌ఫోన్లను బంద్‌చేస్తున్నట్లుప్రకటించారు. ఇప్పటికే చాలా ఆలయాల్లో మొబైల్స్‌పై నిషేధం ఉంది. కేదార్‌నాథ్‌లోకూడా నిషేధించాలని కోరారు. ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. దీనిపై స్పందించిన ఆలయకమిటీ త్వరలో మొబైల్‌ఫోన్లను నిషేధిస్తామని ప్రకటించింది. సీనియర్‌పోలీస్ అధికారులకు లేఖరాసింది. భక్తులఫోన్లు భద్రపరిచేందుకు లాకర్‌రూమ్‌లు ఏర్పాటుచేస్తున్నామని, ఇకపై ఆలయ ప్రాం గణంలో ఎవరైనా రీల్స్‌చేసినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఇలాంటి విడియోలుచేయడంద్వారా భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆలయకమిటీ కార్యనిర్వహణ అధికారి రమేష్‌చంద్ర తివారి పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలోకి ఫోన్‌లు తీసుకురాకుండా గతంలో పలు చర్యలుచేపట్టినా అవి ఫలించలేదని ఆలయ అధికారి అజేంద్ర అజయ్ తెలిపారు.

సోషల్‌మీడియా ప్రభంజనంలో యువత అనేక రకాల విడియోలను చేస్తున్నారు. ఎక్కడ ఉన్నామన్న విష యాన్ని కూడా మరిచి రీల్స్‌చేస్తూ నెట్టింట వైరల్ చేస్తున్నారు. అందులోభాగంగానే కేదార్‌నాథ్‌మందిరంలో కూడా ఈ సంఘటన జరగడంతో అత్యంతపవిత్రమైన మందిరంలో ఇకపై ఇలాంటివి జరక్కూడదని చెక్‌పెడుతూ నిర్వాహకులు పోలీసులకు లేఖలురాసారు.

# వలపు వలలోపడి రహస్యాలు లీక్

## డిఆర్‌డిఒ సైంటిస్ట్ ప్రదీప్‌పై ఎటిఎస్ ఛార్జిషీట్



**న్యూఢిల్లీ, జులై 8:** పాకిస్తాన్ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ విసిరిన వలపు వలలోనికి డిఆర్‌డిఒ సైంటిస్ట్ వ్యూహాత్మకంగా ఇరుక్కున్నాడు. దేశ రక్షణకు సంబంధించిన అత్యంత రహస్య సమాచారాన్ని చేరవేసాడు.మహిళ మాటలకు ఆకర్షితుడై క్షిపణి వివరాలను అందించేసాడు. రక్షణ రంగానికి చెందిన అత్యంత రహస్యమైన క్షిపణి సమాచారం పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు ఆరోపనలపై డిఆర్‌డిఒ శాస్త్రవేత్త ప్రదీప్‌కురుల్కర్ అరెస్టు అయ్యారు. ఈ కేసులో తాజాగా మహారాష్ట్ర ఎటిఎస్ అభియోగపత్రం దాఖలుచేసింది ఇందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాక్ నిఘా ఏజెంట్ వలపు వలలో పడిన ఆయన ఆమెకు అత్యంత రహస్య విషయాలు పంపించినట్లు పోలీసులు తెలిపారు.ప్రదీప్ కురుల్కర్ మహారాష్ట్రలోని పూణెలోని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డిఆర్‌డిఒ ల్యాబ్‌డైరెక్టర్‌గాపనిచేస్తున్నారు. ఆయనకు గత ఏడాది జారాదాస్‌గుప్తా పేరుతో ఒక మహిళ పరిచయం అయింది. తానొక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని యుకెలో పనిచేస్తున్నట్లు చెప్పిన మహిళ తర్వాత ఆయనకు అశ్లీల విడియోలు మెసేజ్‌లు పంపించి ప్రదీప్‌ను స్నేహం ముగ్గులోకిదించింది. వీరిద్దరూ వాట్సాప్‌లో వాయిస్ వీడియో కాల్స్ చేసుకున్నారు. ఈక్రమంలోనే ఆమెకు ఆకర్షితుడయిన ప్రదీప్ భారత క్షిపణి వ్యవస్థకు చెందిన అత్యంత రహస్య సమాచారం రక్షణరంగ ప్రాజెక్టులగురించి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. డ్రోన్లు, క్షిపణులు, బ్రహ్మోస్, అగ్ని మిసైల్ లాంచర్లు, యుసివి, మిలిటరీ బ్రిగేడింగ్ సిస్టమ్ వంటి పలు రక్షణరంగ ప్రాజెక్టుల గురించి వీరిద్దరూ చాటింగ్‌చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి తన వ్యక్తిగత ఫోన్లో ఉన్న సమాచారాన్ని ప్రదీప్ అమెకు పంపినట్లు తెలిసింది. 2022 జూన్‌నుంచి డిసెంబరుమధ్య ఇద్దరూ చాటింగ్‌చేసినట్లు చార్జిషీట్‌లో వెల్లడించారు. ఆయన కార్యకలాపాలపై అనుమానం రావడంతో డిఆర్‌డిఒ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. నిర్ధారణకాగానే ఫిబ్రవరిలోప్రదీప్ జారా నంబరును బ్లాక్‌చేసినట్లు తేలింది. రహస్య సమాచారం ఎవ్వరికీ పంపించవద్దని ఆదేశాలున్నా ప్రదీప్ ఆవిషయాలను జారాతో చెప్పినట్లు ఎటిఎస్ అధికారులు గుర్తించారు. ఐపి అడ్రసుద్వారా ఆమె నంబరునుట్రేస్‌చేయగా పాకిస్థాన్‌నుంచి చాట్‌చేసినట్లు తేలింది. ఆమె పాక్‌నిఘా సంస్థకు చెందిన ఏజెంట్‌గా గుర్తించిన అధికారులు ఈ ఏడాది మే 3వ తేదీ ప్రనదీప్‌ను అరెస్టు చేసారు. ప్రస్తుతం ఆయన జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

# నిలిచిపోయిన అమర్‌నాథ్ యాత్ర..


## పంచతర్ణిలో చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు!



**జమ్మూకశ్మీర్, జులై 8:** భారీ వర్షాల కారణంగా వరుసగా రెండో రోజు అమర్‌నాథ్ యాత్ర నిలిచిపోయింది. జమ్మూ-శ్రీనగర్ హైవేపై కొండచరియలు విరిగిపోవడంతో పహల్గాం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తార్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతంలో దాదాపు 1500 మంది యాత్రికులు చిక్కుకుపోయారు. వీరిలో 200 మంది వరకు తెలుగు యాత్రికులు ఉన్నట్లు తెలిసింది. శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు రాంబన్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ నేపథ్యంలోనే అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. యాత్రికులు జమ్మూ నుంచి బయల్దేరకుండా నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటికే యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంప్‌ల్లోనే ఉంచినట్లు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం కూడా యాత్రను నిలిపివేశారు. దీంతో యాత్రికులను సమీపంలోని బేస్‌క్యాంప్‌లకు తరలించారు. శనివారం వారిని యాత్ర కొనసాగించొద్దని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం యాత్రికులంతా షెల్టర్ స్టేషన్లలో సురక్షితంగానే ఉన్నారని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. 62 రోజుల పాటు జరిగే వార్షిక అమర్‌నాథ్ యాత్రలో దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,888 మీటర్ల ఎత్తులో ఉండే మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు యాత్రికులు పోటెత్తుతారు. ఈ యేడాది కూడా జులై 1న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమవ్వగా, ఇప్పటివరకు 82వేల మందికి పైగా దర్శించుకున్నారు.

# కిడ్నాప్‌చేసి,చితకబాది, కాళ్లునాకించారు

## మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన



**గ్వాలియర్,జులై 8:** ఆదివాసీ యువకుడిపై ఒక వ్యక్తి మూత్రవిసర్జనకు పాల్ప డిన దారుణఘటన మరవకముందే మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన వెలుగు చూసింది. ఓ యువకుడిని కిడ్నాప్ చేసిన కొందరు వ్యక్తులు కదిలేకారులు ఆతడిని చితకబాదారు. అంతటితో ఆగకుండా ఆతడితో బలవంతంగా తమ పాదా లు నాకించి వికృతంగా వ్యవహరించారు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవడంతో పోలీసులు రంగప్రవేశంచేసారు. ఒక యువకుడిని బలవంతంగా కారులోకి ఎక్కించుకున్న కొందరు మార్గమ ధ్యంలో ఆతడిపైకి దాడికి పాల్పడినట్లు ఆ విడియోలో ఉంది. చెప్పులతో ఆతడి ముఖంపై తీవ్రంగా కొడుతూ అభ్యంతరకరంగా తిట్టారు. తర్వాత ఇద్దరు యువకులు ఆతడితో బలవంతంగా తమ పాదాలను నాకించారు. ఈ తతంగమంతా కారులో ఉన్న మరో వ్యక్తి విడియో తీసాడు. ఈ విడియోకాస్తా వివాదాస్పదంగా మారడంతోపోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మూడురోజుల క్రితం ఈఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు నిందితులందరూ గ్వాలియర్‌జిల్లాలోని దబ్రా ప్రాంతానికి చెందినవారని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదుమేరకు ఇద్దరు నిందితులను అరెస్టుచేశామని, మిగిలినవారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. అయితే నిందితులు ఆ యువకుడిపై ఎందుకు దాడిచేసారనేది మాత్రం పోలీసులు వెల్లడించలేదు. మధ్యప్రదేశ్‌లోని సిధిజిల్లాలో ఆదివాసీ యువకుడిపై ఒక వ్యక్తి మూత్రవిసర్జనచేసిన ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారంరేపింది.ఈ ఘటనను తీవ్రంగాపరి గణించిన సిఎం శివ రాజ్‌సింగ్‌చౌహాన్ బాధిత ఆదివాసి యువకుడిని తన ఇంటికి ఆహ్వానించి ఆతడి కాళ్లుకడిగి క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.

# రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలన్నది వైఎస్సార్ చివరి కోరిక

## ఘనంగా నివాళులర్పించిన సిఎల్‌పి నేత భట్టి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయలన్నది వైఎస్సార్ చివరి కోరికను నెరవేర్చడమే మనం వైఎస్సార్‌కు అర్పించే నివాళి అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చూపించిన మార్గంలో ఆయన వేసిన బాటలో కాంగ్రెస్ నాయకులు పని చేయాలన్నారు. శనివారం వైఎస్సార్ జయంతిని సందర్భంగా పంజగుట్ట సర్కిల్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు వేయడంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పూర్తిచేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్థితిగతులు అనుగుణంగా, భవిష్యత్తు తరాలకు బాటలు వేసిన గొప్పనాయకుడు వైఎస్ అన్నారు. ప్రజల గురించి ఆలోచించి రాజకీయాలకు అతీతంగా పనిచేసిన నాయకుడు అన్నారు. కెసిఆర్ కొత్తగా తీసుకుని వచ్చిన నాలుగు ప్రాజెక్టుల వల్ల ఇప్పటి వరకు ఎంత లబ్ధి జరిగిందన్నారు. ప్రజల కోసం పరిపాలన అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు.



శనివారం వైఎస్సార్ జయంతిని సందర్భంగా పంజగుట్ట సర్కిల్ వద్ద నివాళులర్పిస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

### గాంధీభవన్.. సిఎల్‌పి కార్యాలయంలో

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను గాంధీభవన్, సిఎల్‌పి కార్యాలయాల్లో నిర్వహించారు. సిఎల్‌పి కార్యాలయంలో జరిగిన కార్యాక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీఎంపి కెవిపి రాంచంద్రరావుతోపాటు పలువురు నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గాంధీభవన్‌లో కూడా వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పంజగుట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, పొన్నాల లక్ష్మయ్య, మల్లురవితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ధరణి పేరుతో భూకుంభకోణాలు

**అవకతవకలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు**

**సమాధానం చెప్పలేక రేవంత్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు**

**జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి**

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ధరణి పేరుతో భూ కుంభకోణాలు జరుగుతున్నాయని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవితో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏ సంస్కరణలు తీసుకునివచ్చినా బాధ్యతగా చట్టపరంగా భద్రత కల్పించే విధంగా ఉంటుందన్నారు. ధరణి రికార్డుల ప్రక్షాళనపైన గ్రామగ్రామాన తిరిగి హక్కుదారుల నుంచి చాలా విషయాలు సేకరించామన్నారు.

రేవంత్‌రెడ్డి ధరణి పేరుతో పెద్ద మాఫియా జరుగుతుందని లోతుగా విశ్లేషించిన తరువాత మాట్లాడారన్నారు. రాష్ట్రంలో ధరణి పేరుతో భూ కుంభకోణాలు జరుగుతున్నాయన్నారు. సిఎం కెసిఆర్ అవినీతి, ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఎస్ పక్కన పెట్టుకుని వేల కోట్ల రూపాయలను కాజేసారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు రైతులకు ఇచ్చిన భూములను గుంజుకుంటున్నారన్నారు.

రెవెన్యూలో అనుభవం ఉన్న వారి సలహాలు తీసుకుని భూ డిక్లరేసన్ తీసుకుని వచ్చామని అన్నారు. ఇప్పటి వరకు 75లక్షల రైతులకు మాత్రమే పట్టాపాసు బుక్కులు ఇచ్చారన్నారు. ఈ 75లక్షల రైతుల భూములు రాత్రికి రాత్రే మాయం కావోచ్చునన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ ఎత్తివేస్తారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ధరణి ఎత్తివేస్తే రైతు బంధు రాదని కెసిఆర్ తప్పుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. సమధానం చెప్పలేక రేవంత్‌రెడ్డిపై అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు. ధరణి పోర్టల్‌లో జరిగిన అవకతవకలు వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. ధరణి పోర్టల్‌లో జరిగిన అవకతవకల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితి నెలకొందన్నారు. భూములు సర్వే జరగకుండా పట్టాలు ఇచ్చే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత టైటిల్ గ్యారంటీ తీసుకువస్తామన్నారు. రైతుల హక్కుల కాపాడతామన్నారు. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ దొంగే దొంగా దొంగా అన్నట్లు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి టెక్నాలజీ కొత్త కాదన్నారు. టెక్నాలజీ ప్రైవేటు వ్యక్తుల దగ్గర పెట్టి కెసిఆర్ చేతుల్లోకి పెట్టుకున్నారన్నారు. అసైన్డ్ భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా ఇస్తున్నారన్నారు. పరిశ్రమలకు ప్రాజెక్టులను అసైన్డ్ భూముల వాడినట్లుగానే, దళితులకు గిరిజనలకు ఇస్తానన్న భూములను ఇవ్వాలన్నారు. ప్రభుత్వం గుంజుకుంటున్న పేద ప్రజల అసైన్డ్ భూములన్ని తిరిగి వాళ్లకు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.

# టెట్‌తోపాటు టిఆర్‌టి నిర్వహించాలి

**4 లక్షల మంది నిరుద్యోగుల ఎదురుచూపు**

**ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న బిఎడ్, డిఎడ్ అభ్యర్థులు**

**ఎన్నికల కోడ్ రాకముందే నోటిఫికేషన్‌ను జారీ చేయాలి**

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)తో పాటు టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ)ని నిర్వహించాలని ఉపాధ్యాయ కోర్సు పూర్తి చేసిన నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 2017లో నిర్వహించిన టీఆర్‌టీ తరువాత ఇప్పటి వరకు టీఆర్‌టీని నిర్వహించలేదని నిరుద్యోగులు పేర్కొంటున్నారు. గత 6 ఏళ్లల్లో బీఈడీ, డీఈడీ కోర్సులు పూర్తయిన వారు.. వారిలో 2017లో, 20222లో నిర్వహించిన టెట్‌లో అర్హత సాధించిన వారు .. అంతకు ముందు అర్హత సాధించిన వారు సుమారు 4 లక్షల మంది వరకు ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో 1.50 లక్షల మంది డీఎడ్ అభ్యర్థులు, 4.50 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులు ఉన్నారు.

రాష్ట్రంలోని 8792 ఉపాధ్యాయ పోస్టులకు 2017లో టీఆర్‌టీ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఆ పోస్టులకు ఎస్‌జీటీకి డీఎడ్ అభ్యర్థులు 65వేల మంది పోటీ పడ్డారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 2 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులు పోటీ పడ్డారు. 2022లో టెట్‌కి పేపర్-1కి డీఎడ్‌తోపాటు, బీఎడ్ వారికి అవకాశం కల్పించడం.. అలాగే టెట్‌కు వాలిడిటీని 7 సంవత్సరాల నుంచి లైఫ్‌లాంగ్ చేయడంతో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య పెరిగింది. ఇప్పటి వరకు నిర్వహించిన టెట్ పరీక్షలన్నింటిలో పేపర్-1లో 1.50 లక్షల మంది.. పేపర్-2కి 2.50 లక్షల మంది అభ్యర్థులు పాసయ్యారు. మొత్తంగా 4 లక్షల మంది అభ్యర్థులు టెట్‌లో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. బీఎడ్, డీఎడ్ పూర్తయినప్పటికీ టెట్‌లో అర్హత సాధించని వారు సుమారు 2 లక్షల మంది వరకు ఉంటారని అభ్యర్థులు చెబుతున్నారు. గత ఏడాది జూన్ 12న టెట్ నిర్వహించిన సందర్భంలో రాష్ట్రంలో 10వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం గుర్తు చేసింది. ఇప్పుడు టెట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో .. ఎన్నికల కోడ్ వచ్చే లోపే ఆర్థిక శాఖ నుంచి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అనుమతి తీసుకొని రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాలను టీఆర్‌టీ ద్వారా నిర్వహించాలని బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# వ్యాగన్ వర్క్‌షాప్‌కు శంకుస్థాపన తెలంగాణ ప్రజలను మోసగించడమే

## ప్రధాని ప్రసంగంలో విభజన హామీల ప్రస్తావనే లేదు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** విభజన చట్టం హామీల మేరకు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉండగా.. తొమ్మిదేళ్ల తరువాత శనివారం వరంగల్‌లో వ్యాగన్ వర్క్‌షాప్‌కు శంఖుస్థాపన చేయడం తెలంగాణ ప్రజలను మోసగించడమేనని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమరిర్శంచారు. ప్రధాని మోడీ పర్యటన రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమే తప్ప తెలంగాణకు ఉపయోగం లేదన్నారు. మోడీ పర్యటన సందర్భంగా విభజన చట్టం హామీల గురించి ప్రస్తావిస్తారని రాష్ట్ర ప్రజుల ఆశించారని.. కానీ వరంగల్‌లో ఏర్పాటు చేయాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు తరలించి తెలంగాణకు తీరని అన్యాయం చేసిన ఘనుడు ప్రధాని మోడీ అని తమ్మినేని మండిపడ్డారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ట్రైబల్ యూనివర్సిటీ, ఐటీఐఆర్ ప్రాజెక్టు గురించి మాత మాత్రమైనా ప్రస్తావించలేదన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ చేయకుండా.. కృష్ణా-గోదావరి బోర్డును ఏర్పాటు చేసి రాష్ట్రాల మధ్య తగాదాలను పెంచిందన్నారు. తెలంగాణలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని తమ్మినేని మండిపడ్డారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను కేంద్రం తన అధీనంలోకి తీసుకుంటూ గెజిట్ పబ్లికేషన్ చేసిందన్నారు.

# మోడీ ఫాసిస్టు విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలి

● సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా పిలుపు

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 8, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోదీ ఫాసిస్టు నిరంకుశ విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని, ఉపాధి కల్పించని పాలకులను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా పిలుపునిచ్చారు. సమాజంలో అన్ని వర్గాలు, ముఖ్యంగా బలహీన వర్గాలు, శ్రామిక వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే యువత ఎదుర్కొంటున్న సమస్యలపైన యువత ఉద్యమించాలని ఆయన కోరారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో శనివారం తొలిరోజు సత్యనారాయణరెడ్డి భవన్‌లో ప్రారంభమైన జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలతోపాటు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఇటీవల కాలంలో కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ముందుకు సాగుతు న్నా యన్నారు. దక్షిణ భారతదేశంలో బిజెపికి గేట్‌వే మూసుకుపోయిందని చెప్పారు. మోదీ వ్యక్తిత్వ వికాసానికి లక్షలాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నారని, మతపరమైన విధానాలు చేస్తూ, విభజన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని అజీజ్‌పాషా ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో మోదీ జై బజరంగబలి అంటూ నినాదాలు చేసినా ప్రజలు స్పందించడం లేదని, రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలపైన బిజెపి ప్రస్తుతం దృష్టి సారించిందని, విపక్షాల ఐక్యతతోనే బిజెపిని ఓడించాలని సూచించారు. దేశం నలుమూలల నుంచి ఈ వర్క్‌షాపుకు యువత రావడం సంతోషంగా ఉందన్నారు. ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుఖేందర్‌మహేసరి, తిరుమలైరామన్, జాతీయ ఆఫీస్ బేరర్స్ టిటి.జిస్మాన్, లెనిన్‌బాబు, అరుణ్, విక్కి, హరీష్‌బాల, భారతి, రాష్ట్ర నాయకులు వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, నిర్లకంట శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.




శనివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు

# టిపిసిసి సంస్థాగత బాధ్యతల్లో ఎలాంటి మార్పులు లేవు

## టిపిసిసి ఉపాధ్యక్షుడు, మీడియా ఇన్‌చార్జి చామల

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** టిపిసిసి సంస్థాగత బాధ్యతలలో ఎలాంటి మార్పులు లేవని, మీడియాలో వచ్చిన వాటిల్లో నిజం లేదని టిపిసిసి ఉపాధ్యక్షులు, మీడియా ఇంచార్జ్ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈమేరకు ఒక నప్రకటన విడుదల చేశారు. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ ఆర్గనైజేషన్ బాధ్యతలు చూస్తారన్నారు. ఈ బాధ్యతలను మల్లు రవి ఇస్తారని వస్తున్న వాటిలో వాస్తవం లేదన్నారు. అదేవిధంగా టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవికి ఏఐసిసి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవం. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో అందరి ఆమోదంతోనే అనేక రకాలుగా సంప్రదింపులు జరిపిన తరువాత నియమకాలు జరుగుతాయి. పార్టీలో ఉన్న విపరీతమైన పోటీ వల్ల కొంత ఆశావాహుల నుంచి ఒత్తి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రజస్వామిక పార్టీ ఇలాంటి చిన్నిచిన్న సమస్యలు చాలా సహజం అన్నారు.

# ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి

## ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట అవసరం

### 12న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పాఠ్యపుస్తకాలను అందించాలని.. అలాగే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్‌ను అందించాలని 9 వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి శనివారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు- మన బడి, మన బస్తీ- మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింప చేయాలన్నారు. ఇందుకు కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేసి మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, ఫీజు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న రాష్ట్రంలోని విద్యా సంస్తలను బంద్ చేస్తున్నట్టు తెలిపారు.

# వైఎస్సార్ ఓ విజనరీ లీడర్.. రాహుల్‌గాంధీ ట్వీట్

**థాంక్యూ రాహుల్ సర్: వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నివాళులు అర్పించారు. వైఎస్సాఆర్ దార్శనికత ఉన్న నాయకుడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైఎస్సార్ చిరస్మరణీయ నేత అని రాహుల్‌గాంధీ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

రాహుల్‌గాంధీ చేసిన ట్వీట్‌పై వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రజా సేవ కోసం నిబద్ధతో పనిచేసిన కాంగ్రెస్ నేత వైఎస్సాఆర్ అన్నారు. చివరి క్షణం వరకు ఆయన ప్రజాసేవలోనే గడిపారని, రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నాడు వైఎస్సాఆర్ అమలు చేసిన పథకాలే, ఈ రోజుకు దేశ వ్యాప్తంగా సంక్షేమ పాలనకు మార్గదర్శకాలుగా నిలున్నన్నాయన్నారు. వైఎస్సాఆర్ పట్ల ఎంతో ప్రేమాభిమానాలతో స్పం దించిన రాహుల్ గాంధీకి నా కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నందుకు దన్యవాదాలు, ఆయనను ఇంకా మీ గుండెల్లో పెట్టుకున్నందుకు థాంక్యూ సర్ అంటూ రాహుల్‌గాంధీకి రీ ట్విట్ చేశారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

## మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతోనే బిజెపి, బిఆర్ఎస్‌లు ఒక్కటై కుట్రలు చేస్తున్నారని మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి వరంగల్‌లో నిర్వహించిన సభలో పాతచింతకాయ పచ్చడిలాగా మాట్లాడారన్నారు. కెసిఆర్ జూటా, మోడీ జూటా దోన మిల్కే దేశ్ కో లూటా అంటూ సెటైర్ విసిరారు. బిజెపి తెచ్చిన ప్రతి బిల్లుకు బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందన్నారు. కెసిఆర్ ఏనాడైనా ప్రశ్నించారా అంటూ నిలదీశారు. దోచుకోవడంలో బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటే అన్నారు. బిఆర్ఎస్‌ను ఓడిస్తామని కిషన్‌రెడ్డి కూడా చెప్పడం లేదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటని ప్రచారం చేయడంపై మండిపడ్డారు.

# రాష్ట్రంలో మరో ఇద్దరు నాన్‌కేడర్ ఎస్‌పిలకు ఐపిఎస్ హోదా

## మహేశ్వరం డిసిపి చింతమనేని, విఆర్‌లోవున్న ఎస్‌పి వెంకటేశ్వర్లు పేర్లను సిఫార్సు చేసిన సర్కారు

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ఇద్దరు నాన్ కేడర్ ఎస్‌పిలకు ఐపిఎస్ హోదా రానుంది. ఇందులో 2007 గ్రూప్ వన్ అధికారి అయిన మహబూబ్‌నగర్ పూర్వపు ఎస్‌పి వెంకటేశ్వర్లు, రాచకొండ కమిషనరేట్‌లో కొత్తగా ఏర్పాటైన మహేశ్వరం డిసిపిగా వున్న 1991 బ్యాచ్ ఎస్ఐ చింతమనేని శ్రీనివాసరావులు వున్నారు.

వెంకటేశ్వర్లు ప్రస్తుతం డిజిపి కార్యాలయంలో విఆర్‌లో వుండగా ఉమ్మడి హైదరాబాద్ రేంజి అధికారి అయిన చింతమనేని శ్రీనివాసరావు అంచలంచలుగా పదోన్న తులు అందుకుని నాన్ కేడర్ ఎస్‌పి హోదాకు చేరారు. రెండు వేల దశకంలో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా వున్న సమయంలో శ్రీనివాసరావు ఉమ్మడి నల్లగొండలో అనేక పోలీసు స్టేషన్లలో పనిచేసి నక్సలైట్ల కార్యకలాపాలను సమర్థంగా అణచివేసిన అధికారిగా పేరొందారు.

అప్పట్లో యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌ను నక్సలైట్లు పేల్చివేసిన ఘటనలో పాల్గొన్న నక్సలైట్లు స్వల్ప వ్యవధిలోనే ఎదురు కాల్పుల్లో హతమయ్యారు. ఈ ఎదురు కాల్పుల బృందానికి చింతమనేని శ్రీనివాసరావు నాయకత్వం వహిం చారు. కాగా వెంకటేశ్వర్లు 2007 గ్రూప్ వన్ అధికారిగా అనేకచోట్ల పనిచేసి అంచలంచలుగా ఎస్‌పి స్థాయికి ఎదిగారు. వీరిద్దరికి వారం పది రోజుల్లో ఐపిఎస్ హోదా రానుందని సమాచారం. రాష్ట్రంలో ఇటీవల ఐపిఎస్ హోదాలో వున్న ఇద్దరు నాన్ కేడర్ ఎస్‌పిలు పదవి విరమణ చేయడంతో వారి స్థానంలో వెంకటేశ్వర్లు, చింతమనే నిలను భర్తీ చేయనున్నారని తెలిసింది.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి స్మగ్లర్లు

**ఒడిశా టు హైదరాబాద్ లాంగ్ జర్నీ**




టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన గంజాయి స్మగ్లర్లు

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరో గంజాయి స్మగ్లింగ్ ముఠా పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు రైలులో గంజాయి తరలిస్తూ దానిని ఇక్కడి లోకల్ స్మగ్లర్లకు వారి నుంచి వినియోగదారులకు చేరవేస్తున్న ముఠాను వీరి వద్ద గంజాని కొన్న ఇద్దరు వినియోగదారులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కా సమా చారంతో దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీ రి వద్ద నుంచి 4.1 కిలోల గంజాయితో పాటు ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. ఒడిషాకు చెందిన షేక్ ధన్నా అనే వ్యక్తి అక్కడ బడా గంజాయి స్మగ్లర్. ఇతనికి పలు ప్రాంతాలలో ఏజెంట్లు వున్నారు. హైదరాబాద్ వరకు ఒడి షాకే చెందిన షేక్ ఆసిఫ్ అలియాస్ రంజాన్ (27) (ఇతను వంటవాడు), ఆరిఫ్ ఖాన్ (18), (ఇతను సహాయ వం టగాడు) మహమ్మద్ అబ్దుల్ రహమాన్ (23)లు ఏజెంట్లుగా వున్నారు. కాగా ధన్నా నగరంలోని నారాయణగూడలో గల మేల్కోటే పార్క్ వద్ద ఓ ఇంటిని అద్దెకు తీసు కుని అక్కడ గంజాయిని వుంచేవాడు. ఈ ఇంట్లో అతను అపుడప్పుడూ వస్తుంటాడు. ఎక్కువగా ఒడిషాలోనే వుంటాడు. కాగా ఇతని ఏజెంట్లుగా వున్న ముగ్గురు ఒడి షా వాసులు ధన్నా అందించే గంజాయిని హైదరాబాద్ కు ఒడిషా నుంచి రైల్లో తరలించి అతని ఇంట్లో భద్రపరిచేవారు. అనంతరం ఈ ముగ్గురు నగరంలోని తమకు నమ్మకంగా వుంటున్న లోకల్ ఏజెంట్లు కింగ్ కోఠికి చెం దిన ముజహీద్ అలీ ఖాన్ (20) (ఇతను హోటల్ కార్మికుడు), రాంనగర్‌కు చెందిప టెంట్ హౌస్ ఉద్యోగి తౌఫిక్ దివాన్ (27) ల ద్వారా గంజాయిని మార్కెట్లో చలామ ణి చేసేవారు. కాగా ఈ ముఠా గురించి ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందడం తో ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృంద ం, నారాయణగూడ, లాలాగూడ పోలీసుల సహాయంతో శుక్రవారం నాడు నారాయణ గూడతో పాటు లాలా గూడలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడిషాకు చెందిన ముగ్గురు స్మగర్లతో పాటు హైదరాబాద్‌కు చెందిన లోకల్ స్మగ్లర్లు కూడా దొరికి పో యారు. వీరి వద్ద నుంచి 4.1 కిలోల గంజాయితో పాటు ఆరు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. ఇదే సమయంలో వీరి వద్ద నుంచి గంజాయిని కొన్న వినియోగదారులు న్యూ బోయిగూడకు చెందిన సుశీల్ కుమార్ (22), హివార్లే సాయి కార్తిక్ (20)లను కూడా అరెస్టు చేశారు. పట్టుబడ్డ నిందితులను నారాయణ గూడ, లాలాగూడ పోలీసుల కు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించారు.

# మహిళా సమస్యలపై 40 యేళ్లుగా పోరాటాలు

● వచ్చే యేడాది పిఒడబ్ల్యు అర్థ శతాబ్ది వార్షిక ఉత్సవాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 8, ప్రభాతవార్త:** 1974లో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థినుల చొరవతో ఏర్పాటై రూపొందించబడిన అభ్యుదయ మహిళా సంఘం ప్రణాళిక స్ఫూర్తితో ఏర్పడిన ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) 4 సంస్థలుగా విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాల్లో మహిళా సమస్యలపై 4 దశాబ్దాలకుపైగా పోరాటాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల మహిళా మేధావులు, పిఓడబ్ల్యు అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశంలో భావస్వారూప్యత కలిగిన మహిళా సంస్థలన్ని ఒక తాటిపైకి రావాలని అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేశాయి. ఆ స్ఫూర్తితో వచ్చే యేడాది జూన్ 22న 'పిఒడబ్ల్యు అర్థ శతాబ్ది వార్షికోత్సవ సభ'ను నిర్వహించాలని నిర్ణయించాయి. అంతేకాకుండా ఈ అర్ధశతాబ్ది ఉత్సవాలను యేడాదిపాటు నిర్వహించాలని నిర్ణయించాయి. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిఓడబ్ల్యు ప్రతినిధులు వి.సంధ్య, కె.సంధ్య, అంబిక, ఝాన్సీ, కాత్యాయని, స్వరూప, లక్ష్మి, దీప, శిరోమణి తదితరులు మాట్లాడుతూ పిఓడబ్ల్యు అర్థ శతాబ్దం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలలో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తాయని తెలిపారు. కామన్ సివిల్ కోడ్, ఫాసిజం-మహిళల హక్కుల అణిచివేత, జాతులు తెగల పోరాటాలు-మహిళలపై ప్రభావం, ఆదివాసీ, దళిత, ముస్లిం మహిళల ఉద్యమాలు-సాహిత్యం, లెస్బియన్, గే వివాహాలు- ట్రాన్స్ జెండర్స్ సమస్యలు-మహిళా ఉద్యమాల వైఖరి, నూతన సాంకేతిక అభివృద్ధి-స్త్రీలపై హింస స్వరూప స్వభావాలు, న్యాయ స్థానం తీర్పులు-మహిళా చట్టాల అన్వయింపు, విద్య-కాషాయీకరణ తదితర అంశాలపై సదస్సులు చేపడతామన్నారు. అలాగే అన్ని పిఓడబ్ల్యు సంస్థలు కలిసి మహిళల సమస్యలపై కళాకారులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే యేడాది మార్చి 8న హైదరాబాద్ నగరంలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని వారు తెలిపారు. ఈ ఉత్సవాలు విజయవంతం కోసం ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.




శనివారం ఎన్ఎస్ఎస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిఒడబ్ల్యు ప్రతినిధులు వి.సంధ్య తదితరులు

# డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్‌లను కొనసాగించాలి

## మంత్రి సబితాఇంద్రారెడ్డిని కోరిన నిరుద్యోగ జెఏసి చైర్మన్ నీల వెంకటేష్



**మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అతిథి అధ్యాపకులు**

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న 1940 మంది అతిధి అధ్యాపకులను 2023-24 విద్యా సంవత్సరానికి కొనసాగించి వారిని తిరిగి రెన్యూవల్ చేయాలని తెలంగాణ విద్యాశాఖ మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డిని నిరుద్యోగ జెఏసి చైర్మ నీల వెంకటేష్ కోరారు.
ఈ మేరకు శనివారం మంత్రి నివాసంలో ఆధ్యాపకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1118 జీఓతో 527 కాంట్రాక్ట్ లెక్చరర్స్, 341 మంది తాత్కాలిక పద్ధతిన పని చేస్తున్న సిబ్బంది, 50 మంది టిఎస్‌కెసి మెంటర్లను అదే విధంగా 1940 మంది డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యా పలకులను గత సంవత్సరం పని చేసిన వారిని కొనసాగింలని ఆర్ధిక శాఖ ఆర్డర్ జారీ చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు.
ఆర్థిక శాఖ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం 1940 మంది అతిధి అధ్యాపకులను వారితో పాటు కొనసాగించి అతిధి అధ్యాపకుల సర్వీసును గుర్తించి న్యాయం చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు.
మంత్రిని కలిసిన వారిలో జల్లపల్లి అంజి, సతీష్, తెలంగాణ డిగ్రీ లెక్చరర్స్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చింతల కిశోర్ కుమార్, ఉపాధ్య క్షులు జె.నాగేశ్వరరాఉవ, సభ్యులు డాక్టర్ జె.సంతోష్, పి.వేంకటేశ్వర రావు, శేఖర్, కురుణాకర్‌తో పాటు పలువురు ఉన్నారు.

# జూన్‌లో పట్టుబడిన మందుబాబుల సంఖ్య 2,818

## 400 మందికి జైలు.. రూ.93,19,500 జరిమానా

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మందు బాబులపై పోలీసులు వరుసగా దాడులు చేస్తూ దొరికిన వారిని దొరికినట్లు పట్టుకుని వారిపై కేసులు నమో దు చేస్తూ ఎక్కువగా తాగిన వారిని జైలుకు పంపుతున్నా తాగుబోతుల జోరు ఆగడం లేదు. ఈ క్రమంలో జూన్ నెలలో సిటీ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో మొత్తం 2818 మందు బాబులు ఆయా ప్రాంతాలలో దొరికిపోయారు. ఇందులో మద్యం ఎక్కువగా తాగిన 400 మందికి ఆయా ఎర్రమంజిల్ కోర్టు ఒక రోజు నుంచి వారం రోజుల జైలు శిక్ష విధించింది. వీరిలో ఇద్దరికి వారం రోజులు, ఐదుగురికి ఆరు రోజులు, 32 మందికి ఐదు రోజులు, 61 మందికి నాలుగు రోజులు, 131 మందికి మూడు రోజులు, 162 మందికి రెండు రోజులు, ఏడుగురికి ఒక రోజు జైలు శిక్ష పడింది. ఇదే సమయంలో ఇందులో 44 మంది డ్రైవింగ్ లైసెన్స్‌ను స స్పెండ్ చేశారు. దీంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 682 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేయగా వీరికి 77,9300 రూపాయల జ రిమానా విధించారు. 203 మంది మైనర్ డ్రైవర్లలో 195 మందికి జైలు శిక్ష పడింది. వీరికి ఎనిమిది వేల రూపాయల జరిమానా విధించారు. నంబర్ ప్లేట్లను తారు మారు చేయడం, కనిపించకుండా చేసిన 60 మందిపై 63,600 రూపాయల జరిమానా విధించారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన అనధికార వ్యక్తులు 25 మందికి 27,500 రూపాయల జరిమాన విధించగా, సరైన పత్రాలు లేకుండా వాహనాలను రోడ్లపై తెచ్చిన 106 మందికి లక్షా 26 వేల 300 రూపాయల జరి మానా విధించారు. కాగా నగరంలో వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు కోరారు. ట్రాఫి క్ నియమాలను ఉల్లంఘించిన వారిపై, మందు బాబులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో వాహనాలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లేది

# మన బాహుబలి రాకెట్టే




చంద్రయాన్-3ని మోసుకెళ్లే రాకెట్ నిర్మాణ దృశ్యం

## షార్‌లో చంద్రయాన్ ప్రయోగంపై ఆసక్తి

## గంటల్లోనే 9వేలమంది వీక్షకుల దరఖాస్తులు

**శ్రీహరికోట (తడ), జూలై 8 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 14న జరగనున్న చంద్రయాన్-3 ప్రయోగంపై దేశ ప్రజలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఈ ప్రయోగ వీక్షణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు క్షణాల్లోనే పూర్తయిపోయాయి. శుక్రవారం మధ్యాహ్నం 1.30కు ఇస్రో వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే సాయంత్రం 5.30కే తొమ్మిది వేల మందికి పైగా వీక్షకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులుచేసుకున్నారు. ఇది ఇప్పటికి షార్ వీక్షకుల గ్యాలరీ తెరిచిన తర్వాత ఒక రికార్డు. చంద్రయాన్-3పై ఉన్న ఆసక్తి, మధ్యాహ్నం ప్రయోగం, ఎండలు తగ్గుముఖం పట్టడంతో ఈ సారి దగ్గరగా రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి ఉత్సాహం చూపుతున్నట్లు తెలుస్తోంది.

**మన బాహుబలి రాకెట్‌తోనే..**

భారత బాహుబలి రాకెట్ జిఎస్ఎల్వి మార్క్3 ద్వారా మరోసారి చంద్రయాన్ ఉపగ్రహాన్ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తున్నారు. ఈ సారి ఈ రాకెట్ పేరు ఎల్‌విఎం3-ఎం4గా ఉంది. శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న రాకెట్లలో ఇది అత్యంత బరువైనది, శక్తివంతమైనది. అంతరిక్షంలోకి ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అలవోకగా చేర్చగలిగిన శక్తి దీనికి ఉంది. అందుకనే విదేశీ శాస్త్రవేత్తలు సైతం ఈ రాకెట్‌పై ఆధారపడుతున్నారు. ఇటీవల వన్‌వెబ్ సంస్థ వారు ఏకంగా 36 చొప్పున రెండుమార్లు 72 ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడానికి ముందుకువచ్చారు. ఆ నమ్మకాన్ని భారత శాస్త్రవేత్తలు వమ్ము చేయలేదు. 2019లో చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని కూడా ఇదే రాకెట్ ద్వారా ప్రయోగించారు. అప్పట్లో కొన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ రాకెట్ ప్రయాణం మాత్రం ఫెయిల్ కాలేదు. సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఆ ప్రయోగం విజయవంతం కాలేకపోయింది. మన మార్క్3 రాకెట్ మరోసారి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అనుకున్నమేర అంతరిక్షంలోకి తీసుకెళుతుందని శాస్త్రవేత్తలు నమ్మకంగా ఉన్నారు. ప్రస్తుతం శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ఉపగ్రహంతో కూడిన ఈ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉండగా, దీని నిర్మాణంలోని వివిధ దశల వివరాలను ఇస్రో ఇప్పటికే విడుదల చేసింది.

# కృష్ణా ట్రిబ్యునల్ గడువు పొడిగింపు

## కేంద్ర జల్‌శక్తి శాఖ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 8:** కృష్ణా జల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ గడువును కేంద్ర ప్రభుత్వం మరోసారి పెంచింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాద పరిష్కారంపై తీర్పు ఇవ్వాల్సి ఉన్నందున కేంద్రం ఈ గడువు పొడిగించినట్లు కేంద్రం తెలిపింది. ఈ మేరకు 2024 మార్చి 31 వరకు ట్రిబ్యునల్ గడువును పొడిగిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జల వివాదాల పరిష్కారానికి సంబంధించిన తీర్పు వెల్లడించాల్సి ఉన్నందున కేంద్రం గడువును పొడిగించింది. ఈ ఏడాది ఆగస్టు 1 నాటికి తీర్పు వెలువరించాల్సి ఉంది. అయితే, ఇరు రాష్ట్రాల వాదనలు ఇంకా కొనసాగుతుండటం, తీర్పు ఇవ్వడానికి మరికొంత సమయం పట్టనున్న నేపథ్యంలో ట్రైబ్యునల్ గడువును కేంద్రం పొడిగించింది.

# ఎస్సారెస్పీలోకి కాళేశ్వరం నీరు

## వర్షాభావ పరిస్థితిలో రైతులకు భరోసా

**హైదరబాద్, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నీరుపల్లమెరుగు నానుడిని తిరగరాసి గోదావరి జలాలను తిరోగమనం పట్టించారు. గోదావరి నదికి 500 మీటర్ల ఎగువన తెలంగాణ దక్కను పీఠభూమి ఉంది. వర్షం కురిసి గోదావరి పరవళ్ళుతొక్కితేనే నీరు గడ్డపైకి రావడం కష్టం. అలాంటింది ఇపుడు లిఫ్టలతో తెలంగాణలో ప్రతి ఇంచు భూమి తడుస్తున్నది. నైరుతి రుతుపవన కాలంలో ప్రస్తుత రోజువరకు కురువాల్సిన సగటు వర్షాపాతం కురవలేదు. తెలంగాణలో 53శాతం లోటు వర్షంతో ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితిలో కూడా జళకళ సంతరించుకుంది. గతంలో తెలంగాణలో వర్షభావ పరిస్థితులు ఉన్నా మహారాష్ట్రలో వర్షం పడితే ఎస్సారెస్పీ నిండేది. ఇది 2000 సంవత్సరంకు పూర్వం పరిస్థితి. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని ఎస్సారెస్పీకి పైగాభాగంలో మహారాష్ట్రలో గైక్వాడ్ ప్రాజెక్టు మాత్రమే ఒకపుడు ఉండేంది. ఆ తరువాత గోదావరిని నీటికి అడ్డేలేకుండేది. మహారాష్ట్రలో బాబ్లీ వరకు అనేక ప్రాజెక్టులు గోదావరి నదిపై నిర్మించడంతో క్రమంగా ఎస్సారెస్పీ నీటి పరివాహక ప్రాంతం రానురాను తగ్గిపోయింది. సాగునీరు కాదు కదా తాగునీరు అందించలేని దైన్యమైన పరిస్థితికి దిగజారింది. ఎండి తాంబాలంగా మారి మోడుపోయిన ఎస్సారెస్పీకి మూడువందల కిలోమీటర్లు పల్లం నుంచి నీటిని తీసుకొచ్చి నింపడం నిజంగా అపర భగీరథుడి ప్రయత్నంగానే ఉత్తర తెలంగాణ జిల్లా ప్రజలు భావిస్తున్నారు. శ్రీరామసాగర్ ప్రాజెక్టు పునర్జీవకోసం మూడేళ్ళక్రితం ముప్కాల్ వద్ద పంపుహౌజ్ నిర్మాణం ప్రారంభించారు. పోయిన ఏడాది ముప్కాల్ పంపుహౌజ్ సిద్ధమైంది. ట్రయల్ రన్ కూడా చేశారు. అయితే వర్షాలు పుష్కలంగా కురియడంతో బాబ్లీ నుంచి వచ్చిన నీటితోనే రిజర్వాయర్ నిండినది. ప్రస్తుతం జులై 2న బాబ్లీగేట్లు ఎత్తినా ఎగువన వర్షాభావ పరిస్థితులు ఉండటంతో బాబ్లీ నుంచి నిజామాబాద్ జిల్లాలోకి నీరు గోదారమ్మ బిరబిరా పరుగులు తీయడంలేదు కదా కనీసం కుంటి నడకను సాగించడంలేదు. ఎస్సారెస్పీలో 20 టి ఎం సి నీరు మాత్రమే ఉంది. దీనితో ఈ ప్రాజెక్టుపై తాగునీటికి, సాగునీటికి ఆధారపడిన జనం తల్లడిల్లుతున్న సమయంలో కాళేశ్వరుడు గోదావరి జలాలను చిలకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎనిమిది పంపుహౌజ్ ద్వారా 30టిఎంసిల నీటిని మళ్ళించే కార్యక్రమం నిర్విఘ్నంగా విజయవంతమైంది. గోదావరిలో వర్షాభావ పరిస్థితిలో కూడా నీటి లభ్యత జరిగే ప్రదేశంను లైడార్ తో సర్వేచేసి ఎస్సారెస్పీకి మూడు వందల కిలోమిటర్ల దిగువన ఉన్న మేడిగడ్డను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గుర్తించి అక్కడే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తానని ప్రతిపక్షాలు విమర్శస్తున్నా భీష్మప్రతిజ్ఞ చేశారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకే కాకుండా దానిపై ఆధారపడిన గుత్ప, అలీసాగర్, చౌట్‌పల్లి, హనుమంతురెడ్డి, నవాబ్ లిఫ్ పథకాల కింద ఉన్న ఆయకట్టులకు కూడా నీరు అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# పదవుల వెంట పరుగులు తీస్తోన్న దేశ రాజకీయాలు

## పదవుల కోసం మహారాష్ట్రలో సొంత పార్టీలనే చీల్చుతున్నారు

## సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 8:** దేశంలో ప్రస్తుత రాజకీయాలు పదవుల వెంట పరుగులు తీస్తున్నాయని, మహారాష్ట్రలో చీలికల పేచీలను దేశ ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. సొంత పార్టీలనే చీల్చుతున్నారని, పదవుల కోసం వేరే పార్టీల్లోకి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శనివారం సాయంత్రం మహారాష్ట్రకు చెందిన పలువురు నేతలు ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ అభివృద్ధికి అకర్శితులై పార్టీలో చేరిన పొరుగు రాష్ట్రం నేతలను సిఎం సాదరంగా ఆహ్వానించారు. వారికి గులాబీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ.... పదవుల కోసం సొంత పార్టీలనే చీల్చుకుంటూ వేరే పార్టీలోకి వెళ్తున్నారని వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో జరుగుతున్న ఘటనలు దేశ ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. అభివృద్ధి నిరోధకులను ఈసారి గెలిపించవద్దంటూ మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణ సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు. కనీస వసతులు లేకుండా ఇంకెన్నాళ్లు ఉందామని మహారాష్ట్ర ప్రజలను ప్రశ్నించారు. బిఆర్ఎస్ రూపంలో అభివృద్ధి మీ ముంగిటకే వస్తోందని, తలుపులు తెరిచి ఆహ్వానించాలని కోరారు. తెలంగాణ తరహా అభివృద్ధి మహారాష్ట్రలో ఎందుకు సాధ్యం కాదో చూద్దామన్నారు. బిఆర్ఎస్‌ను మహారాష్ట్ర, యూపీ, మధ్యప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా విస్తరిస్తామని కెసిఆర్ స్పష్టం చేశారు.

# రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శ్రీకారం

≫ చేశారు. మొదటగా ప్రధానమంత్రి ప్రత్యేక హెలిప్యాడ్ ద్వారా మామునూరుకు చేరుకొని అక్కడి నుండి రహదారి ద్వారా చారిత్రాత్మకమైన భద్రకాళి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేస్తూ భారతదేశ దేశ అభివృద్ధిలో తెలంగాణ పాత్ర చాలా కీలకమన్నారు. తెలుగు ప్రజల సామార్థ్యం ఎప్పుడు భారతదేశ సామార్థ్యాన్ని పెంచుతూనే ఉందన్నారు. భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కావడంలో తెలంగాణ పాత్ర గణనీయంగా ఉందని ప్రధాని వాఖ్యానించారు. ప్రపంచంలోనే నేటి నవ యవ్వన భారతదేశం శక్తివంతగా 21వ శతాబ్ధపు మూడవ దశకం స్వర్ణమయంగా మారిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొమ్మిదేళ్ల తెలంగాణలో మౌలిక వసతుల ఏర్పాటుకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రధాని ప్రస్థావించారు. నేడు 6వేల కోట్లకు పైగా విలువ చేసే ప్రాజెక్టులతో తెలంగాణలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల నెట్ వర్క్ 2500 కిలో మీటర్ల నుంచి 5వేల కిలో మీటర్లకు పెరిగిందని గుర్తు చేశారు.
మరో 2500 కిలో మీటర్ల జాతీయ రహదారి నిర్మాణం వివిధ దశలలో పురోగతిలో ఉందని ప్రధాని గుర్తు చేశారు. భారత్ మాల ప్రాజెక్టులో భాగంగా డజన్ల కొద్ది కారిడార్‌లు నిర్మాణంలో ఉన్నాయని అందులో అనేకం తెలంగాణ గుండా వెళుతున్నాయన్నారు. హైదరాబాద్ ఇండోర్ ఆర్థిక కారిడార్, చెన్నై, సూరత్ ఆర్థిక కారిడార్, హైదరాబాద్ పనాజీ ఆర్థిక కారిడార్, హైదరాబాద్ విశాఖపట్నం ఇంటరీ కారిడార్‌ను ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ చుట్టు పక్కల ఉన్న అనేక ఆర్థిక ప్రాంతాలకు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం కేంద్రంగా ఉందని, నేడు శంకుస్థాపన చేసిన నాగపూర్ విజయవాడ కారిడార్‌లోని మంచిర్యాల, వరంగల్ సెక్షన్ గురించి మాట్లాడుతూ తెలంగాణకు అటు మహారాష్ట్రతోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌తోనూ మరింత మెరుగైన అనుసంధానత కలిగిస్తుందని మరోవైపు మంచిర్యాల వరంగల్ మధ్య దూరం తగ్గుతుందని ట్రాఫిక్ కష్టాలకు స్వస్తి పలుకుతుందన్నారు. ఈ ప్రాంతంలో చాలా మంది పేదలు ఉన్నారని చాలా కాలంగా వారు నిర్లక్ష్యానికి గురయ్యారని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రంలో బహుళ రవాణా అనుసంధానతనకు ఈ కారిడార్ మార్గ నిర్ధేశం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ వరంగల్ సెక్షన్‌ను 4 లైన్ల రహదారిని మార్చడం వల్ల హైదరాబాద్ వరంగల్ పారిశ్రామిక కారిడార్‌గా, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, వరంగల్ ఎస్ఇజడ్ ఎక్కువగా లబ్ధి పొందుతాయన్నారు. చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి ఈ రహదారి తోడు అవ్వడమే కాకుండా నేడు భూమి చేసి రైల్వే వ్యాగన్ తయారి పరిశ్రమ వలన స్థానికులకు 3వేల నుండి 10వేల వరకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రధానమంత్రి వివరించారు. మేక్ ఇండియా ప్రచార ఉద్యమం గురించి ప్రస్తావిస్తూ తయారీ రంగం దేశంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. బిఎల్ఐ పథకం ద్వారా తయారీ రంగానికి ప్రోత్సాహం లభించిందని తెలంగాణలో ఈ పథకం కింద 50కి పైగా పెద్ద సంస్థలు లబ్ధి పొందుతున్నాయన్నారు.
భారత దేశం ఈ సంవత్సరంలో రక్షణ రంగ ఉత్పత్తి ఎగుమతులలో రికార్డు సృష్టించిందని 9 సంవత్సరాల కిందట వెయ్యి కోట్లు ఉన్న రక్షణ రంగ ఉత్పత్తులు ఇప్పుడు 16 వేల కోట్లకు దాటాయన్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే భారత్ డైనామిక్ కూడా లబ్ధిపొందడాన్ని ఈ సందర్భంగా పీఎం గుర్తు చేశారు. జాతీయ రహదారులే కాకుండా భారతీయ రైల్వేలు కూడా సరికొత్త రికార్డును నెలకొల్పాయని అనేక మైలు రాళ్ల దాటుతున్నాయని మేక్ ఇన్ ఇండియా వందే భారత్ రైళ్లను ప్రధాని గుర్తు చేశారు. భారతీయ రైల్వేలు వేలాది ఆధునిక కోచ్‌లు లోకోమేటివ్‌లు తయారి చేశాయని చెబుతూ కాజిపేటలో ఈ రోజు శంకుస్థాపన చేసిన రైల్వే తయారి యూనిట్ మేక్ ఇన్ ఇండియాకు సరికొత్త జీవం పోస్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని చారిత్రాత్మకమైన ఓరుగల్లులో రైల్వే వ్యాగన్ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఉపాధి దొరకడమే కాకుండా సబ్‌కా హాత్, సబ్‌కా వికాస్‌కు అభివర్ణంగా సూచించారు. సమగ్రాభివృద్ధిలో తెలంగాణ ప్రజలు భాగస్వాములు కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ డా.తమిళసై సౌందర్యరాజన్, కేంద్ర రోడ్లు, రవాణా జాతీయ రహదారుల శాఖా మంత్రి శ్రీనితిన్‌గగ్గరి, కేంద్ర పర్యటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపి బండి సంజయ్, డి.అరవింద్, ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు, బిజెపి పార్టీ అగ్రనేతలు తరుణ్‌చుగ్, జాతీయ ఓబీసీ బిజెపి అధ్యక్షులు లక్ష్మణ్, డి.కే. అరుణ, రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**అమ్మవారి సేవలో ప్రధాని మోడీ**

వరంగల్ పర్యటనలో భాగంగా ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో వరంగల్‌లోని మామునూరుకు చేరుకున్న మోడీ అనంతరం భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గోసేవ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత భద్రకాళి ఆలయం చుట్టూ ప్రధాని ప్రదక్షిణ చేశారు. అక్కడి నుండి విజయ సంకల్ప సభకు ప్రధాని మోడీ బయల్దేరారు.

**ప్రధాని పర్యటనకు మూడంచల భద్రత**

ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర పోలీసుల భాగస్వామ్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఇద్దరు డీఐజీలు వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు 12మంది ఎస్పీలు, 25మంది అదనపు ఎస్పీలు, 85 మంది ఏసీపీలు, 150 మంది సీఐలు, 600 ఎస్సైలతో కలిపి పది వేల మంది ఈ బందోబస్తులో పాల్గొన్నారు. ప్రధాని వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్, హన్మకొండ నగరాలను నో ప్లై జోన్‌గా ప్రకటించారు. మూడు దశాబ్దాల తర్వాత దేశ ప్రధాని వరంగల్‌కు వచ్చిన నేపథ్యంలో పోలీసులు అదే స్థాయిలో జాగ్రత్తలు తీసుకున్నారు. 29 యేళ్ల క్రితం పీవీ ప్రధానిగా వరంగల్‌కు రాగా శనివారం మోడీ వరంగల్‌కు వచ్చారు.

# 'కాపీ' పథకాల కేంద్రం

## తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న మోడీ: మంత్రి హరీశ్‌రావు

**నర్సాపూర్, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని అదేవిదంగా తెలంగాణ అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్నది ప్రదాన మంత్రి మోడియేనని పేర్కొంటు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలన్ని కాపీ కొట్టి ప్రయోజనం పొందాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని సాయికృష్ణ గార్డెన్ లో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్యఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు హాజరు కాగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా గ్రాంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా అడిషనల్ కలెక్టర్ రమేశ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నది ప్రధాన మంత్రి మోడియేనన్నారు. తెలంగాణా రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర ం కేటాయించిన నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని కాపి కొట్టి అట్టి పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల మన్ననలు పొందాలని కేంద్రం ప్రభుత్వం చూస్తుందన్నారు. తెలంగాణలో మంచిగా అభివృద్ధి పనులు చేయకుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఎందుకు కాపి కొడతారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలోని పథకాలు మిషన్ భగీరథ, మిషన్ కాకాతీయ వంటి పథకాలను కేంద్రం అమృత్ సరోవర్, హార్ ఘర్ ఘర్ కు జల్ అనే పథకాలను మరియు రైతుభందు పథకంను కిసాన్ యోజన అనే పథకాలను ప్రవేశపెట్టి కాపీ కొట్టారని అన్నారు.


# బిఆర్ఎస్ బిజెపికి బి టీమ్

## అందుకే బండి సంజయ్‌ను పదవి నుంచి తప్పించారు

## ఘర్‌వాపసీతో కాంగ్రెస్ మరింత బలోపేతం

## మీడియా సమావేశంలో విహెచ్ హనుమంతరావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 8, ప్రభాతవార్త:** బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని పైకి ఒకరినొకరు తిట్టుకున్నా లోపల ఒక్కటిగా ఉంటారని అది స్పష్టమైందని పీసీసీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత హనుమంతరావు అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఓబీసీ ఐక్య వేదిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీహెచ్ మాట్లాడారు. బీఆర్ఎస్ బీజేపీకి బీ టీం అని, కేసీఆర్‌ను ఎక్కువగా తిట్టినందుకే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ని తప్పించారని ఆరోపంచారు.



**మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్ హనుమంతరావు**

పార్టీ కోసం బండి చాలా కష్టపడ్డాడని, పాదయాత్రలు నిర్వహించారని, బీసీ బిడ్డ అయినందుకు వివక్ష చూపారని పేర్కొన్నారు. కేంద్రం మంత్రులు రాష్ట్రానికి వచ్చి పథకాలు బాగున్నాయని ప్రశంసిస్తారని, మళ్లీ సభలు పెట్టి మోడీ, అమిత్‌షా, జేపీ నడ్డా లాంటి నేతలు బీఆర్ఎస్ అవినీతి సర్కార్ అని మాట్లాడుతారని చెప్పారు. సీబీఐ, ఈడీ కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ చేతుల్లోనే ఉన్నాయి కదా మరీ ఎందుకు కేసులు నమోదు చేయరని ప్రశ్నించారు. మోడీ సర్కార్‌కు కాలం చెల్లిందని, వాగ్దానాలు ఏమీ పూర్తి చేయలేదన్నారు. మోడీ మాట్లాడుతూ అవినీతి పరులను అంతం చేస్తామంటున్నారని, సృజనా చౌదరి, రమేశ్ బీజేపీలో చేరగానే నీతిమంతులు అయ్యారా అని దుయ్యబట్టారు. బీజేపీలో చేరితే సత్యహరిశ్చంద్రులా, బయట ఉంటే దొంగలా అని ప్రశ్నించారు.
విజయ్‌మాల్యా, లలిత్ మోడీ లాంటి వారిని శిక్షిస్తారా అని కేంద్రాన్ని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌గా పేరు మార్చుకొని టీఆర్ఎస్ విశ్వాసం కోల్పోయిందన్నారు. తెలంగాణలో ఘర్ వాపసి పేరుతో నేతలంతా కాంగ్రెస్‌లో చేరుతున్నారని రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కర్ణాటకలో బీసీలు, మైనార్టీలు ఏకమై మద్దతు తెలిపినందుకు విజయం సాధించిందన్నారు. తాము అగ్రకులాలకు వ్యతిరేఖం కాదని, బీసీల జనాభా ప్రాతిపదిక సీట్లు కేటాయించాలన్నారు. రానున్న రోజుల్లో బీసీల గర్జన నిర్వహిస్తామని, తమ డిమాండ్లను కాంగ్రెస్‌ముందు పెండతామన్నారు.

# టీకాలు లేవని పశువైద్య సిబ్బంది నిర్బంధం

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** పశువులకు టీకా మందు లేదని ఆగ్రహించిన రైతులు పశు వైద్య సిబ్బందిని నిర్బంధించారు. గదిలో ఉంచి తాళం వేశారు. ఈ సంఘటన నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. రైతులు తమ పశువులకు టీకాలు వేయించేందుకు వైద్య శాలకు తీసుకురాగా, టీకా మందు లేదని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు వారిని అదే ఆసుపత్రిలో ఉంచి తాళం వేశారు.

# వైఎస్ఆర్ మహనీయుడు

## ప్రజాప్రస్థానం పాదయాత్ర కొనసాగుతుంది: వైఎస్ షర్మిల

**పాలేరు, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పాలేరు నియోజకవర్గానికి వైఎస్ఆర్ పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పాలేరు మట్టి సాక్షిగా మాటిచ్చానని, నమ్మకంగా ప్రజా సేవ చేస్తానని తెలిపారు. శనివారం ఖమ్మం జిల్లా కరుణగిరి సమీపంలో వైఎస్ఆర్‌టీపీ పాలేరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వైఎస్ఆర్ పాలనను ప్రతి గడపకూ చేరుస్తామని అన్నారు. త్వరలో పాలేరులో పాదయాత్ర కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఎసి క్లాస్‌లలో 25 శాతం డిస్కౌంట్

## రైల్వే బోర్డు నిర్ణయం

**న్యూఢిల్లీ, జులై 8:** ఎసీ చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్‌దరలపై రైల్వేశాఖ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ తరగతులు ఉన్న అన్ని రైళ్లలో టికెట్‌ధరపై 25 శాతం వరకూ డిస్కౌంట్ ఇచ్చేందుకు నిర్ణయించింది. వందేభారత్ సహా అనుభూతి, విస్టాడోమ్‌కోచ్‌లు ఉన్న రైళ్లకు కూడా ఇది వర్తిస్తుంది. ఆక్యుపెన్సీ ఆధారంగా టికెట్‌ధరలపై ఈ డిసౌంట్ ఇస్తారు. ఆక్యుపెన్సీ పెంచే లక్ష్యంతో రైల్వేబోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్‌ధరలను నిర్ణయించే అధికారి ఆయా రైల్వేజోన్లలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్‌మేనేజర్లకు అధికారాలు దఖలు పరిచింది. దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్లు విరివిగా అందుబాటులోకి వస్తున్నాయి. కొన్ని రూట్లలో ఆదరణ బాగానే ఉన్నప్పటికీ మరికొన్ని రూట్లలోమాత్రం టికెట్‌ధరలు అధికంగా ఉన్న కారణంగా ఆక్యుపెన్సీ తక్కువగా ఉంటోంది. దీనికితోడు ఎండలు తగ్గి వర్షాలు కూడా పడుతుండటంతో ఏసీ బోగీల్లో ముఖ్యంగాచైర్‌కార్లలోప్రయాణానికి ఆశించినమేర ప్రయాణీకులనుంచి డిమాండ్ ఉండకపోవచ్చు. ఈనేపథ్యంలో రైల్వే బోర్డు కొత్త పథకంతో ముందుకువచ్చింది. అనుభూతి, విస్టాడోమ్ కోచ్‌లున్న రైళ్లసహా ఏసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లున్న అన్ని రైళ్లకు ఈస్కీం వర్తిస్తుందని రైల్వేబోర్డు ప్రకటించింది. డిస్కౌంట్ మొత్తం మూల ధరలో గరిష్టంగా 25శాతంవరకూ ఇస్తారు. రిజర్వేషన్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జి, జీఎస్టీ వంటి ఇతర చార్జీలు అదనంగా ఉంటాయి.

# 'రంగబలి' నాకు మరో బ్లాక్‌బస్టర్: నాగశౌర్య

యంగ్ అండ్ డైనమిక్ హీరోనాగశౌర్య కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహించిన కంప్లీట్ ఎంటర్‌టైనర్ రంగబలి.. తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు.. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈచిత్రంలో యుక్తి తరేజ హీరోయిన్‌ఆ నటించింది.. తాజాగా విడుదలైన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి భలే ఎంటర్‌టైనర్‌గా నిలిచి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.



హీరో నాగశౌర్య మాట్లాడుతూ రంగబలి చూసి ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. పవన్ చాలా మంచి సినిమా తీశారన్నారు.. చాలా మంచి కథ చెప్పారని అన్నారు. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఛలో తర్వాత నాకు రంగబలి మరో బ్లాక్‌బస్టర్ అన్నారు. ఈ ప్రయాణంలో సపోర్ట్‌చేసిన నిర్మాత సుధాకర్ గారికి టీంకు కృతజ్ఞతలు అన్నారు. యుక్తి చక్కగా నటించిందని అన్నారు. చాలామందికి నచ్చిందన్నారు. సత్య జాకెట్ ఇద్దరూ చక్కగా ఎంటర్‌టైన్ చేశారని అన్నారు. దర్శకుడు పవన్ బాసంశెట్టి మాట్లాడుతూ, రంగబలి చిత్రాన్ని ప్రేక్షకులు అన్ని చోట్ల ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు.. సినిమా చూస్తున్నంతసేపు పడిపడి నవ్వుతున్నారని అన్నారు. శౌర్య అన్న సత్యరాజ్‌కుమార్‌పాత్రలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించాయని తెలిపారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు

## దర్శకుడు అజయ్ సామ్రాట్

జగపతిబాబు ముఖ్యపాత్రలో నటించిన రుద్రంగి మూవీ ఇటీవల ప్రేక్షకులముందుకు వచ్చింది.. రసమయి బాలకిషన్ నిర్మాతగా, అజయ్ సామ్రాట్ దర్శకత్వం లో వచ్చిన ఈ మూవీలో మమతా మోహన్‌దాస్, విమల రామన్, గానవి లక్ష్మణ్ ఇతర పాత్రల్లో నటించారు. ఈసినిమా సక్సెస్‌మీట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు.. దర్శకుడు అజయ్ సామ్రాట్ మాట్లాడుతూ, అన్నిచోట్ల ఈచిత్రానికి మంచి స్పందన వస్తోందన్నారు. ఏడాదిన్నరపాటు మేం కష్టడ్డామని, ఇపుడు



సినిమాకు చాలా మంచి ఆదరణ వస్తుండటం మాకెంతో ఆనందాన్ని కల్గిస్తోందన్నారు.. నటుడు ఆశిష్ గాంధీ మాట్లాడుతూ, సినిమాను ఇంత బాగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. సినిమాలోచాలా హ్యాపీగా ఉన్నామన్నారు.. ఇందులో అజయ్‌గారు నాకు మల్లి అనే పాత్రను ఇచ్చారని, నా క్యారెక్టర్‌ను అందరూ అప్రీషియేట్ చేస్తున్నారని అన్నారు.. సంతోష్‌గారి విజువల్స్‌కు మంచి పేరొచ్చిందన్నారు. ఇది థియేటర్‌లో చూసేసినిమా అని, ప్రేక్షకులు మాకు ఇంకా సపోర్ట్ అందిస్తారని భావిస్తున్నామని అన్నారు. కార్యక్రంలోడిఓపి సంతోష్, నటుడు సదన్న, నటి దివి, నటి నవీనరెడ్డి తదితరులు మాట్లాడారు.



# సోషల్ మీడియాలో రచ్చ!

కేతికశర్మ...'రొమాంటిక్', 'లక్ష్య' సినిమాలతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. అంతేకాదు మెగా హీరో వైష్ణవ్‌తేజ్ 'రంగ రంగ వైభవంగా' లో హీరోయిన్‌గా అవకాశం దక్కించుకున్న సంగతి తెలిసిందే.. తదుపరి పవన్‌కల్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'బ్రో' సినిమాలో సాయిధరమ్‌తేజ్‌కు జోడీగా నటించే అవకాశం దక్కించుకుంది.. ఈ సినిమాతో ఆమె బిజీ అవ్వటం ఖాయం అంటు న్నారు. ఇదిలా ఉంటే సోషల్‌మీడియాలో ఈ భామ అందాల ఆరబోతతో రచ్చచేస్తోంది.దీనికి నెటిజన్లు భారీగా స్పందిస్తున్నారు ..




న్యూ ఫొటోలుక్: సాక్షి మాలిక్

# 'నా..నీ ప్రేమ కథ ' టీజర్

ఆముద శ్రీనివాస్ హారీఓగా స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం నా ..నీ ప్రేమకథ.. కారుణ్య చౌదరి హీరోయిన్.. పోత్నాక్ శ్రవణ్‌కుమార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై పోత్నాక్ శ్రవణ్‌కుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం టీజర్‌ను తెలంగాణ ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హారీష్‌రావు లాంచ్ చేశారు. ఈసందర్భంగా మంత్రి హారీష్‌రావు మాట్లాడారు.





ఈచిత్రం టీజర్‌అద్భుతంగా ఉందన్నారు. హీరో, దర్శకుడు శ్రీనివాస్ చక్కని ప్రతిభ కనబరిచారని అన్నారు. టీజర్‌ను చూస్తుంటే సినిమా కచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంద న్నారు. సినిమా లో నటీనటులు మంచి ప్రతిభ కనబర్చారని అన్నారు. ఈ చిత్రానికి కిరణ్‌కుమార్ కెమెరా మెన్‌గా వ్యవహరి స్తున్నారు. ఎల్‌ఎల్‌పి రాజా సంగీతం అందిస్తున్నారు.

# 'యాత్ర 2' మోషన్ పోస్టర్ రిలీజ్

ప్రముఖ దర్శకుడు మహి.వి.రాఘవ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం యాత్ర2.. 3 ఆటమ్ లీవ్స్ , విసెల్యూలాయిడ్ బ్యానర్‌పై ఈసినిమాను శివ మేక నిర్మిస్తున్నారు. దివంగత వైఎస్‌రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా యాత్ర2 మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా దర్శకుడు మహి.వి.రాఘవ్ మీడియాతో మాట్లాడారు. కథను ఎంచుకునే టపుడు ఓ మేకర్‌గా కమర్షియల్ కోణంలోసినిమాకు పెట్టిన డబ్బులు వస్తాయా? లేదా? అని ఆలచిస్తామని, యాత్రంలో ఓ రాజకీయ నాయకుడి తన గురించి తాను తెలుసుకవోటం , ప్రజల కష్టాలను




తెలుసుకోవటం, ఆయన ఏంటన్నది ప్రజలు తెలుసుకోవటం జరుగుతుందన్నారు. యాత్ర2లో 2009 నుంచి 2019 వరకు జగన్‌మోహన్‌రెడ్డి గారి పీరియడ్‌ను చూపిస్తానని అన్నారు. ఆయన ఎదుగుదలను పొలిటికల్ డ్రామాగా చూపించటం జరుగుతుందన్నారు. యదార్థ సంఘటనలే అయినా కూడ జనాలను ఆకట్టుకునేలా తెరకెక్కించటానికి ఫిక్షన్ యాడ్ చేయటం జరుగుతోం దన్నారు. తండ్రి ఇచ్చిన మాటను నిలబెట్టే కొడుకు అనే పాయింట్ చుట్టూ ఈసినిమా నడుస్తుందన్నారు.. రెండు గంటల్లో కథను చెప్పాలంటే కొన్నమార్పులు చేయటం జరుగుతుం దన్నారు. ఎన్నికల సమయంలోనే ఈచిత్రాన్ని రిలీజ్ చేయాలని అనుకుంటున్నామని తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలని భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత శివ మేక తదితరులు మాట్లాడారు.

# రజనీకాంత్, తమన్నా 'జైలర్' సాంగ్

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ జైలర్.. కళానిధి మారన్ సమర్పణలో సన్ పిక్చర్స్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.. తాజాగా ఈచిత్రం నుంచి నువ్వు కావాలయ్యా పాటను



విడుదల చేశారు. స్టార్ కంపోజర్ అనిరుధ్ ఈ పాటను క్యాచీ బీట్స్‌తో చార్ట్‌బస్టర్ నెంబర్‌గా స్వరపరిచారు.. అరుణ్‌రాజా కామరాజ్ రాసిన ఈ పాటను శిల్పారావు, అనిరుధ్ కలిసి ఎనర్జిటిక్‌గా పాడారు.. ఈ పాటలో సూపర్‌స్టార్ రజనీకాంత్ స్వాగ్, గ్రేస్ మెస్మరైజ్ చేయగా, తమన్నా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి.. ప్రముఖ తారాగణం ఈచిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. మోహన్‌లాల్ శివరాజ్‌కుమార్, రమ్యకృష్ణన్, తమన్నాతోపాటు వసంత్‌రవి, నాగబాబు, యోగి బాబు, జాఫర్ సాధిక్ తదితరులు ఇతరపాత్రల్లో కన్పించనున్నారు. ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# తెలుగువారంతా గర్వపడే సినిమా 'భారతీయన్స్'

ప్రేమించుకుందాం రా.. ప్రేమంటే ఇదేరా.. కలిసుందాం రా.. వంటి సూపర్‌హిట్ చిత్రాలకు కథా రచయిగా, ప్రభాస్ పరిచయ చిత్రం 'ఈశ్వర్'కి స్టోరీ స్క్రీన్‌ప్లే రైటర్‌గా పనిచేసిన ప్రముఖ రచయిత దీనరాజ్ ఇపుడు 'భారతీయన్స్'మూవీతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.. ఈచిత్రం ఈనెల 14న తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. భారత్ అమెరికన్ క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ ప్రవాస భారతీయుడు డాక్టర్ శంర్ నాయుడు అడుసుమిల్లి ఈచిత్రాన్ని అత్యంత భారీ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.. ఈసందర్భంగా దర్శకుడు దీనరాజ్ మాట్లాడారు.. చైనా బోర్డర్‌లో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి షూటింగ్ చేసుకున్న తెలుగు చిత్రం 'భారతీయన్స్' అన్నారు. డ్రోన్స్‌తో షూట్ చేయటానికి, బాంబ్ పేలుళ్లు జరపటానికి అడవుల్లో షూటిర్‌కు ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్నామని తెలిపారు. వర్షాలు కురిసి , కొండచరియలు విరిగిపడి ఎపుడు షూటింగ్ ఆగిపోతుందో తెలియని పరిస్థితుల్లో షూట్ చేశామ




న్నారు. క్లైమాక్స్ కోసం కొండల మధ్యల ఉన్న ఒక లోయను ఎన్నుకున్నామని, ప్రతిరోజు ఉదయం బయల్దేరి మూడు గంటలపాటు కొండల మధ్య ప్రయాణం చేసిన ఆ లోయను చేరుకునేవాళ్ల మన్నారు. ఎన్నికష్టాలు పడితే ఏంటని, తెలుగువాళ్లు గర్వపడేలా సినిమా తీశామన్నారు. ఈనెల 14న విడుదల కాబోతున్న మాసినిమాను చూశాక అందరూ మమ్మల్ని కచ్చితంగా అభినందిస్తారనే నమ్మకం ఉందన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కశ్మీర్ ఫైల్స్ మూవీ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి వంటి ప్రముఖులు మా చిత్రంపై ప్రశంసలు కురిపించటం మేం పడ్డ కష్టం అంతా మర్చిపోయేలా చేశాయన్నారు. అలాగే ప్రీమియర్‌షోకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. మాజీసైనికులు భారతీయన్స్‌ను చూసి ఎంతో భావోద్వేగాలకు లోనై మమ్మల్ని అభినందించటం మేం ఎప్పటికీ మర్చిపోలేమన్నారు.

# విశ్వక్‌సేన్ 'విఎస్ 11'





మాస్కా దాస్ విశ్వక్‌సేన్ తాజాగా కృష్ణచైతన్య దర్శకత్వంలో యాక్షన్‌డ్రామాతో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సతీమణి సౌజన్య ఈ సినిమాను నాగవంశీతో కలిసి నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం రెండోషెడ్యూల్ ప్రారంభిస్తున్నట్టుగా యూనిట్ అధికారికంగా ప్రకటించింది. కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో చిత్రీకరించను న్నట్టుగా పేర్కొన్నారు. రెండో షెడ్యూల్ కూడ పూర్తయింది.. అంటూ హీరో విశ్వక్‌సేన్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. చిన్న వీడియోను షేర్‌చేసి రెండో షెడ్యూల్ ముగిసిందని తెలిపారు.. మార్మూల ప్రాంతాల్లో ఈ షెడ్యూల్ చిత్రీకరణ జరిగిందని, అందమైన ప్రకృతి కలిగిన ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహించామని తెలిపారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో ఈచిత్రీకరణ జరిపినట్టు తెలిపారు. ఈసినిమాలో అంజలి , నేహాశెట్టి హీరోయిన్లుగా నటించారు. ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తు న్నారు. భారీ అంచనాలున్న ఈచిత్రం మరో షెడ్యూల్ అతి త్వరోలనే ప్రారంభించబోతున్నట్టు యూనిట్ ద్వారా సమాచారం.. అతిత్వరలో ఈచిత్రం టైటిల్‌ను కూడ ప్రకటించనున్నారు.



# వేగంగా నైపుణ్యాలు పెంచుకోవాలంటే..

ఏ వృత్తిలో అయినా సరే మనం నిలదొక్కుకోవాలంటే కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాల్సిందే. వాటిని అందిపుచ్చుకోవాలంటే ఈ సూత్రాలను పాటించేయండి..

**మల్టీటాస్కింగ్ వద్దు..** ఒకే సమయంలో రెండు మూడు పనులు చేయడం వల్ల దేనిపై నా ఏకాగ్రత నిలపలేరు. తద్వారా పనిలో ఉత్పాదకత తగ్గుతుంది. కావాల్సిన సమాచారం వెంటనే గుర్తురాక ఇబ్బంది పడతాం. అందుకే ఒకే పని పూర్తి శ్రద్ధ పెట్టాలి.

**నిపుణుల సలహా..** మనం నేర్చుకోవాలనుకుంటున్న నైపుణ్యాలపై నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుంటే మంచిది.

**విరామమూ ముఖ్యమే..** ఎంతసేపు పని చేశామనే దానికన్నా ఎంత ఉత్పాదకత అందించామన్నదే ముఖ్యం. అందుకోసం పని మధ్యలో కొంత విరామం తీసుకోవాలి. కాసేపు ఇష్టమైన సంగీతం వినొచ్చు. కాసేపు అలా నడకకూ వెళ్లొచ్చు. దీంతో మెదడుకు కాసేపు విశ్రాంతి దొరికి మరింత ఉల్లాసంగా పనిచేస్తాం.

**పునశ్చరణతో..** నేర్చుకున్న విషయాలు పదేపదే నెమరు వేసుకుంటుంటే ఎక్కువ కాలం గుర్తుంటాయి. ఎన్నిసార్లు పునశ్చరణ చేసుకుంటే మెదడులో అంత బలంగా విషయాలు నాటుకుంటాయి. అంతేకాకుండా గతంలో పొందిన నైపుణ్యాలను ఇప్పుడు నేర్చుకునే విషయాలతో అనుసంధానం చేసుకొంటే మేలు. ❑



# ఒత్తయిన కనుబొమలు సహజంగా..

కళ్లు చిన్నవైనా, పెద్దవైనా కనుబొమలు మాత్రం ఒత్తుగా ఉండాలని భావిస్తారు. అవే మోముని అందంగా కనిపించేలా చేస్తాయని నమ్ముతారు. వీటిని పెన్సిల్‌తో తీర్చిదిద్దుకుని మురిసిపోతారు. మరి అవి సహజంగా పెరగాలంటే..

- కనుబొమలు నల్లగా, ఒత్తుగా పెరిగేలా చేయడంలో ఆముదానికి మించిందేమీ లేదు. సహజంగా దొరికే ఈ తైలంలో విటమిన్ ఎ,ఇ ఉంటాయి. రోజూ రాత్రి నిద్రపోయే ముందు రెండు చుక్కలు రాసుకుని ఓ ఐదారు నిమిషాలు మృదువుగా మర్దన చేయండి చాలు. క్రమంగా మార్పు కనిపిస్తుంది.
- అందరికీ అందుబాటులో ఉండే కొబ్బరినూనె వెంట్రుకల పెరుగుదలకు చక్కగా పనిచేస్తుంది. దీన్ని వేడి చేసి గోరువెచ్చగా ఉన్నప్పుడు తీసుకుని రాసి రుద్దాలి. ఇలా కనీసం ఓ పావుగంటైనా రోజూ చేస్తుంటే ఇందులోని పోషకాలు కనుబొమల్ని ఒత్తుగా మారుస్తాయి.
- ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు. దీనిలో ఉండే సల్ఫర్ కనుబొమలు ఒత్తుగా పెరిగేటట్లు చేస్తుంది. ఉల్లిరసాన్ని కొద్దిగా తీసుకుని ఓ పదినిమిషాలు రాసి ఆరనివ్వండి ఆపై చల్లటి నీళ్లతో కడిగేయండి. ఇలా తరచూ చేస్తుంటే ఫలితం ఉంటుంది. ❑

# శరణార్థ మహిళలకు ఉపాధి..



చదువు నిమిత్తం విదేశం నుంచి భారతదేశాని కొచ్చారావిడ. వస్త్రపరిశ్రమల వద్ద మిగిలిపోయే వృథాను ఓ మంచి పనికి వినియోగించాలను కున్నారామె. ఆ ఆలోచనే నేడు శరణార్థ మహిళలకు ఉపాధిని కల్పిస్తోంది. వందలమంది గ్రామీణ మహిళలకూ ఆర్థిక స్వేచ్ఛను అందించేందుకు ఈమె కృషి చేస్తు న్నారు. వారి సృజనాత్మకతను ప్రపంచదేశాలకు పరిచయం చేసి, మహిళా సాధికారత కోసం పాటుపడు తున్న ఐరిన్ స్ట్రిల్ స్ఫూర్తి కథనమిది.

భారతదేశంలో డిజైన్ వర్క్‌కు సంబంధించిన కోర్సు చేయడానికి ఐరిన్ స్ట్రిల్ ఫ్రాన్స్ నుంచి వచ్చారు. తన కోర్సుతోపాటు ఇక్కడి మారుమూల గ్రామీణ ప్రాంత మహిళల్లో దాగున్న సృజనాత్మకతను గుర్తించి వాటిని వినియోగించు కోవడంలో వారికి శిక్షణ నిచ్చేవారీమె. సంప్రదాయ కళలను అభివృద్ధి చేసుకోవడం నుంచి పలు రకాల ఉత్పత్తుల తయారీలోకి అడుగుపెట్టేలా ప్రోత్సహించే వారు. మార్కెటింగ్ నేర్పించేవారు. దీని కోసం వర్క్‌షాపులు నిర్వహిస్తున్నప్పుడు వారందరూ ఆర్థికస్వేచ్ఛ అందుకోవడానికి తనవంతు సాయంచేయాలనుకొనేవారు. తన ప్రాజెక్ట్‌కు సంబంధించి ఫ్యాక్టరీలకు వెళ్లేటప్పుడు టన్నుల కొద్దీ వస్త్రం వృథా అవడం చూసిన ప్రతిసారీ, దీన్ని పునర్వినియోగించి ఉపయోగపడేలా చేయాలనే ఆలోచన వచ్చేదామెకు. దీన్ని మహిళలకు ఉపాధిగా మార్చితే ఎలా ఉంటుందను కొన్నారు. అదే ఐరిన్‌ను 2019లో ఢిల్లీలో 'సిలైవాలీ' సంస్థను ప్రారంభించేలా చేసింది.

**శరణార్థ మహిళలకు...** గ్రామీణ మహిళలకు హస్తకళలపై శిక్షణ ఇప్పించడానికి వర్క్ షాపులు నిర్వహిస్తున్న సమయంలో ఓసారి 70మంది శరణార్థులను కలుసుకొన్నారు ఐరిన్. 'యునైటెడ్ నేషన్స్ హైకమిషనర్ ఫర్ రెఫ్యూజీస్' సెంటర్‌లో వర్క్‌షాపు నిర్వహించే అవకాశం దొరి కింది. అక్కడ ఆఫ్ఘాన్ శరణార్థ మహిళలకు చూశా. వీరికి ఉపాధిని కల్పించాలనిపించింది. అంతకు ముందు గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు కలుసుకున్న 150 మంది మహిళలనూ ఈ ఉపాధి కల్పన ఆలోచనకు జోడించా. ఇదంతా పర్యావరణ పరిరక్షణ దిశగానే చేద్దామనిపించింది. వస్త్ర పరిశ్రమల వద్ద మిగులు తోన్న వృథా వస్త్రంతోనే బొమ్మలు, గృహాలంకరణ ఉత్పత్తుల తయారీపై అందరికీ శిక్షణనిచ్చా. వాటిని మార్కెటింగ్ చేయడం కూడా నేర్పించాం. ఆన్‌లైన్‌లో సిలైవాలీ ఉత్పత్తులను చూసియానిక్లో సంస్థ మాతో చేయి కలిపింది. వృథా వస్త్రం ఉత్పత్తుల గురించి తెలుసుకొన్ని న్యూయార్క్ సంస్థ 'ఉల్లా జాన్సన్' మొదటి సారిగా 150 ఏనుగు బొమ్మలకు ఆర్డరిచ్చి, మా ఖాతాదారూ మారింది. ఆయా సంస్థల ఆర్డర్ల మేరకు తయారీ చేసిస్తున్నాం. దాంతో భారతదేశంలోనే కాకుండా 'సారా బ్యాగు' వంటి విదేశీ సంస్థల నుంచి ఆర్డర్లు పెరిగాయి. ప్రతిష్ఠాత్మక 'ఖ్లోయే ఫ్యాషన్‌హౌస్' మాతో కలిసి పనిచేయడానికి ముందుకొచ్చింది. ఆ సంస్థ కోసం రెండు రకాల బొమ్మలను తయారు చేసి ఇస్తున్నాం. హ్యాండ్‌మేడ్ 'సిలైవాలీ' బొమ్మలు మార్కెట్లో మంచి గుర్తింపు పొందాయి. ఆయా సంప్రదాయాలు, దేశాలకు తగినట్లుగా సహజంగా ఉండేలా వస్త్రం ఎంపికలో జాగ్రత్తలు తీసుకొంటాం. దీంతో ఈ ఉత్పత్తులన్నీ 'డాల్-వుమెన్ ఆఫ్ ద వరల్డ్'గా నిలిచాయి. దాదాపు 135 రకాల ఈ ఉత్పత్తుల తయారీ ద్వారా ప్రస్తుతం 400 మందికిపైగా మహిళలు ఉపాధి పొందుతున్నారు. ఈ డాల్స్ వరల్డ్ ఫెయిల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ సర్టిఫికేషన్‌నూ పొందాయని' సంతోషంగా వివరించారామె. ఈ బొమ్మలిప్పుడు పేపర్ బోట్, వాయు,జైపూర్ మెడర్న్, సారాబ్యాగు వంటి విదేశీసంస్థల తరఫున 100కు పైగా లైఫ్‌స్టైల్ స్టోర్స్‌లోనే కాకుండా వెబ్‌సైట్ సహాఢిల్లీలో సొంత దుకాణాల్లోనూ లభ్యమవుతున్నాయి. భవిష్యత్తులో మరిన్ని వందల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే ఆశయంతో ఐరిస్ ముందడుగు వేస్తున్నారు. ❑



**చెలి చిట్కా**

దుస్తులపై పడే పరిమళాల మరకల్ని తొలగించాలంటే.. ఆ ప్రాంతంపై వెనిగర్, నీళ్లు కలిపి చల్లండి. కాసేప య్యాక రుద్ది ఉత్తికితే సరిపోతుంది. ❑

# ఆ చిట్కాలే పిల్లలకూ చెప్పండి..



**టీనేజీ అమ్మాయిలు సౌందర్య పోషణ మీద ఎక్కువగా దృష్టి పెడతారు. చిన్నవాటినే భూతద్దంలో చూస్తుంటారు. ఒత్తిడికి గురవుతారు. ఇలాంటి సమయంలో తల్లి తన అనుభవాలు పంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు.**


యుక్త వయసులో ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు ఎదుర్కొందీ, ఏ పరిష్కార మార్గాలను అనుసరించిందీ వివరిస్తే పిల్లలకు సాంత్వన కలుగు తుందంటున్నారు.

- ఈ వయసులో అమ్మాయిలు ఎక్కువగా మొటిమలు, మెడ వెనుక భాగం నల్లగా మారడం, అవాంచిత రోమాలు, జుట్టురాలడం వంటి సమస్యలతో బాధ పడుతుంటారు. వాటిని చూసి భయపడుతుంటారు. ఏవేవో క్రీములను, నూనెలు ప్రయత్నిస్తూంటారు. సఫలమైతే ఫర్లేదు. విఫలమైతే తమలో ఏదో లోపం ఉందని భావిస్తుంటారు. అలాంటి సమయాల్లో తల్లి తనకూ ఇలానే జరిగిందని కొన్ని ఉదాహరణలు చెప్పే వారి మనసు కాస్త కుదుటపడుతుంది.
- వాటిలోకొన్ని వారసత్వంగా కొన్ని హార్మోన్ల మార్పుల వల్ల వస్తాయని వివరించండి. కొద్ది రోజుల తర్వాత వాటంతట అవే పోతాయని తెలపండి. వయసులో ఉన్నప్పుడు మీరు పాటించిన చిట్కాలను వారికి చెప్పండి. విశ్వాసం కలుగుతుంది.
- పక్కనున్న పిల్లలతో పోల్చుకుంటూ తాము అలా లేమని బాధ పడుతుంటారు. బరువు, ఎత్తు, శరీరాకృతి విషయాల్లో వారికి వారే బాడీ షేమింగ్ చేసుకోకుండా జాగ్రత్త పడండి.

4. ఆరోగ్యకరమైన జీవనశైలిని పరిచయం చేయండి. నీళ్లు, ఆహారం, వ్యాయామం వంటి విషయాల్లో మంచి అలవాట్లు చేయండి. దీనివల్ల మీ బంధం కూడా బలపడు తుంది. సమస్య మరీ తీవ్రంగా ఉంటే నిపుణుల సాయం తీసుకోండి. ❑

**అంతర్వాణి**

# కీడుకు ప్రతికీడు



'**యెహోవా** నా బలమా, నేను నిన్ను ప్రేమించుచున్నాను. యెహోవా నా శైలము నా కోట, నన్ను రక్షించువాడు. నా కేడము, నా రక్షణ శృంగము, నా ఉన్నత దుర్గము, నేను ఆశ్రయించియున్న నా దుర్గము, కీర్తనీయుడైన యెహోవాకు నేను మొఱ్ఱపెట్టగా ఆయన నా శత్రువుల చేతిలోనుండి నన్ను రక్షించును' (కీర్తన 18:1-3). దావీదును అతని శత్రువుల చేతిలో నుండి సౌలు చేతిలో నుండి దేవుడు రక్షించడం బట్టి దావీదు ఈ కీర్తనతో దేవుడిని ఆరాధించాడు. మనచుట్టూ కూడా శత్రువులు నిత్యం మనల్ని ఇబ్బంది పెట్టేందుకు, మనల్ని కిందకు పడత్రోసేందుకు ప్రయత్నిస్తుంటారు. అయినా ఎవరికీ మనం ఎలాంటి కీడుకానీ, హానికాని తలపెట్టకూడదు. నిజంగా దావీదు మహారాజులో అనేక మంచిగుణాలు, మనకు ఆదర్శమైన లక్షణాలు చాలానే ఉన్నాయి. ప్రత్యేకించి శత్రువులు దావీదును చుట్టుముట్టినప్పుడు వారిని ఎదుర్కోవచ్చు. ఎందుకంటే దావీదు గొప్ప యుద్ధశాలి, యుద్ధప్రవీణుడు. శత్రువులను ఓడించడం అతడికి చాలా తేలిక. అయినా పోరాటం చేసేందుకు ఇష్టపడలేదుకానీ, వారి నుంచి తనను రక్షించమని దేవుడిని వేడుకునేవాడు. దావీదుకు ఎన్నో అవకాశాలు వచ్చినప్పటికీ శత్రువులపైకానీ, సౌలుపై కానీ ప్రతీకారచర్యలకు పూనుకోలేదు. కోపోద్రేకుడై తన శత్రువులను హతమార్చేందుకు ప్రయత్నించలేదు. అయితే దేవుడిపై విశ్వాసాన్ని, నమ్మకాని ఉంచి, ప్రార్థించేవాడు. నిజంగా దేవుడు దావీదుకు తోడై ఉండడం బట్టి శత్రువులు సులభంగా ఓడిపోయేలా దేవుడే దావీదుపక్షంగా యుద్ధాలను చేశాడు. మనం భౌతికంగా దావీదులా శత్రువులతో యుద్ధాలు చేసేపరిస్థితులు లేవు. అయితే మానసికంగా మనతో పోరాడేవారు ఎంతోమంది ఉన్నారు. మనల్ని ద్వేషించేవారు, మన లోపాలను ఎత్తిచూపేవారు, మన బలహీనతలు, పతనాల గురించి హీనంగా మాట్లాడుకుంటూ, హేళన చేసేవారు మనచుట్టూ ఉన్నారు. ఇలాంటివారిపై మనం ఏవిధంగా పగతీర్చుకోకూడదు. అలాగని వారిని ద్వేషించడం కూడా తగదు. ప్రేమతో మెలుగుతూనే వారి రక్షణ గురించి ప్రార్థించాలి. ఇదే కదా దేవుడు మనకు నేర్పిస్తున్న ఆధ్యాత్మిక పాఠం. అసలు విశ్వాసులకే శ్రమలు, శోధనలు ఎక్కువ. వీటిని భరించేందుకు ఎప్పుడైతే మనం పోరాడుతామో అప్పుడే దేవుడిలో మనం బలపడగలం. మన విశ్వాసం, భక్తి స్థిరంగా ఉంటుంది. ప్రస్తుతం గర్వం, అపార్థాలు మనచుట్టూ ఎంతో ఎక్కువగా ప్రవహిస్తోంది. అయినా పర్వాలేదు, మనల్ని మనం తగ్గించుకుని, దీనమనస్సుతో దేవుడిపై ఆధారపడడం నేర్చుకుందాం. అపార్థాలు ఒకరోజు మబ్బుల్లా తొలగిపోతాయి. కాబట్టి ఓర్పు, విశ్వాసం, ప్రేమతో దేవుడిని వెంబడిద్దాం. 'కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు' (రోమా 12:17).

-పి.వాణిపుష్ప

# బోనాల సందడి రుచులు

**బోనాల సందడి నడుస్తోంది.. అంటే ఇంట్లోనూ వంటల ఘుమఘుమల జోరు మొదలయినట్టే ఈ రోజుల్లో చేసే స్పెషల్ వంటకాలని ఇలా ప్రయత్నించి చూడండి.**


## నాటు కోడి కూర



**కావాల్సినవి :** నాటుకోడి-కిలో, నూనె-మూడు చెంచాలు, కారం-చెంచా, పసుపు-అరచెంచా, కరివేపాకు-ఒక రెబ్బ, పచ్చిమిర్చి-ఆరు, ఉల్లిపాయలు-పావుకిలో, మసాలా పేస్ట్‌కోసం: ధనియాలు-చెంచా, గసగసాలు-రెండు చెంచాలు, యాలకులు-5, కొబ్బరిపొడి-రెండుచెంచాలు, ఎండు మిరపకాయలు-ఐదు, కారం-చెంచా, పసుపు-తగినంత, దాల్చినచెక్కలు-రెండు, వెల్లుల్లి-12 రెబ్బలు, లవంగాలు- ఆరు, అల్లంముక్కలు-అంగుళం సైజువి ఆరు, ఉప్పు-తగినంత, కొత్తిమీర-కొద్దిగా.

**తయారీ :** ధనియాలు, యాలకులు, లవంగాలు వేయించుకున్న గసగసాలు, కొబ్బరిపొడి, మిరపకాయలు, పసుపు వెల్లుల్లి, అల్లం, ఉప్పు వేసి తగినన్ని నీళ్లతో మెత్తగా గ్రైండ్ చేసి పక్కనపెట్టుకోవాలి. మరోపక్క కుక్కర్‌లో చికెన్‌కి తగినంత ఉప్పు, కారం, నూనె పట్టించి కొద్దిగా నీళ్లు పోసి ఐదు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించుకోవాలి. కడాయిలో నూనెవేసి పచ్చిమిర్చి , కరివేపాకు, ఉల్లిపాయముక్కలు వేసి వాటిని గోధుమరంగులో వచ్చేంతవరకూ వేయించుకోవాలి. ఇప్పుడు ప్రెషర్‌కుక్కర్‌లో ఉడికిచి పెట్టుకున్న చికెన్ వేసి ఆ తర్వాత సిద్ధం చేసి పెట్టుకున మసాలాని కూడా వేయాలి. నాలుగు నిమిషాల తర్వాత గరంమసాలా, ఉప్పుకూడి వేసి మరో ఐదు నిమిషాలు ఉడకనివ్వాలి. చివరిగా కొత్తిమీర వేసి దింపేయండి.

## బోటీ మసాలా ఫ్రై



**కావాల్సినవి :** బోటీ-కేజీ, అల్లం వెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉల్లిపాయలు-పావుకిలో, పచ్చిమిర్చి-ఆరు, కారం-చెంచా, పసుపు-తగినంత, గరం మసాలాపొడి-చెంచా, మిరియాలపొడి-అరచెంచా, కరివేపాకు-రెమ్మ, పుదీనా, తరిగిన కొత్తిమీర-రెండు చెంచాలు, నూనె-నాలుగు చెంచాలు, షాజీరా-చిన్నచెంచా, ఉప్పు-తగినంత.

**తయారీ :** ముందుగా బోటీని మంచి నీటిలో శుభ్రం చేసుకుని కుక్కర్‌లో లీటరున్నర నీళ్లు పోసుకుని నాలుగు విజిల్స్ వచ్చేంతవరకూ ఉడికించు కోవాలి. ఆ తర్వాత నీళ్లు వడకట్టేసుకుని పక్కన పెట్టుకోవాలి.

ఒక కడాయిలో నూనె పోసుకుని అందులో షాజీరా, ఉల్లిపాయముక్కలు వేసుకుని అవి మంచి రంగులోకి వచ్చేంతవరకూ వేయించుకోవాల. ఆ తర్వాత అందులో వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయిం చుకుని, ముందే ఉడకబెట్టి ఉంచిన బోటీ ముక్కలు వేయాలి. రెండు నిమి షాలు పెద్దమంటపైన వేయించుకోవాలి. అప్పుడు గరంమసాలా, ధనియాలపొడి మిరియాలపొడి, కారం, ఉప్పు, కరివేపాకు వేసి ఐదు నిమిషాల పాటు సన్నమంటమీద ఉంచాలి. దించేటప్పుడు కొత్తమీర, పుదీనా చల్లుకుంటే సరిపోతుంది.

## మటన్ మసాలా



**కావాల్సినవి :** మటన్-కేజి, నూనె-నాలుగు చెంచాలు, ఉల్లిపాయ-ఒకటి పెద్దది, పసుపు- పావుచెంచా, అల్లంవెల్లుల్లి పేస్ట్-రెండు చెంచాలు, కారం-రెండు చెంచాలు, ధనియాపొడి-చెంచా, గరంమసాలాపొడి-చెంచా, పెరుగు-కప్పు, ఉప్పు-తగినంత, కొబ్బరిపొడి-నాలుగుచెంచాలు, గసగసాలు-రెండు చెంచాలు, నీళ్లు-రెండు కప్పులు, కొత్తిమీర -కొద్దిగా.

**తయారీ :** గసగసాలు, కొబ్బరిపొడిని కొద్దిగా వేయించుకుని మిక్సీలో ముద్దగా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. కుక్కర్‌లో నూనె వేడి చేసుకుని అందులో తరిగిన ఉల్లిపాయముక్కలు వేసుకుని బంగారు రంగులోకి వచ్చేంతవరకూ దోరగా వేయించుకోవాలి. ఆ తర్వాత పసుపు, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించుకోవాలి. ఇప్పుడు కడిగి శుభ్రం చేసిన మటన్ ముక్కలు వేసుకోవాలి. ఆ తర్వాతే కారం, ధనియాపొడి, ఉప్పు వేసుకోవాలి. ఇప్పుడు కడిగి శుభ్రం చేసిన మటన్ ముక్కలు వేసుకోవాలి. ఆ తర్వాతే కారం, ధనియాపొడి, ఉప్పు వేసుకోవాలి. మంటని సన్న సెగమీద ఉంచి పది నిమిషాలపాటు ఉడికించుకోవాలి. ఇప్పుడు ముందుగా సిద్ధం ఏసి పెట్టుకున్న కొబ్బరిపేస్ట్, పెరుగు, గరంమసాలా వేసుకోవాలి. బాగా కలిపి.. మూడు నిమిషాలు ఉంచి తర్వాత నీళ్లుపోసి కుక్కర్ మూతపెట్టేయాలి. మాంసం మెత్తబడే వరకూ ఉంచి దించిన తర్వాత కొత్తిమీరతో గార్నిష్ చేస్తే సరిపోతుంది.

## తలకాయ కూర



**కావాల్సినవి:** తలకాయ మాంసం-కేజి, అల్లంవెల్లుల్లిపేస్ట్-చెంచా, కారం-రెండు చెంచాలు, ధనియాలపొడి-చెంచా, పసుపు, ఉప్పు-తగినంత, గరంమసాలాపొడి-చెంచా, పచ్చిమిర్చి-ఆరు, పుదీనా-మూడు రెబ్బలు, కొత్తిమీర-కొద్దిగా, ఉల్లిపాయ-పావుకిలో, షాజీర-చెంచా, నూనె-నాలుగు చెంచాలు, టమాటాలు-100గ్రా.

**తయారీ :** ముందుగా వేడినీటిలో కొద్దిగా ఉప్పు, పసుపువేసి తలకాయమాంసాన్ని శుభ్రం చేసి పెట్టుకోవాలి. ఒక కడాయిలో నూనె వేసుకుని వేడెక్కాక షాజీరా, ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర్చి వేసి నాలుగు నిమిషాల పాటు దోరగా వేయించాలి. అవి మగ్గిన తర్వాత టమాటా ముక్కలు,ఉప్పు వేసి మరో మూడు నిమిషాల పాటు వేగనివ్వాలి. అప్పుడు తలకాయ మాంసం, అల్లంవెల్లుల్లి పేస్ట్, పసుపు వేసి బాగా కలిపి పదినిమిషాలుంచితే నీరంతా పోతుంది. ఆ తర్వాత కారం, ధనియాలపొడి, గరంమసాలాపొడి, జీలకర్రపొడి, పుదీనా వేసి ఐదునిమిషాల పాటు వేయించి తగినంత నీరుపోసి మీడియం మంటపైన నలభై నిమిషాలపాటు ఉడికించుకోవాలి. చివరిగా కొత్తిమీర చల్లుకుని దించుకోవడమే.

## కార్జం ఫ్రై



**కావాల్సినవి :** కార్జం ముక్కలు-కేజి, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, కారం-చెంచా, ధనియాలపొడి-చెంచాన్నర, పసుపు-అరచెంచా, మిరియాపొడి-చెంచా, ఉప్పు తగినంత, గరంమసాలా-చెంచా, నూనె-నాలుగు చెంచాలు. పుదీనాతరుగు-మూడుచెంచాలు, కొత్తిమీర తరుగు-చెంచా, మెంతి ఆకులు-రెండు చెంచాలు, ఉల్లిగడ్డలు-రెండు.


**తయారీ :** కార్జాన్ని శుభ్రం చేసి పెట్టుకోవాలి. వాటికి కారం, ధనియాలపొడి, తరంమసాలాపొడి, మిరియాల పొడి, పసుపు, తగినంత ఉప్పు, పుదీనా ఆకులు వేసి ఓ అరగంటపాటు పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె పోసుకుని అందులో ఉల్లిపాయముక్కలు, మెంతి ఆకులు వేసుకుని దోరగా వేయించుకోవాలి. మగ్గిన తర్వాత అందులో పచ్చిమిర్చి, మిరినేట్ చేసి పెట్టుకున్న కార్జం వేసుకుని బాగా ఉడకనివ్వాలి. దగ్గరు వచ్చాక దింపుకొని కొత్తిమీర చల్లుకోవడమే. ❑

# మజ్జితో మెరిసే చర్మం

పల్చని బట్టతీసు కొని రెండు మడతలుగా చేసి దాన్ని మజ్జిగ లో ముంచి తీసి ముఖం మీద పెట్టుకొని అట్టా ఓ పది నిమిషాలు ఉంచుకోండి మళ్లీ మరోసారి మజ్జిగలో ముంచి పది నిమిషాలు మీద పెట్టుకొని తీసేయాలి. ఆ తర్వాత నీళ్లతో కగడకూడదు. మరో పల్చని బట్ట వేడినీళ్లల్లో మడతముంచి, దానితో ముఖాన్ని మెత్తగా అద్దు కోవాలి. రాత్రి పడుకోనేముందు ఇలా చేసి పడు కోండి.-చిన్నగిన్నె పెరుగులో బియ్యప్పిండి కలిపి పేస్టులాగా చేసి, ఈ పేస్టును మెడకి, చేతు లకు, కాళ్లకు, ముఖానికి రుద్దిపదిహేను నిమిషాలు తర్వాత స్నూత్తుగా స్నానం చేయాలి.పెరుగుతింటే కేన్సర్‌గాని, గుండె జబ్బుగాని మనదరిదాపులకు రావు. ❑

# గంభీర్‌పై లక్నోఫ్రాంచైజీ ఓనర్స్ గుస్సా

**న్యూఢిల్లీ:** లక్నోసూపర్‌జెయింట్స్ తమ టీమ్ మెంటార్‌గా కొనసాగుతున్న టీమిండియా మాజీఓపెనర్ బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్‌పై వేటువేసేందుకు సిద్ధం అవుతోంది. రెండుసీజన్లలో టీమ్ టైటిల్ అందుకోలేక పోవడంతోపాటు అనవసర గొడవలతో టీమ్‌ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడని మేనేజ్‌మెంట్ గంబీర్‌పై ఆగ్రహంతో ఉంది. ఐపిఎల్ 2023 సీజన్ సందర్భంగా ఆర్సీబీ అభిమానులతోపాటు స్టార్‌ప్లేయర్ కోహ్లితోగంభీర్ గొడవకు దిగడంపై లక్నో మేనేజ్‌మెంట్ కోపంగా ఉంది. గొడవ కారణంగా లక్నో ఫ్రాంచైజీని అభిమానించేవారికంటే ద్వేషించేవారే ఎక్కువయ్యారు. జట్టుకు ఈ సంఘటన తీరని నష్టం కలిగించిందని యాజమా




న్యం ఆగ్రహంతో ఉంది. ఇప్పటికే సోషల్‌మీడియా ప్రతినిధిని మార్చారు. గంభీర్‌పై వేటు వేయడంపై ఆలోచనచేస్తున్నారు. ఇదే విషయమై గంభీర్‌ను కూడా వివరణ కోరనున్నారు ఐపిఎల్ 2024 మినీవేలం వరకూ తుదినిర్ణయం తీసుకుంటారని అంచనా. ఇతర జట్లకంటే ఐపిఎల్‌లో ఎల్‌ఎస్జీకి ఫ్యాన్స్ బేస్ చాలా తక్కువగా ఉందని కెప్టెన్ రాహుల్‌కూడా తడబడుతుండటంతో ఫ్యాన్స్ పెరగడంలేదని టీమ్ ఓనర్స్ గుర్తించారు. ఐపిఎల్‌లాంటి లీగ్స్‌కు ఫ్యాన్‌బేస్ చాలా అవసరమని గుర్తించిన ఎల్లెస్జీ ఫ్రాంచైజీ ఆదిశగా కూడా యోచనచేస్తోంది. మరోవైపు గంభీర్‌కూడా సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో ఐపిఎల్ 2024కు దూరంగా ఉండాలనుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతంఎంపిగా ఉన్న గంభీర్ మళ్లీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు యత్నిస్తున్నాడు. ఇదేక్రమంలో ఆతడు మెంటార్‌గా ఉండేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది.

## పాక్ టీమ్ పర్యటన కోసం

# భారత్‌కు ప్రత్యేక బృందం




**కరాచి:** భారత్ వేదికగా ఈ ఏడాదిచివరిలో జరిగే వన్డే వరల్డ్‌కప్ షెడ్యూలు వచ్చేసింది. మెగా టోర్నీలో ఎలా ఆడాలో ఎలాంటి టీమ్‌ను ఎంపికచేయాలనే అంశాలపై అన్ని జట్లు ఇప్పటినుంచే వ్యూహాల్లో ఉన్నాయిదాయాది పాకిస్థాన్ మాత్రం ఈ టోర్నీలో పాల్గొనే విషయమై ఇప్పటివరకూ స్పష్టత ఇవ్వలేదు. అటు పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డుకూడా భారత్‌లోపర్యటించేందుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని తేల్చింది. దీనితో పాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ ఒక అత్యున్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసారు. విదేశాంగమంత్రి భిలావల్‌భుట్టో నేతృత్వంలోని కమిటీ ప్రపంచకప్‌కోసం భారత్‌లో పాక్ పర్యటించే విషయమై నిర్ణయించాల్సి ఉంటుంది. భారత్ పాకిస్థాన్‌లకుసంబంధించిన అన్ని అంశాలపై ఈకమిటీ చర్చించి తుది నివేదికనున ప్రధానికి అందించనుంది. పిసిబిలోపాక్‌ప్రధానికి పేట్రన్ ఇన్‌ఛీఫ్ హోదా ఉంది. ఈ కమిటీలో పాక్‌క్రీడల శాఖమంత్రి అహసాన్ మజారి, మరియం ఔరంగజేబ్, అసద్ మహమూద్, ఖమర్‌జమాన్‌కైరా, మాజీ దౌత్యాధికారి తారిక్ ఫాత్మీలు ఉన్నారు. భారత్‌కు ఒక ఉన్నతస్థాయి బృందాన్ని పంపి పాక్ మ్యాచ్‌లు ఆడే వేదికల్లో భద్రతపై పరిశీలించాలన మంత్రులు ఇప్పటికే పిసిబికి సూచించారు. పిపిబి తాత్కాలిక చీఫ్ జకా ఆష్రాఫ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సల్మాన్ తసీర్ డర్బన్‌లోజరిగే ఐసిసి సమావేశంలోపాల్గొనేందుకు శనివారం వెళ్లనున్నారు. భద్రతా కారణాలుచూపించి పాకిస్థాన్‌లో పర్యటించేందుకు భారత్ పదేపదే విముఖత వ్యక్తంచేస్తున్న విషయాన్ని వారు సమావేశంలో చర్చించారు. ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలు ఉన్న కారణంగా భారత్ పాక్‌లు ఐసిసి, ఆసియాకప్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. అక్టోబరు 15న భారత్‌పాక్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియంలోజరుగుతుంది.

## లీడ్స్ గ్రౌండ్‌లోని మెక్‌కల్లమ్‌కు నోఎంట్రీ

### హెడ్‌కోచ్‌తో సెక్యూరిటీగార్డు వాగ్వాదం

**లీడ్స్:** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్, ఆసీస్‌లమధ్య జరుగుతున్న మూడో టెస్టు ఆసక్తిగా సాగుతోంది. రెండోరోజు ఆటలో మొత్తం 11 వికెట్లు పడటంతో మ్యాచ్ మలుపులు తిరుగుతూ సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యం సంపాదించిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో తడబడుతోంది. శుక్రవారం ఆటముగిసే సమయానికి 116/4తో నిలిచిన కంగారూ జట్టు 142 పరుగుల ఆధిక్యంలో ఉంది. ప్రస్తుతానికైతే ఆ జట్టుదే కాస్త పైచేయిగా కనిపిస్తోంది. మూడో టెస్టుప్రారంభానికి ముందు హెడ్డింగ్లీ స్టేడియం ప్రవేశ ద్వారం వద్ద ఎంట్రీపాస్‌లేదని ఇంగ్లండ్ ప్రధాన కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను లోపలికి అనుమతించలేదు. ఇంగ్లండ్ మీడియాలో ఈ నిలిపివేతపై భారీ కథనాలు వచ్చాయి. సరైన ఎంట్రీపాస్ లేకపోవడంతో మెక్‌కల్లమ్‌ను భద్రతా సిబ్బంది గేటువద్ద ఆపేసారు. డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ మెక్‌కల్లమ్‌ను గుర్తుపట్టలేదు. అంతేకాకుండా ఆతడితో వాగ్వాదానికి దిగాడు. దీనితో అక్కడగందరగోళ పరిస్థితి ఏర్పడటంతో సెక్యూరిటీ గార్డ్ తన ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడటానికి ప్రయత్నించారు. ఈక్రమంలో సహనం కోల్పోయిన మెక్‌కల్లమ్ తీవ్రపరిణామాలను ఎదుర్కోనాల్సి ఉంటుందనిభద్రతా సిబ్బందిని హెచ్చరించి అక్కడినుంచి ముందుకువెళ్లిపోయాడు.



## వింబుల్డన్‌లో అల్కరాజ్ హాల్‌చల్

### ప్రీక్వార్టర్స్‌కు జెస్సికా, అజరెంకా

**వింబుల్డన్:** వరల్డ్ నంబర్‌వెన్ టాప్‌సీడ్‌ప్లేయర్ కార్లోస్ అల్కరాజ్ వింబుల్డన్‌లో దుమ్మురేపాడు. వరుసగా రెండో ఏడాది ఈ స్పెయిన్ యువకెరటం మూడోరౌండ్‌లోకి వచ్చాడు. పురుషుల సింగిల్స్‌లో రెండోరౌండ్ మ్యాచ్‌లో టాప్‌సీడ్ అల్కరాజ్ 6:4, 7:6, 6-3తో ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్‌ను ఓడించాడు. రెండున్నర గంటలపాటు సాగిన ఈమ్యాచ్‌లోప్రత్యర్థినుంచి ప్రతిఘటన ఎదురయినా ఆద్భుత ఆటతీరుతో అల్కరాజ్‌మూడు సెట్లలోనే మ్యాచ్‌ను ముగించాడు. ఈ మ్యాచ్‌లో ఐదు ఏస్‌లు సంధించిన అల్కరాజ్ 32 విన్నర్లుకూడా కొట్టాడు. మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో ఎనిమిదవ సీడ్ ఇటలీకి చెందిన సిన్నర్ 3-6, 6-2, 6-3, 6-4తో ఫ్రాన్స్‌కు చెందిన హాలిస్‌పై విజయం సాధించారు. పోలెండ్‌కు చెందిన హుర్కాజ్ 7-6, 6-4, 6-4తో 14వ సీడ్ ఇటలీకి చెందిన ముసేటిని కంగుతినిపించాడు. మరోమ్యాచ్‌లో కజకిస్థాన్‌కు చెందిన బబ్లిక్ జర్మనీకి చెందిన మార్టెరర్‌పై నెగ్గి ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించాడు. అయితో సీడ్ గ్రీస్‌కు చెందిన సిట్సిపాస్ కష్టంగా రెండో రౌండ్ దాటాడు. హోరాహోరీపోరులో మాజీ ఛాంపియన్ బ్రిటన్‌కు చెందిన ఆండ్రీ ముర్రేపై గెలిచాడు. మహిళల సింగిల్స్‌లో బెలారస్ స్టార్ విక్టోరియా అజరెంకా తన జోరు కొనసాగిస్తోంది. ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. మూడోరౌండ్ మ్యాచ్‌లో అజరెంకా రష్యాకు చెందిన కసకీనాను ఓడించింది. ఈమ్యాచ్‌లో 5సార్లు ప్రత్యర్థి సర్వీస్‌బ్రేక్‌చేసిన అజరెంకా18 విన్నర్లు సాధించింది. వింబుల్డన్‌లో మొదటిరెండురోజులు వర్షంరావడంతో తొలిరౌండ్‌మ్యాచ్‌లు మూడోరోజుకూడా కొనసాగాయి.




## కోహ్లీ, సచిన్‌లను మించిన బిలియనీర్ క్రికెటర్

**వదోదర:** క్రికెట్‌లో బిలియనీర్లు ఎవరంటే ముందుగా వచ్చేపేర్లు విరాట్‌కోహ్లీ, మహేంద్రసింగ్ ధోనీ, రోహిత్‌శర్మ ఇలా రకరకాల పేర్లు వస్తాయి. కోహ్లీ నికర ఆస్తి వెయ్యికోట్లు దాటిందంటారు. మాజీ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నికర ఆస్తులు 1250 కోట్లు, ఎంఎస్‌ధోనీ ఆస్తివిలువ 1040 కోట్లు ఉంటుందన్న అంచనాలు జోరుగా ఉంటాయి. వీరందరికీ మించిన బిలియనీర్‌క్రికెటర్ మరొకరు వెలుగులోకి వచ్చారు. క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం ఎంతమాత్రం లేని ఆతనిపేరు సమర్‌జిత్ రంజిత్ సింగ్ గైక్వాడ్. ఆయన ఆస్థి విలువ సుమారు 20 వేలకోట్లకుపౌఐమాటే. గైక్వాడ్‌కు ఇంత ఆస్థి రావడానికి కారణం ఆయన కుటుంబ నేపథ్యమే. వదోదర మహారాజు రంజిత్‌సింహ్‌ప్రతాప్‌గైక్వాడ్, శుభంగిరాజేల ఏకైక కుమారుడే సమర్‌జిత్‌సింగ్ గైక్వాడ్. 2012లో తన తండ్రి మరణానంతరం సమర్‌జిత్‌కు మహారాజుగా పట్టాభిషేకం జరిగింది. అతిపెద్దప్రైవేటు నివాసం అయిన లక్ష్మీవిలాస్‌ప్యాలెస్, మోతిబాగ్‌స్టేడియం, మహారాజ ఫతేసింగ్‌మ్యూజియంలకు ఇతడే యజమాని. 600ఎకరాలకుపైగా రియాల్టీభూములున్నాయి. గుజరాత్, వారణాసిలలో 17 దేవాలయాలు, ట్రస్ట్‌లను కూడా నిర్వహిస్తున్నారు. 2002లో వంకనేర్‌రాష్ట్రకుటుంబానికి చెందిన రాధికా రాజేని వివాహంచేసుకున్నారు. ఇద్దరుక ఉమార్తెలు 2014లో నవంబరులోభారతీయ జనతాపార్టీలోచేరారు. అయితేక్రియాశీల రాజకీయాలకు ఆయన దూరం. క్రికెట్‌పరంగాచూస్తే బరోడా తరపున 1987-89 మధ్య రంజీట్రోఫీలో ఆరుమ్యాచ్‌లు ఆడి 119 పరుగులుచేసాడు. అత్యధిక స్కోరు 65, మూడు క్యాచ్‌లు అందుకున్నాడు. బరోడా క్రికెట్ అసోసియేషన్‌కు అధ్యక్షుడుగా కూడా పనిచేసారు.

## గంగూలీ ఆన్‌లైన్ కోచింగ్

### 'సౌరభ్‌గంగూలీ మాస్టర్‌క్లాస్' యాప్ షురూ!



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువె త్తాయి. అయితే తన 51వ పుట్టినరోజు సందర్భంగా గంగూలీ కీలకప్రకటనచేసారు. సౌరభ్ గంగూలీ మాస్టర్‌క్లాస్‌పేరుతో యాప్‌ను అందుబాటులోకి తెచ్చి నాయకత్వ లక్షణాలపై ఆన్‌లైన్‌కోర్సు ప్రవేశపెడుతున్నట్లు ట్వీట్‌చేసాడు. 16 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్, పెద్దసంఖ్యలో మ్యాచ్‌లు ఆడిన అనుబశంతో నా 51వ పుట్టినరోజున కీలక నిర్ణయం తీసుకున్నా. నేను నేర్చుకున్న అంశాలను మీకోసం తీసుకొస్తున్నా సౌరభ్‌గంగూలీ మాస్టర్‌క్లాస్ అనే యాప్‌ద్వారా మొదటిసారినాయకతక్వంపై ఆన్‌లైన్‌కోర్సును అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించాడు. ఇందుకోసం కృషిచేసిన క్లాస్‌ప్లస్ ఎడ్‌టెక్ స్టార్టప్‌కు ధన్యవాదాలని చెప్పాడు. గంగూలీ నిర్ణయానికి మాజీ క్రికెటర్లు బిసిసిఐ ప్రధాన కార్యదర్శి జైషా అభినందిస్తూనే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జైషాతోపాటు సురేష్‌రైనా, యువరాజ్‌సింగ్, వసీమ్ జాఫర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌క్రికెట్‌కు నువ్వుధరించిన జెర్సీ, నువ్వాడిన కాలం ఎంతోప్రత్యేకం. టీమిండియాను ఉన్నతశిఖరాలకు చేర్చిన ఘనత సాధించిన కెప్టెన్‌గా చరిత్రలో నిలిచిపోతామని వసీమ్‌జాఫర్ అన్నాడు. సురేష్‌రైనా మాట్లాడుతూ మైదానంలోనూ, బయటా కూడా నువ్వు నిజమైన లెజెండ్ అని కొనియాడాడు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.